ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం 6- 9 - 2025 | సంపుటి : 21 | సంచిక : 352 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

### బస్సులోయలో పడి 15మంది దుర్మరణం

కొలంబో: శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళు తున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

Maoist Encounter

## ఛత్తీస్‌ఘఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

### నలుగురు మావోల దుర్మరణం



ఛత్తీస్‌గఢ్(నినాదం): నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్‌జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా,ఈ ఘటన శుక్రవారం ఉదయం దంతెవాడ-బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.

దంతెవాడ–బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందిడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈనేపథ్యంలోనే మావోయిస్టులకు భారీఎదురుదెబ్బ తగిలింది.ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘ టనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థా లను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.



జీఎస్టీ సంస్కరణలతో

## రూ. 3,700 కోట్ల నష్టం

ఎస్‌బిఐ నివేదికలో అంచనా

వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ తాజా నివేదికలో తెలిపింది.

02

వివాదంగా కేరళ

## కాంగ్రెస్ పోస్ట్

బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు

సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది.



06



భారత్‌తో సంబంధాలు

## దిగజారాయి

ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

భారత్– అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు.

02

ప్రతిపక్ష హోదా ఇస్తేనే

## వస్తాం

హోదా ఇవ్వడానికి జంకుతున్న ప్రభుత్వం

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

మీడియాతో తమ్మినేని



02

# 60కోట్ల మోసం కేసు

## శిల్పాశెట్టి దంపతలకు లుకౌట్ నోటీసులు

ముంబై,సెప్టెంబర్5(నినాదం): బాలీవుడ్ నటి శిల్పా శెట్టి , ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతుల కు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే.

ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రా దంపతులపై ముంబయి పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసారు. ఓ వాణిజ్య ఒప్పందంతో ముడిపడి ఉన్న వ్యవహారంలో ముంబయికి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న అభియోగాలతో ఈ జంటపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్‌లను పరిశీలిస్తున్నట్లుపేర్కొన్నారు. ఆ సంస్థ ఆడిటర్‌ను సైతం విచారించినట్లు సమాచారం. కేసు విచా రణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉం డేందుకు లుకౌట్ సర్క్యులర్ జారీ చేస్తుంటారు. ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు– మోసం చేశారని శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు ఆగస్టు 14 కేసు నమోదు చేశారు.



రాజధానికి రాయబరేలిలో

## హాల్ట్ కల్పించండి

రైల్వే మంత్రికి రాహుల్ లేఖ



న్యూఢిల్లీ,సెప్టెంబర్5(నినాదం): దిబ్రూఘర్ నుండి న్యూఢిల్లీ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను రారుబరేలి జంక్షన్‌లో ఆపాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కోరారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కి లేఖ రాసినట్లు– ఆయన సన్నిహితుడు, అమేథీ ఎంపి కిషోరి లాల్ శర్మ శుక్రవారం ధృవీకరించారు. రైళ్లు రారుబరేలి జంక్షన్‌లో ఆగేలా ఏర్పాటు చేయాలనే ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ రారుబరేలి మీదుగా వెళుతుందని, కానీ జంక్షన్‌లో ఆగడం లేదని అన్నారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లేందుకు వీలుగా రారుబరేలీ స్టేషన్‌లో ఆగాలని తన నియోజకవర్గం ప్రజలు చాలా కాలంగా కోరుతున్నట్లే తెలిపారు. ఈ డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఆమోదించడం ద్వారా తన నియోజకవర్గ ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు.

02

అవసరాలకు తగ్గట్లుగా

## యూరియా

### సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు మంత్రి సూచన

అమరావతి,సెప్టెంబర్5(నినాదం): రాష్ట్రంలో యూరియా నిల్వలు తగిన్ని ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాప ట్ల, విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్ట ర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు. భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్‌కు 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందజేయాలని కలెక్టర్లను కోరారు. కృష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.



Teachers Day 2025

భక్తవత్సలం నా జీవితంలో

# స్ఫూర్తి నింపారు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు

నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు..

లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది.

కౌన్సిలింగ్ ప్రక్రియ తెచ్చింది నేనే

తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువు

అందుకే చుక్కా రామయ్యపై గౌరవం పెరిగింది

విజయవాడ(నినాదం): టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. "పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే. భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు.



నేను నిత్య విద్యార్థిని.. ప్రతిరోజు ఏదో ఒకటి నేర్చు కుంటా. సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు.లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది..ఆక్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా.ఒకప్పుడు టీచర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు అండగా ఉన్నాం. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నాం"

**నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు..**

"భారత్‌లో ఉన్న కుటుంబ విలువలు ప్రపంచంలో ఎక్కడా లేవు. భార్యాభర్తలు పరస్పరం గౌరవిం చుకోవడం.. పిల్లల కోసం కష్టపడటం ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు,



ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీచర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి. పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదే"

**అందుకే చుక్కా రామయ్యపై గౌరవం..**

ఐఐటీ కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు. పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు ఇవ్వబోనని చెప్పేవారు. చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. ఏమిటీ మీ కోచింగ్ ప్రత్యేకత అని అడిగా. పదివేల మంది ఎగ్జామ్ రాస్తే.. 100మందిని ఎంపిక చేసి బాసర తీసుకెళ్లి గోదావరిలో స్నానం చేయించి 3 రోజుల పాటు మెడిటేషన్ చేయిస్తాం. అక్కడి నుంచి హైదరాబాద్ తీసుకొచ్చి శిక్షణ ఇస్తాం అని చెప్పారు" అని సీఎం తెలిపారు.

ప్రధాని మోడీతో

## లోకేశ్ భేటీ

ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

పెట్టుబడుల ఆకర్షణకు

సహకరించాలని వినతి



న్యూఢిల్లీ,(నినాదం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ– శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ– కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు .

02



మద్యం కుంభకోణం

## కేసులో కీలక పురోగతి

వైఎస్ అనిల్ రెడ్డిని విచారించిన సిట్

**విజయవాడ, (నినాదం)** : ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) శుక్రవారం కీలక పురోగతి సాధించింది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోదరుడు, ఆయనకు అత్యంత సన్నిహితు వైఎస్ అనిల్ రెడ్డి వద్ద పీఏగా విధులు నిర్వహిస్తున్న దేవరాజులను ఉన్నతాధికారులు ఈ రోజు.. సిట్ కార్యాలయానికి పిలిపించారు. మద్యం కుంభకోణం వ్యవహారంలో పలువురి పాత్రపై ఆయనకు ప్రశ్నలు సంధించి.. అతని నుంచి జవాబులు రాబట్టినట్టు సమాచారం. ఈ విచారణలో అతడు ఇచ్చే సమాచారం ఆధారంగా ఈ కేసు కీలక పురోగతి సాధిస్తుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ మద్యం కుంభకోణంలో ఇప్పటి వరకు పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో 12 మందిని అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఇక ఇదే కేసులో జగన్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం, మంత్రిగా పని చేసిన నారాయణ స్వామిని సైతం సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆయన స్టేట్‌మెంట్‌ను వారు రికార్డు చేసుకున్నారు. జగన్ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల

02

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకురాలేం

### ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం

కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(నినాదం):**వ ంన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరి తమైనదని, ఇలాంటి సమయం లో ఒకే పన్ను విధానాన్ని తీసుకు రావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూ పంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తా మని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు– తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు.

02



18నుంచి ఎపి అసెంబ్లీ

## సమావేశాలు

గవర్నర్ నోటిఫికేషన్ విడుదల

02

ఖైరతాబాద్ గణపతికి

## సీఎం రేవంత్ ప్రత్యేకపూజలు

71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

02



## తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

### ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి

02

ప్రపంచ దేశాలతో విద్యలో

తెలంగాణ పోటీ పడాలి

కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే

మూడోమారు సిఎం అయ్యారు

తానాఉఊ అలాగే కావాలని కోరుకుంటున్నా

గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు

గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్




మీ పాత గురువును

## అడిగి తెలుసుకోండి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు.



# గణేశ్ ఊరేగింపులో అపశృతి

## టపాసులు పేలి భార్యాభర్తలకు గాయాలు

**నెల్లూరు,సెప్టెంబర్5(నినాదం):** గణేషుడి ఊరేగింపులో శుక్రవారం అపశృతి జరిగింది. టపాసుల నిప్పులు అంటుకొని బ్యాటరీ వెహికల్ పేలడంతో దంపతులకు తీవ్రగాయాలు కాగా, యువకుడికి గాయాలయ్యాయి. కోవూరు సత్రం వీధి కి చెందిన గణేష్ విగ్రహం నిమజ్జనం నిమిత్తం ఊరేగింపు సందర్భంగా టపాసులు కాలుస్తూ ఉండగా ప్రమాదవశాత్తు టపాసుల నిప్పులు అన్నిటికీ అంటుకున్నాయి. అక్కడే ఉన్న బ్యాటరీ వెహికల్ కు కూడా నిప్పు అంటుకొని ఒకేసారి పేలింది. ఆ పేలుడు దెబ్బకు పక్కనే ఉన్న సాయిబాబా మెడికల్ షాప్ యజమాని బ్రహ్మయ్య, భార్య లక్ష్మి (45) లకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే వారిద్దరినీ నెల్లూరు అపోలో హాస్పిటలుకు తరలించారు. అక్కడే ఉన్న రాందేవ్ బాబా (20) అనే యువకుడికి కూడా స్వల్పంగా గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఉల్లికి 3వేల మద్దతు ధర చెల్లించాలి: రైతు సంఘం

**కర్నూలు,సెప్టెంబర్5(నినాదం):** ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 43,817 ఎకరాలు కాగా, ఈ ఏడాది 26,696 ఎకరాల్లో సాగైంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.1.50 లక్షల పెట్టుబడి అవుతోంది. గతేడాది ఆగస్టులో 17,102 క్వింటాళ్ల ఉల్లి కర్నూలు మార్కెట్‌కు రాగా, ఈ ఏడాది ఆగస్టులో 40,785 క్వింటాళ్ల పంట వచ్చింది. గతేడాది గరిష్ఠంగా క్వింటాలుకు రూ.3,989 రాగా, ఈ ఏడాది రూ.1,599 మాత్రమే లభించింది. గతేడాది కనిష్ఠంగా క్వింటాలుకు రూ.679 రాగా, ఈ ఏడాది రూ.501కు పడిపోయింది.
మూడు ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన రైతుకు రూ.4.50 లక్షలు పెట్టుబడి ఖర్చు అయింది. ఎకరాకు 70 క్వింటాళ్ల చొప్పున 210 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం రూ.1,200తో కొంటుందని ప్రకటించక ముందు క్వింటాలు రూ.550 చొప్పున అమ్మేశారు. మొత్తంగా రూ.1,15,500 మాత్రమే వచ్చింది. రూ.3 లక్షలకుపైగా నష్టం వచ్చింది. అయితే ఉల్లి రైతులను ఆదుకునేందుకు క్వింటాలుకు రూ.3 వేలు మద్దతు ధర ఇవ్వాలని ఏపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఇస్తామన్న బోనస్ ఇవ్వకుండా టిడిపి కూటమి ప్రభుత్వం మోసగించిందన్నారు. క్వింటాలుకు రూ.1,200 ధర ఇచ్చినట్లు సంకలు గుద్దుకుంటోందని, క్వింటాలుకు రూ.2 వేల ఇచ్చినా గిట్టుబాటు కాదని గుర్తు చేశారు.

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకురాలేం

సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

## ఖైరతాబాద్ గణపతికి సీఎం రేవంత్ ప్రత్యేకపూజలు

**హైదరాబాద్, సెప్టెంబర్5 (నినాదం):** ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవా లను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమై న ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాపాలన నిధులు, అధికారులు సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరుకు న్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుణ్ణి దర్శించుకున్నారు. బడా గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీలోని ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినం దిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించు కుంటున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.

# 18నుంచి ఏపి అసెంబ్లీ సమావేశాలు

## గవర్నర్ నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,సెప్టెంబర్5(నినాదం):** ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది ఉభయ సభల బీఏసీ సమావేశాల్లో నిర్ణయించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు18న తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి.మొదటిరోజు సమావేశం అనంతరం బీఏసీ సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈసారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకాని పక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సమావేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి మహిళా ఎమ్మెల్యేలు పాల్గొంటారు. సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్లు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు స్పీకర్ అయ్యన్న పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణం..

లావాదేవీలన్నీ నేరుగా జరిగాయి. అంటే ఎక్కడ డిజిటల్ చెల్లింపులు అనేవి జరగలేదు. ఈ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలకు తెర తీశారు. ఈ మద్యం తాగడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు. అలాగే పలువురు అనారోగ్యానికి గురయ్యారు. అంతేకాదు.. ఈ మద్యం విక్రయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం మద్యం కుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్ప తదితరులను అరెస్ట్ చేశారు. వీరికి బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారు. కానీ వీరికి కోర్టు మాత్రం బెయిల్ మంజూరు చేయడం లేదు. దాదాపు రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. అదీకాక.. ఈ కేసు విచారణలో భాగంగా హైదరాబాద్ శంషాబాద్‌లో రూ. 11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ మద్యం కుంభకోణం ద్వారా సంపాదించిన నగదుతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రాజ్ కసిరెడ్డి పలు ఆస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించి.. వాటిని సైతం సిట్ అధికారులు జప్తు చేసిన విషయం విదితమే.

## పర్యాటకంలో టూరిస్ట్ గౌడ్ శిక్షణ

**శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ లక్ష్మీశ**

**విజయవాడ:** కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరులోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో 15 మంది అభ్యర్థులకు ఇస్తున్న టూరిస్ట్ గైడ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 28న ప్రారంభం కాగా ఈ నెల 6వ తేదీ శనివారంతో ముగియనుంది. జిల్లా లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా జిల్లాలో పర్యాటకం, ట్రావెల్ గైడ్ అంశాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటులోకి తేవడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం

**మోదా ఇవ్వడానికి జంకుతున్న ప్రభుత్వం**
**రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది**
**మిథున్ రెడ్డిని కలిశాక మీడియాతో తమ్మినేని**

**రాజమండ్రి,సెప్టెంబర్5(నినాదం):** ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్‌కు కూటమి ప్రభుత్వం తోకముడుస్తుందని శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు .. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆక్రమాలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో లూటీలు గృహ దహనాలు మానభంగాలు జరుగు తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దారుణమైన పరిస్థితులు చోటు- చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి పద్ధతులు కొనసాగితే మంచిది కాదని హితవు పలికారు. రెడ్ బుక్ రాజ్యాంగాలు పనికిరావని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని తమ్మినేని సీతారాం అన్నారు.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్‌లో కలిశారు. ఆయనతో పాటు- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు ఎస్.ఆర్ విశ్వనాథన్ , టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ సి. విష్ణు రెడ్డి ఉన్నారు.. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద తమ్మినేని సీతారాం మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ



మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం ఇది రెండోసారి

అన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించి జైల్లో పెడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషి , కచ్చితంగా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఎందుకు ? ప్రజాస్వామ్యంలో ఇటు-వంటివి ఏమీ పనికిరావని అన్నారు. ఇది ప్రభుత్వానికి పద్ధతి కాదని, దీనిని సీరియస్‌గా పరిగణిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్‌కు కూటమి ప్రభుత్వం తోకముడుస్తుందని ఆరోపించారు.సూపర్‌సిక్స్ పథకాలపై అసెంబ్లీలో చర్చించడం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో ప్రజలే చెప్తారని తమ్మినేని సీతారాం అన్నారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

**జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బకూటమి రాకతో జోరుగా రాజధాని పనులు**
**అమరావతిలో అంతర్జాతీయవిమానాశ్రయం అభివృద్ధి**
**అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి**
**చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మాధవ్**

**విజయవాడ,సెప్టెంబర్5(నినాదం):** జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్



సెంటర్‌లో చాయ్‌పే చర్చ కార్యక్ర మం నిర్వహించారు.కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపైతమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగామాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు ఆయినా పరిష్కారం దొరుకుతుం దని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చకార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ- తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరెట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగు తోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు- అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్య్ర కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

**ప్రభుత్వాన్ని విమర్శించే**

# అధికారం ఎక్కడిది

**సజ్జలకు ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి హెచ్చరిక**

**అమరావతి,(నినాదం)::** ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలతో మాట్లాడించాలన్నారు. మాజీ సీఎం జగన్‌తోపాటు- జైలుకు వెళ్లేందుకు సజ్జల కూడా సిద్ధంగా ఉండాలన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో చాలా దోచుకున్నారని, రైతులకు ధాన్యం బకాయిలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. వైకాపా నేతల విమర్శలకు తాము బెదిరిపోబోమని, వారు చేసిన దోపిడీలన్నీ బయటపెడతామని హెచ్చరించారు.

**ఎరువుల సరఫరాపై**

# కలెక్టర్ సమీక్ష

**రైతులతో నేరుగా ఫోన్ ఇన్ కార్యక్రమం**

**విజయవాడ,సెప్టెంబర్5(నినాదం):** ఎరువుల సరఫరా, సమస్యలపై రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి రైతుల నుంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరు, నందిగామ, గొల్లపూడి.. ఇలా వివిధ ప్రాంతాల నుంచి 45 ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రతి ఫోన్ కాల్‌ను స్వీకరించి.. రైతు చెప్పిన సమస్యను విని, ఆ సమస్యపై అక్కడే ఉన్న అధికారులను ఆరా తీసి, పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. ఎంత విస్తీర్ణంలో పంట వేశారు? ఇప్పటివరకు ఎన్ని కట్టలు తీసుకెళ్లారు? ఇప్పుడు ఎన్ని సంచులు కావాలి? క్షేత్రస్థాయిలో మీకు ఎదురైన ఇబ్బంది ఏమిటి? ఇంత వరకు సంబంధిత సొసైటీ-కి ఎంత సరఫరా చేశారు? ఈ రోజు ఎంత మొత్తం అందుబాటు-లో ఉంది.. ఇంకా ఎంత వస్తుంది.. ఇలా ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా వివరించారు. మోతాదుకు మించి వాడకుండా సూచనలు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం... వరి నాటు- వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు- వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చన్నారు. రెండు, మూడో విడతల్లో అధిక దిగుబడులకు, పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు నానో యూరియాను ఉపయోగించాలని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వదంతులు నమ్మవద్దని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ అందుబాటు-లో ఉందని.. రైతులు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్క్ ఫెడ్ అధికారి నాగ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి వరుసగా గైర్ హాజరు

## జగన్ సభ్యత్వం రద్దు కావచ్చు.. డిప్యూటి స్పీకర్ రఘురామ రాజు



**భీమవరం,సెప్టెంబర్5(నినాదం):** ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ-స్పీకర్ రఘు రామ కృష్ణ రాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లాడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్‌క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘు రామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభా సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లు-గానే భావించాలని పేర్కొన్నారు. వయసులో పెద్దవాడిగా, శాసనసభా ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావడానికి జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.

# నైతిక విలువలు బోధించాలి: పవన్ కల్యాణ్

**అమరావతి,సెప్టెంబరు5 (నినాదం):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు చేశారు. 'శిష్యుల ఉన్నతిలోనే తమ విజయాన్ని చూసుకొని ఉపాధ్యాయులు సంతోషిస్తారు. తల్లితండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పే గురువును దైవంతో సమానంగా పూజించే సంస్కృతి మనది. నేడు గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు శుభాకాంక్షలు



తెలియచేస్తున్నాను. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు అకడమిక్ సంబంధిత అంశాలతో పాటు నైతిక విలువలు కూడా నేర్పించాలని ఉపాధ్యాయులను కోరుతున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకం చేపట్టింది. డీఎస్సీ నియామకంతో విధుల్లోకి రాబోతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేస్తున్నాను' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లా పర్యటన రద్దు..**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండలంలో గల మదగడ గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయింది. ప్రభుత్వం పరంగా కార్యక్రమాలు, సమావే శాలతో బిజీగా ఉండటంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. మదగడ గిరిజన గ్రామాన్ని ఇవాళ (శుక్రవారం) సందర్శిస్తానని ఇటీవల పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం 'బలి పొరోబ్'లో ఆయన పాల్గొనాల్సి ఉంది. బిజీ షెడ్యూల్ కారణంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మరోసారి తప్పకుండా ఆ గ్రామానికి వెళ్లి ప్రజలను పవన్ కల్యాణ్ కలుస్తారని జనసేన నేతలు తెలిపారు. ఈ మేరకు జనసేన హై కమాండ్ ఓ ప్రకటన విడదల చేసింది.

## రేవంత్ తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా ? అని నిలదీశారు.యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా? అని ప్రశ్నించారు. దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనమని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పల్లెపల్లెనా ఈ సర్కార్‌పై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోవని, రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవన్నారు. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటదని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటదని భరోసా ఇచ్చారు.

**జిఎస్టీ సంస్కరణలతో**

# రూ.3,700 కోట్ల నష్టం

**ఎస్‌బిఐ నివేదికలో అంచనా**

**న్యూఢిల్లీ:** వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12,28శాతం విభా గాలు తొలగించారు.విలాస వస్తువులపై 40శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడోసారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.
వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లుచెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# మహాజాతరకు మాస్టర్ ప్లాన్

**ఖ్యాతి ఖండాలు దాటేలా నిర్వహణ**
**రూ.236.2 కోట్లతో శాశ్వత నిర్మాణ పనులు**
**మహకుంభమేళా తరహాలో జాతర**
**వనదేవతల జాతర ఏర్పాట్లపై సర్కారు కసరత్తు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు), (నినాదం) :** గిరిజన ఆదివాసుల ఆరాధ్య దైవం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం నిధుల వరద గుప్పించింది. తెలంగాణలో రెండేళ్లకో సారి మహాకుంభ మేళా తరహాలో నిర్వహించుకునే మేడారం వనదేవతల మహాజాతరతో మన ఖ్యాతి ఖండాలు దాటేలా ఏర్పాట్లకు ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు... ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సమ్మక్క సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే మేడారం మహా జాతర సందర్భంగా శాశ్వత పనుల కోసం ప్రభుత్వం రూ.236.2కోట్ల నిధులు కేటాయించగా ఆ పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**2026 జనవరిలో మహాజాతర**

2026 జనవరిలో మహాజాతర నిర్వహణకు మేడారం పూజారులు తేదీలు ఖరారు చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ మేరకు మంత్రులు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయ కాన్ఫరెన్స్ రూంలో గత నాలుగు రోజుల క్రితం మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్ష నిర్వహించారు. ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్ లతో కలిసి సమీక్షించగా పలుమార్పు కుంభమేళాలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

**గద్దెలకు కొత్త డిజైన్ పరిశీలన**

సమ్మక్క-సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం గద్దెల ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యక్షంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై సూచనలు చేశారు. మేడారం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మేడారం మహాజాతరలోగా పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. సమ్మక్క-సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనుల చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్లు మార్పులు చేసే... భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**రహదారుల విస్తరణకు ప్రాధాన్యత**

మేడారం మహాజాతరకు మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అమ్మవా ర్లను దర్శించుకోవడం ఆనవాయితీ వస్తోంది. ఈ క్రమం లో రహదారుల మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యల్లో అధికారులు నిమగ్నమయ్యారు. నలువైపులా మేడారం - ఊరట్టం, మేడారం - కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్నారు. సమ్మక్క సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్తిగా నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించి విధంగా ఏర్పాట్లు చేయనున్నారు.

**చరిత్రలో లేని విధంగా నిధులు**

మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జాతరకు రూ. 150 కోట్లను ప్రజా ప్రభుత్వం కేటాయించింది. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ సీఎం దృష్టికి తీసుకెళ్లి, ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళ్లాలని మంత్రులు భావిస్తున్నారు. మేడారం అభివృద్ధి ప్రతిదశలో పూజారులను భాగస్వాముల చేస్తూనే సమ్మక్క - సారలమ్మల చరిత్ర, విస్తృతప్పు మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. తల్లుల దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తున్న విషయం తెలిసిందే. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు మంత్రులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రూ. 236.2 కోట్లతో**

- గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు
- గద్దెల వద్ద కళాశ్రుతి పనులకు రూ. 6.8 కోట్లు
- జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.
- భక్తుల అకామిడేషన్? నిమిత్తం రూ. 50 కోట్లు
- రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు
- మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం చెల్లించనున్నారు.

**మేడారంను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ**

తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ జిల్లా ఎస్పీ శబరీష్ తో కలిసి సందర్శించారు. మహా జాతర నేపథ్యంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెల వరుస ప్రకారం విస్తరణ ప్రణాళికలు, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కొరకు భక్తుల సౌలభ్యం గా క్యూలైన్ ల ఏర్పాటు, విఐపి, వివిఐపిల, ఎంట్రీ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ, ములుగు ఆర్డీవో వెంకటేష్, ఏటూరునాగారం ఐటీడీఏ అధికారి వీరస్వామి, ములుగు డి.ఎస్.పి రవీందర్, దేవాదాయ శాఖ డి ఈ సి హెచ్ రమేష్ బాబు, సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. నవరాత్రుల అనంతరం గణనాథులను నిమజ్జనానికి తరలించే క్రమంలో భూపాలపల్లి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం రాత్రి ధర్మపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవరాత్రులు పూజలందుకున్న వినాయకుని విగ్రహాలను సందర్శించి కాలనీల నుండి వస్తున్న గణనాథుల నిమజ్జన శోభాయాత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులకు మెమెంటోలను అందించి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలంతా గణనాథుని ఆశీస్సులతో ఆనందంగా, సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం)

# నిమజ్జనోత్సవాలను పర్యవేక్షించిన కలెక్టర్

**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** గణేష్ నిమజ్జన ఉత్సవాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పర్యవేక్షించారు. శుక్రవారం రాత్రి నిమజ్జన ప్రాంతాలైన కొత్తపల్లి, మానకొండూరు చెరువులను, చింతకుంట కెనాల్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొత్తపల్లి, మానకొండూర్ చెరువుల వద్ద, చింతకుంట కెనాల్ వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పర్యవేక్షించారు. క్రేన్ సహాయంతో కొన్ని విగ్రహాలను స్వయంగా నిమజ్జనం చేశారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు సమన్వయంతో నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాత అధికారుల సహకారం ఎక్కువగా అవసరం అవుతుందని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఫైర్ రెస్క్యూ టీములు, గజ ఈతగాళ్ళు నిమజ్జనం ముగిసే వరకు షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యేవరకు విధులు కేటాయించిన సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనోత్సవ పూజలో పాల్గొన్న కలెక్టర్ టవర్ సర్కిల్ వద్ద గణేష్ నిమజ్జన ఉత్సవాల పూజా కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.



# మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారం..



**చేవెళ్ల,సెప్టెంబర్ 5 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ మైనార్టీ బస్తీలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర సమత వెంకటరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మంచినీటి సమస్య పరిష్కరించారు. కొన్ని రోజులుగా నీటి సమస్య నెలకొనడని స్థానికులు వారి దృష్టికి తీసుకురావగా సొంత నిధులతో కొత్తగా బోరు వేయించి మోటారు బిగించారు. శుక్రవారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటారు ఆన్ చేసి సరఫరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, మకదూం, ఇక్రమ్, జాఫర్, ఉమర్, యూసఫ్, మజర్, జమీల్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకటరెడ్డి, ఆగి రెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)ని చూడుము) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **రుణ ఖాతా నెంలు. 43693116కు** సంబంధించి **దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/హామీదారులైన: 1) శ్రీతల్ ఎంటర్‌ప్రైజెస్,** ఇంటి నెం. 1-5-487/1, బాకారం దావఖాన, ముషీరాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ మరియు ఇక్కడ కూడా ఇంటి ఆవరణ మున్సిపల్ నెం. ఇంటి నెం. 1-5-396/1, 118.5 చ॥గ॥లు లేదా 99.46 చ॥మీ॥ల విస్తీర్ణము, బాకారం, జమిస్తాన్‌పూర్, హైదరాబాద్-500020. **2) చవారియ సీమ,** ఇంటి నెం. 1-5-487, గ్రౌండ్ ఫ్లోర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ. **3) చవారియ వెంకటేష్,** ఇంటి నెం. 1-5-487, గ్రౌండ్ ఫ్లోర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 11.06.2025 నాటికి రూ. 20,03,331.60 (రూపాయలు ఇరవై లక్షల మూడు వేల మూడు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు అరవై మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 మరియు 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకముదారు **03 సెప్టెంబర్, 2025న** స్వాధీనం చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 20,03,331.60 (రూపాయలు ఇరవై లక్షల మూడు వేల మూడు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు అరవై మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును కోరడమైనది.

**సెక్యూరిటీస్ 1 యొక్క షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాకారం వద్ద 118.5 చ॥గ॥లు లేదా 99.46 చ॥మీ॥ల విస్తీర్ణములో 500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లింత్ ఏరియా (ఏపిసి) గల గృహము మున్సిపల్ నెం. 1-5-396/1 (పిటిఐఎన్ నెం. 1090132477) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇంటి నెం. 1-5-396, **దక్షిణం:** 8'-0" వెడల్పు లేన్, **తూర్పు:** 8'-0" వెడల్పు లేన్, **పడమర:** పొరుగువారి ఇల్లు.

**తేది: 03.09.2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)ని చూడుము) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **రుణ ఖాతా నెం. 50719689కు** సంబంధించి **దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/హామీదారులైన: 1) మాతృ శ్రీ ఏజెన్సీస్,** ఇంటి నెం. 3-5/2, అలుగునూర్, కరీంనగర్-505001, తెలంగాణ మరియు ఇక్కడ కూడా ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 8-1-110, 78-1-111, సర్వే నెం. 376, ఏరియా 292.24 చ॥గ॥ల విస్తీర్ణము, కట్టరాంపూర్, కరీంనగర్- 505001, **2) మన్విత ఏజెన్సీలు,** ఇంటి నెం. 3-5/2, అలుగునూర్ రోడ్, కరీంనగర్- 505001, తెలంగాణ. **3) నలుమచు సంతోష్,** ఇంటి నెం. 8-1-1107 & 8-1-111, కట్టరాంపూర్, కరీంనగర్-505001, తెలంగాణ **4) మాధురి నలమంచు,** ఇంటి నెం. 801-110, ఎరుకలగిడిసెల, కరీంనగర్-505001, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 11.06.2025 నాటికి రూ. 1,16,93,275.59 (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల తొంభై మూడు వేల రెండు వందల డెబ్బై ఐదు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 మరియు 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకముదారు **04 సెప్టెంబర్, 2025న** స్వాధీనం చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 1,16,93,275.59 (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల తొంభై మూడు వేల రెండు వందల డెబ్బై ఐదు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును కోరడమైనది.

**సెక్యూరిటీస్ 1 యొక్క షెడ్యూల్:** సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయము కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కరీంనగర్, కట్టరాంపూర్ లొకాలిటీ వద్ద సర్వే నెం. 376లో మొత్తం ఏరియా 292.24 చ॥గ॥లు లేదా 244.34 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 741 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 775.50 చ॥అ॥లు గా ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు గృహము మున్సిపల్ డోర్ నెం. 8-1-110 (మొదటి అంతస్తు) & 8-1-111 (గ్రౌండ్ ఫ్లోర్) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కొమురయ్య ఇల్లు, **దక్షిణం:** ప్రతిపాదిత 30 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** చంద్రయ్య ఇల్లు, **పడమర:** ఎన్. పుష్ప ఇల్లు.

**తేది: 04.09.2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)ని చూడుము) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **రుణ ఖాతా నెంలు. 2786328కు** సంబంధించి **దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/హామీదారులైన: 1) కుందన్ డైరీ ఫామ్,** సర్వే నెం. 107, లక్ష్మి గార్డెన్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నల్గొండ-508001, తెలంగాణ. **2) పాలిరెడ్డి సురేన్ బాబు,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ రోడ్-508001, నల్గొండ, తెలంగాణ, **3) పి సీతారామ రెడ్డి,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ రోడ్-508001, నల్గొండ, తెలంగాణ, **4) మెట్ల అనసూయ,** సర్వే నెం. 107, లక్ష్మి గార్డెన్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నల్గొండ-508001, తెలంగాణ. **5) పాలిరెడ్డి మృదుల,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్-508001, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 11.06.2025 నాటికి రూ. 10,98,185.74 (రూపాయలు పది లక్షల తొంభై ఎనిమిది వేల నూట ఎనభై ఐదు మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 మరియు 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకముదారు **03 సెప్టెంబర్, 2025న** స్వాధీనం చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 10,98,185.74 (రూపాయలు పది లక్షల తొంభై ఎనిమిది వేల నూట ఎనభై ఐదు మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును కోరడమైనది.

**సెక్యూరిటీస్ 1 యొక్క షెడ్యూల్:** రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండ పరిధి మరియు నల్గొండ టౌన్ మున్సిపాలిటీ లోకల్ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా మరియు టౌన్, పనగల్ ఏరియా, పద్మ నగర్ వద్ద మొత్తం ఏరియా 250.00 చ॥గ॥లు = 2-9.0 మీటర్లలో భవనము వయస్సు 20 సంవత్సరాలు గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 1650.00 చ॥అ॥లు గల మున్సిపల్ డోర్ నెం. 6-9-102 ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 89, **దక్షిణం:** అమ్మకందారుల ఖాళీ ప్లాటు, **తూర్పు:** 33'0' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 86.

**తేది: 03.09.2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)ని చూడుము) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **రుణ ఖాతా నెంలు. 4805660, 12838056 ప్రత్యేక ఐడి ద్వారా లింక్ చేయబడిన నెం. 62128872లకు** సంబంధించి **దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/హామీదారులైన: 1) సాయి దుర్గ ఎంటర్‌ప్రైజెస్,** ఇంటి నెం. 27, 4వ ఫేజ్, ఐడిఏ జీడిమెట్ల, హైదరాబాద్ తెలంగాణ మరియు ఇక్కడ కూడా ఇంటి నెం. 14-81, ప్లాట్ నెం. 8, సర్వే నెం. 12, గణేష్ నగర్, మీర్‌పేట్ గ్రా॥, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, మీర్‌పేట్ గ్రామ పంచాయతీ, హైదరాబాద్-500097 మరియు ఇక్కడ కూడా ఇంటి నెం. 8-301/2, సర్వే నెం. 19, ప్లాట్ నెం. 90 & 91, గౌతమ్ నగర్, ఫిరోజ్‌గూడ, బాలానగర్, మేడ్చల్, హైదరాబాద్-500011, తెలంగాణ, **2) కందుకూరి దుర్గా రాణి,** ఇంటి నెం. 2-179, డైనమిక్ కాలనీ, మీర్‌పేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500097, తెలంగాణ. **3) సుదర్శన్ కుమార్ కందుకూరి,** ఇంటి నెం. 2-179, డైనమిక్ కాలనీ, మీర్‌పేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500097, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 11.06.2025 నాటికి రూ. 2,11,22,904/- (రూపాయలు రెండు కోట్ల పదకొండు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల నాలుగు మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 మరియు 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకముదారు **03 సెప్టెంబర్, 2025న** స్వాధీనం చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 2,11,22,904/- (రూపాయలు రెండు కోట్ల పదకొండు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును కోరడమైనది.

**సెక్యూరిటీస్ 1 యొక్క షెడ్యూల్:** మీర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, మీర్‌పేట్ గ్రా॥, గణేష్ నగర్ వద్ద సర్వే నెం. 12 భాగములో 530 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 443.14 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 8లో 3500 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, ఆర్‌సిసి రోడ్డుతో ఇంటి నెం. 14-81 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 7, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** 20" వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 9.

**తేది: 03.09.2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్ జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) (రూల్-8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది) (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు క్రింద తెలుపబడినది) అయిన మిమ్మల్ని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు ఎల్ఏఎన్ | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | LAN :- 605639211708646 1. తాటిపల్లి ఉదయ్ కుమార్, తండ్రి తాటిపల్లి కృష్ణ మూర్తి, 2. ఉదయ్ కుమార్ వాటర్ ప్లాంట్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ తాటిపల్లి ఉదయ్ కుమార్ 3. తాటిపల్లి మాధురి | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా, వరంగల్ మండలం, బొల్లికుంట గ్రామం ఖిలా వద్ద ఉన్న 470/హెచ్/3/1 లోని 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్లాట్ యావదాస్తి. ఈ ప్లాట్‌లో ఎటువంటి ఇంటి కట్టడాలు లేవు. మరియు సరిహద్దులు: తూర్పు: 06'-00 వెడల్పు దారి, దక్షిణం: 60-00" వెడల్పు రోడ్, పశ్చిమం: తాటిపల్లి సురేష్ కుమార్ భూమి, ఉత్తరం: దేవుపల్లి విజయ భూమి. | 12.06.2025 రూ.12,96,281.56/- (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై ఒకటి & పైసలు యాభై ఆరు మాత్రమే) | 04.09.2025 |
| 2. | LAN :- 607439511264701 1. బైరగోని సురేష్ గౌడ్, తండ్రి హనుమంతు 2. బైరగోని ప్రేమలత, 3. అక్షయ్ పిండి గిర్ని ప్రతినిధిగా ప్రొప్రైటర్ బైరగోని సురేష్ గౌడ్. | మున్సిపల్ కౌన్సిల్ పరిధి మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిరిసిల్ల మరియు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్, పెద్ద బోనాల బోనాల వద్ద ఉన్న 270 చ.గ.లుకు సమానమైన 225.80 చ.మీ.ల (ఆర్‌సిసి ఫ్లింత్ 458.50 చ.అ.లు) విస్తీర్ణము గల ఎంసి డోర్ నంబర్ 2-56/బి (అసెస్‌మెంట్ పిటిఐఎన్: 1105100200) గల ఓపెన్ ప్లేస్‌తో ఉన్న ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. ఈ ఇల్లు గ్రామఖంటంలో ఉంది, ఇది ఏ సర్వే నంబర్‌కు రాదు మరియు ఇంటికి సంబంధించిన భూమి ప్రభుత్వం నిషేధించలేదు మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది: తూర్పు: రోడ్డు, దక్షిణం: బైరగోని రేణుక ఇల్లు మరియు బైరగోని రమేష్ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: కాంబోజి ముత్యం ఇల్లు మరియు బైరగోని రేణుక ఇల్లు, ఉత్తరం: బైరగోని పర్శరాం ఓపెన్ ప్లేస్. | 12.06.2025 రూ.9,35,794.98/- (రూ. తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల తొంభై నాలుగు & పైసలు తొంభై ఎనిమిది మాత్రమే) | 04.09.2025 |
| 3. | LAN :- 605607510322648 1. దొనికెల సంతోష్, 2. దొనికెల భారతాంబ, 3. గాయత్రీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ దొనికెల సంతోష్, 4. దొనికెల ఊర్మిళ | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి క్రింద మరియు వరంగల్ రూరల్ జిల్లా, నర్సంపేట మున్సిపాలిటీ మరియు మండలం, మల్లంపల్లి రోడ్ వద్ద ఉన్న 289.29 చ.మీ.లకు సమానమైన 346 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ ఇంటి నంబర్ 2-170/3-1 కలిగిన ఓపెన్ ప్లేస్‌తో ఆర్‌సిసి రూఫ్ స్ట్రక్చర్ ఇల్లు యావదాస్తి. మరియు సబ్-రిజిస్ట్రార్ నర్సంపేట ఆధీనంలో ఉంది. సరిహద్దులు: తూర్పు: సుక్క వీరలక్ష్మి ప్లాట్, దక్షిణం: 12- 0' వెడల్పు రోడ్డు, పశ్చిమం: గాదే వాణి ప్లాట్, ఉత్తరం: సమ్మానీ బేగం ఇల్లు. | 24.06.2025 రూ.19,36,005.58/- (రూ. పంతొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఐదు & పైసలు యాభై ఎనిమిది మాత్రమే) | 04.09.2025 |
| 4. | LAN :- 606139211165952 1. నరేంద్ర బాబు గొల్ల తండ్రి గొల్ల చెంచురామయ్య, 2. శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీ గొల్ల నరేందర్ బాబు, 3. గొల్ల జయ శ్రీ | టి.ఎస్., మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ గ్రామం, కృష్ణ నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 22, 23, 7, 8 & 9లలోని ప్లాట్ నెం.లు 40, 41 మరియు 42లలో 1000.00 చ.గ.లలో 25.00 చ.గ.లు లేదా 20.9 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటా (కామన్ ఏరియాలతో కలుపుకొని) 789.9 చ.అ.ల సూపర్ బిల్ట్‌అప్ ఏరియా కలిగిన "సాయి సాయి మెహర్ రెసిడెన్సీ" యొక్క మొదటి అంతస్తులో, మున్సిపల్ డోర్ నెం. 3-5-102/107 (పిటిఐఎన్ నెం. 1010305990)తో నివాస ఫ్లాట్ నెం.107 యావదాస్తి. (పూర్వపు కాప్రా మునిసిపాలిటీ రంగారెడ్డి జిల్లా) (వార్డ్ నెం. 3 మరియు బ్లాక్ నెం. 5). సరిహద్దులు:- తూర్పు: మార్గం, దక్షిణం: ఖాళీ ప్రదేశం మరియు రోడ్డు, పశ్చిమం: స్టెయిర్ మెట్లు, ఉత్తరం: ప్యాసేజ్. | 12.06.2025 రూ.25,84,401.42/- (రూ. ఇరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ఒకటి & పైసలు నలభై రెండు మాత్రమే) | 03.09.2025 |
| 5. | LAN :- 606107510337362 1. సయ్యద్ అబ్రార్, తండ్రి సయ్యద్ యూసుఫ్, 2. సయ్యద్ యూసుఫ్, తండ్రి సయ్యద్ పాషా, 3. అర్షియా బేగం, 4. వింటేజ్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ సయ్యద్ అబ్రార్ | రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్, ఔషాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ మండలం వద్ద ఉన్న 400 చ.గ.లు లేదా 04-334.46 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.347లోని ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నజీర్ ఖాయ్ ప్లాట్, దక్షిణం: బి. పాషా ప్లాట్, పశ్చిమం: 20' వెడల్పు రోడ్డు, ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు. | 12.06.2025 రూ.15,55,427.70/- (రూ. పదిహేను లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఏడు & పైసలు డెబ్బై మాత్రమే) | 03.09.2025 |

ప్రదేశం: వరంగల్ / కరీంనగర్ / మేడ్చల్ - మల్కాగిరి, తెలంగాణ
తేది: 03.09.2025 / 04.09.2025
సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్జోన్ ఐటీ పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని నిబంధనల క్రింద.

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా పిలువబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు. అందువలన ఈ నోటీసును రూల్స్ ప్రకారం అతికించడం జరిగింది మరియు ఈ ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశము దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత /సహ-రుణగ్రహీతల పేరు సందర్భానుసారంగా ఆస్తి కలిగి ఉన్నవారు | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నం. 605638311709904 1. చల్లా ఉపేంద్ర 2. చల్లా అనిల్ కుమార్ చిరునామా: భర్త వెంకట్ నాగుల బత్తుల ,ఇంటి నెం. 3-11, దనవాయిగూడెం, మల్లెమడుగు, దనవాయిగూడెం పార్క్, ఖమ్మం, తెలంగాణ 507003 ఇంకా ఇక్కడ కూడా ప్రభుత్వ ఆసుపత్రి ఖమ్మం ఒక మల్టీ హెల్త్ అసిస్టెంట్, ఓ/డి ఎదురుగా, కలెక్టర్ కార్యాలయం, ఖమ్మం, తెలంగాణ-507002. | ఖమ్మం, ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారి పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు ఖమ్మం జిల్లా & సిటీ, దనవాయిగూడెం వద్ద 380.00 చ॥గ॥లు లేదా 317.71 చ॥మీ॥లు, మరియు 274.42.00 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా కలుపుకొని కె.ఎం.సి (పాతది) ఇంటి నెం. 3-10, కొత్త ఇంటి నెం. 12-3-10 గల ఖాళీ ప్రదేశం గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బండి ఉపేందర్ ఇల్లు మరియు చిలుకూరు వీరస్వామి ఖాళీ ప్లాటు, పడమర: రోడ్డు మరియు చల్లా కమల ఇల్లు, ఉత్తరం: తమ్మిశెట్టి వెంకన్న యొక్క ఖాళీ ప్లాటు, దక్షిణం: చిలుకూరు వీరస్వామి యొక్క ఖాళీ ప్లాటు. | తేది: 13.08.2025 తేది: 12.08.2025 నాటికి రూ. 36,26,778.17 (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు పదిహేడు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 05.08.2025 |
| 2 | రుణ ఖాతా నం. 606139211316807 1. కోట విజయబాబు 2. బలెమ్మ గౌతమి చిరునామా: ఇంటి నెం. 8-2-603/1/19 మరియు 20, ఎఫ్. నెం. 204, సైలెంట్ బంజారా అపార్ట్‌మెంట్లు, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, ఖైరతాబాద్, నమస్తే తెలంగాణ కార్యాలయం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500034 ఇంకా ఇక్కడ కూడా ఫార్చ్యూన్ 99 హోమ్స్, భాగస్వామిగా పని చేస్తున్నది, మొదటి అంతస్తు, 8-2-269/హెచ్/13/102, సైబర్ హైట్స్ కాంప్లెక్స్, హుడా లేఅవుట్, రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్, ఎన్టీఆర్ ట్రస్ట్ లేన్ పక్కన, తెలంగాణ-500034 ఇంకా ఇక్కడ కూడా కోట విజయ్ బాబు ఫ్లాట్ నెం. 53/ఎ, అన్విత అబోడ్, 2వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ, ఎమ్మెల్యే కాలనీ రోడ్ నెం. 12, బంజారాహిల్స్ హైదరాబాద్- 500034, తెలంగాణ. | షెడ్యూల్-ఎ: (సలార్‌పురియా మరియు సత్వా గ్రూప్ సంయుక్తంగా ప్రమోట్ చేసిన ప్రాజెక్ట్ "మాగ్నస్" అని పిలువబడే నివాస బ్లాక్ మరియు వాణిజ్య బ్లాక్ అభివృద్ధిని నిర్మించిన ఆస్తి యొక్క వివరణ). తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, టోలిచౌకి, షేక్‌పేట్ గ్రా॥ వద్ద వార్డు నెం. 12, బ్లాక్ నెం. ఎ, టి.ఎస్. నెం. 30, సర్వే నెం. 72 (పాతది), 25959 చ॥గ॥ల భూమి విస్తీర్ణములోని ఇంటి నెం. 8-1-328/1 మరియు ఇంటి నెం. 8-1-328-1/2, జిహెచ్ఎంసి పరిమితులలో క్రింద పేర్కొన్న ఐటం 1,2 మరియు 3 లతో కూడిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: 150 అడుగుల గచ్చిబౌలి టోలిచౌకి రోడ్డు, తూర్పు: పొరుగువారి ఆస్తి (వ్యక్తిగత విల్లాలు), పడమర: శ్రీ కేశవ్ పెర్షాద్ మరియు శ్రీమతి సుమన్ మాలిక్ ఆస్తి. షెడ్యూల్-బి: మాగ్నస్ అని పిలువబడే ప్రాజెక్ట్ 'ఎ' షెడ్యూల్‌లోని "సాలపురా మరియు సత్వాగ్రూప్" సంయుక్తంగా ప్రమోట్ చేసిన ప్రాజెక్ట్, 2065 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాను కలిగి, రెండు (2) బ్యాక్ టు బ్యాక్ కొనుగోలుదారు కారు పార్/ఎస్, 43.31 చ॥గ॥ల అవిభాజ్యవాటా భూమి వాటా కలిగిన "సి" బ్లాక్‌లోని పద్దెనిమిదవ అంతస్తులో (మంజూరు చేయబడిన ప్లాన్‌లో బ్లాక్ -సిలో యూనిట్ నెం. 1802గా చూపబడింది) మూడు బెడ్‌రూమ్‌ల (3బిహెచ్‌కె) ప్రైవేట్ నివాసం నెం. 1802 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 1803, **దక్షిణం:** ఫ్లాట్ నెం 1801, **తూర్పు:** కారిడార్, స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. 1805, **పడమర:** ఖాళీ ప్రదేశం. | ఎన్‌పిఏ తేది: 05.08.2025 తేది: 21.08.2025 తేది: 12.08.2025 నాటికి రూ. 1,02,12,464.96 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 05.08.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) తమ యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **SMHFC** కంపెనీ వద్ద తనఖా పెట్టి రుణము పొందియున్నారని గమనించగలరు. రుణగ్రహీత(లు) నిర్ణీత సమయములో బకాయి మొత్తం తిరిగి చెల్లించడములో విఫలమైనచో **SMHFC** తమకు రావలసిన రుణ బకాయి మొత్తమును వసూలు చేసుకొనటానికి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారాలను ఉపయోగించుకొని తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తులను స్వాధీనము చేసుకొనడానికే పరిమితం కాకుండా అట్టి ఆస్తులను అమ్మడం ద్వారా బదిలీ చేయడానికి లేదా చట్టములోని ఏ ఇతర మార్గానైన అనుసరించడానికి అధికారం కలిగి ఉంటుంది. అంతేకాకుండా సదరు ఆస్తి అమ్మడానికి లేదా బదిలీకి ముందే సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ మరియు/లేదా సీలు** చేయుటకు **SMHFC** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ **SMHFC** వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు **SMHFCకు** హక్కు కలదు. ఈ పరిష్కారం ఏదేని ఇతర చట్టం క్రింద **SMHFCకి** లభించు అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **SMHFC** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో దేనినైన డిస్పోజింగ్ చేయుట, సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిషేధించబడినారు/నిరోధించబడినారు. పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని పొందవచ్చును.

ప్రదేశం: ఖమ్మం, హైదరాబాద్, తెలంగాణ — సం/-
తేది: 13.08.2025/21.08.2025 — అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**CAPITAL INDIA Home Loan**
**క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయము: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ-110008. CIN: U65990DL2017PLC322041

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదవబడే స్థిరాస్తి(లు) అమ్మకం కోసం వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్**/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయిలు మరియు వసూలు తేదీ వరకు దానిపై అయిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకోవడానికి దిగువ తెలిపిన తేదీ మరియు సమయములో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏముందో అది",** మరియు **"అక్కడ ఏమున్నా సరే"** పద్ధతిమీద అవి విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా (ఇఎండి) మరియు బయానా చెల్లింపునకు ఆఖరి తేది కూడా దిగువన ఇవ్వబడినవి.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) పేరు | స్థిరాస్తి వివరణ | ఈ తేదీ నాటికి బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| 1. బైరపోగు గోవింద్ తండ్రి బైరపోగు చంద్రయ్య 2. బైరపోగు రాణి భర్త బైరపోగు గోవింద్ | హైదరాబాద్-500054, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (కొత్తది), జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి (పాతది), రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా మేడికల్, కుత్బుల్లాపూర్ మం॥ మరియు మున్సిపాలిటీ, కుత్బుల్లాపూర్ గ్రా॥వద్ద బ్లాక్ నెం. 8 క్రింద కవర్‌చేయబడి సర్వే నెం. 78లోని ప్లాట్ నెం. 60, ఫేజ్ 2, పద్మా నగర్, నివాస ఇంటి నెం. 8-238/6 గల అన్ని హక్కులతో పాటు (సాధారణ ప్రాంతాలు, సౌకర్యాలు, సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులు మరియు వాటికి అనుసంధానించబడిన వస్తువులను ఉపయోగించుకునే మరియు ఆక్రమించే హక్కులతో సహా కానీ వీటికే పరిమితం కాదు) (వర్తించే విధంగా) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 60/భాగము, పడమర: ప్లాట్ నెంలు. 58 & 59, ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 60/భాగము. | 23.01.2025 నాటికి రూ. 27,92,922/- | రూ. 35,36,000/- / రూ. 3,53,600/- | 07.10.2025 & మ. 01.00 గం॥లకు |

ఆస్తి ఆన్-సైట్ తనిఖీ తేది & సమయం: 19 & 20 సెప్టెంబర్, 2025

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్‌లో ఇవ్వబడిన లింకను/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ https://www.bankauctions.com ను రిఫర్ చేయండి.
కాగోరు పాటదారులు సందీప్ శివాజీ కాంబ్లే, మొబైల్: 9322572949/8600200088 ని కూడా సంప్రదించవచ్చును.

**రుణగ్రహీత/గ్యారంటార్‌లకు అమ్మకం ప్రకటన**

ప్రచురణ తేదీ నుంచి 30 రోజులలోగా దానిని చెల్లించుటకు ఆబ్లిగెంట్స్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 8(6)తో చదవబడే సెక్షన్ 9(1) క్రింద నోటీసుగా పైన తెలిపినది భావించబడుతుంది.

తేది: 06.09.2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కృష్ణా జిల్లా — క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్

# పరిశుభ్ర నగరం - మనందరి బాధ్యత

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి**


**శిధిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 05(నినాదం):** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. డ్రైనేజీ, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజీ, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకుని పోకుండా ఏర్పాటు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై ఆయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేట్ ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంతలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి



**ఖమ్మం, సెప్టెంబర్ 05(నినాదం):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య అఖిల భారత కార్యవర్గ సమావేశాలు చెన్నైలోని హోటల్ అశోక్ ఎగ్మోర్ నందు జాతీయ కార్యవర్గ సమావేశాలు సెప్టెంబర్ ది 6, 7 తేదీల్లో జరుగు సమావేశాలకు దేశంలోని అనేక రాష్ట్రాల నుండి జాతీయ, జోనల్ మరియు డివిజన్ ప్రతినిధులు సుమారు 300 మంది హాజరు అగు సమావేశాల్లో ఇన్సూరెన్స్ రంగంలో జరుగుతున్న అనేక మార్పులు చేర్పుల గురించి జాతీయ నాయకత్వం చర్చించే అవకాశం ఉందని ఈ సమావేశమునకు లైఫ్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుత రానిగా శర్మ, భీమిశెట్టి మార్కండేయులు, SCZ జోన్ అధ్యక్షులు కొప్పూరు వేణుగోపాలరెడ్డి గారలు మరియు 8 జోన్ ల అధ్యక్ష కార్యదర్శులు, అనేక డివిజన్ ల బాధ్యులు హాజరవుతున్న ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని SCZ జోన్ ఉపాధ్యక్షులు ఫుసులూరి రమేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాతీయ కార్యవర్గ సమావేశాలకు వరంగల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, రావుల నారాయణ, కామని రమేష్, గుర్రపు సారంగపాణి మరియు మామిడి ఈశ్వరయ్యలు హాజరవుతున్నారని రమేష్ బాబు పేర్కొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, సెప్టెంబర్ 05(నినాదం):** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొ న్నారు. శుక్రవారం ఖమ్మ ం నగర పరిధిలోని శివాలయం సెంటర్, రేవంతి సెంటర్, వీడియోస్ కాలనీ నందు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న సాయికిరణ్,ప్రచార కార్యదర్శి షకీనా, నాయకులు పోట్ల శ్రీకాంత్,పిల్లి శేఖర్, వంగవీటి శ్రీను,సాగర్,శ్రీనివాస్,ఉస్మాన్, త్రిలోక్, శైలజ, విజేత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం



**పాలేరు, సెప్టెంబర్ 05(నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పగిడిగత్తుల ఈదయ్య మాదిగ అధ్యక్షతన జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కట్టు కోల వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దంపతుల పోరాట త్యాగాల ఫలితమే ఈరోజు సమస్త కులాల్లోని పురుషులతో పాటు స్త్రీలు కూడా చదువుకునే అవకాశాలు దక్కాయని ఈరోజుల్లో పురుషులకు దీటుగా స్త్రీలు ఉన్నతమైన శిఖరాలను అది రోషిస్తున్నారంటే పూలే దంపతుల యొక్క త్యాగమే కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధాల యాకూబ్ నూకల సతీష్ తురక రామచంద్రం గ్రామ పెద్ద నేలకొండపల్లి లలూ నాయక్ మాతంగి ప్రసాద్ దంపతులు రాయబారపు సంజీవరావు నాచేపల్లి అంజి నూకమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ అభినందనలతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీ ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి వారి ఆధ్వర్యంలో జరిగినది.

## యూరియా కొరతతో ఇక్కట్లు పడుతున్న రైతులు

**సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప**



**దమ్మపేట, సెప్టెంబర్ 5(నినాద):** మండలంలో ఉన్న రైతులు చాలీచాలని యూరియాతో అనేక ఇబ్బందులు పడుతున్నారని సొసైటీ వైస్ చైర్మన్ (తెలుగుదేశం పార్టీ) కట్టం ఎర్రప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకని రైతులు కంటతడి పెట్టడానికి అధికార ప్రభుత్వం కారణమవడం సమంజసం కాదని మండిపడ్డారు. మండల పరిసర ప్రాంతాల్లో ఉండే రైతులు యూరియా పట్ల అనేక ఇక్కట్లు పడుకున్నారని, కొద్ది మొత్తంలో యూరియాని సరఫరా చేసి రైతులకు సరి చూశామని చెప్పుకోవడం హేయమైన చర్యని ఆయన అన్నారు. ఇప్పటికైనా దమ్మపేట రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఒక గురువు ప్రేరణతోనే ఐఏఎస్ అయ్యాను





**విద్యార్థుల భవిష్యత్ నిర్మాణ శిల్పులు**

**కలలను నిజం చేసే గురువులు**

**స్ఫూర్తిదాయక వ్యక్తులుగా**

**సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలాం**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 5( నినాదం) :** తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధనలే విద్యార్థి జీవితానికి మార్గదర్శకం అవ్వాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఐటీడీఏ పరిధిలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు చెందిన 151 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర స్పోర్ట్స్ అధికారిని జ్యోతితో కలిసి ఆశ్రమ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ఒక వ్యక్తి కష్టపడి సాధన చేస్తే ఏ స్థాయికి అయినా ఎదగవచ్చని సాక్షాత్కార రూపం సర్వేపల్లి రాధాకృష్ణ గారేనని అన్నారు. ఆయన జీవితాన్ని ఒక స్ఫూర్తిదాయక గాథగా వర్ణిస్తూ, ఆ స్థాయికి చేరుకోవడానికి శ్రమ, అంకితభావం, విద్యపై ఉన్న అపారమైన ప్రేమ ప్రధాన కారణాలని వివరించారు. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని, అది ఒక నోబెల్ వృత్తి అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. మన జీవిత దిశను నిర్దేశించే, మన వ్యక్తిత్వాన్ని మలిచే గొప్ప శక్తి ఉపాధ్యాయుడి చేతుల్లోనే ఉంటుందని, ఈ సత్యంపై ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మరో గొప్ప వ్యక్తిని కూడా గుర్తు చేసుకున్నారు. భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు కూడా ఒక ఆదర్శ ఉపాధ్యాయుడని, ఆయన తన జీవితమంతా విద్యార్థులకోసం, వారి కలలకోసం అంకితం చేశారని అన్నారు. కలాం గారి వినయంతో కూడిన వ్యక్తిత్వం, ఆయన బోధన పట్ల ఉన్న ప్రేమ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని గుర్తుచేశారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ చెరిగిపోదని ఆయన మరోసారి హృదయపూర్వకంగా పేర్కొన్నారు. వారు బోధించే అంశాలు, పాఠాలు తెలిసో తెలియకో విద్యార్థుల మనసుల్లో జీవితాంతం నిలిచిపోయే ముద్ర వేస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గురువు ఉంటాడని, ఆ గురువు ప్రేరణతోనే చాలా మంది గొప్ప స్థానాల్లోకి ఎదుగుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవిత అనుభవాన్ని పంచుకుంటూ, నాకు కూడా ఒక గురువు ఇచ్చిన ప్రేరణ, బోధనలే నన్ను ఈ రోజు ఐఏఎస్ అధికారిగా మార్చాయి. అది నా జీవితంలోనే గొప్ప గర్వకారణమన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఉపాధ్యాయుల సేవలు, వారి త్యాగం, వారి కృషి సమాజ నిర్మాణానికి ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన మాట్లాడుతూ..... గిరిజన పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలని, మారుమూల గిరిజన ప్రాంత విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడి, వారి జీవితంలో వెలుగులు నింపేలా మార్గదర్శకం అవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని, ప్రతి విద్యార్థి ఎదుగుదల వెనుక ఒక ఉపాధ్యాయుడు ఉంటాడని, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారిని యాదమ్మ, ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని సన్మార్గంలో నడిపించే మార్గం ఉపాధ్యాయులు

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 05 (నినాదం):** ఉపాధ్యాయులు సమాజాన్ని సన్మార్గంలో నడిపించే మార్గమని నాగర్ కర్నూల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జే రామచంద్ర రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం రాధాకృష్ణ భవన్ లో మహోపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులైన సూరంపల్లి సుబ్బారావు విష్ణుమూర్తి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జే .రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమైన మహోపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ ను స్మరించడం కాదు ఉపాధ్యాయ లోకం కోసం అందరూ వారి ఆదర్శాలను ఆదర్శంగా తీసుకొని మంచి గురువుగా మారి భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలని. మంచి గురువు యొక్క అవసరం నేటి సమాజానికి ఎంతో ఉందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు విశ్రాంత ఉద్యోగులు సుబ్బారావు విష్ణుమూర్తి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీధర్ మండల బాధ్యులు సుబ్బారెడ్డి సుధాకర్ రెడ్డి యుగంధర్ రెడ్డి పాండు వెంకటశెట్టి నరసయ్య వేణుగోపాల్ పాపిరెడ్డి అనురాధ తదితరులు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పాఠశాలలో క్రీడల నిర్వహణపై పి.డి., పిఈటి, కోచ్‌లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5:(నినాదం):** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని, పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని, మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల,గురులాల లో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దిక్సూచి ఉపాధ్యాయులే..

**సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలు అమలు పరచాలి**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, సెప్టెంబర్ 5 (నినాదం):** తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయుడు విద్యార్థులకు దిక్సూచిగా ఉంటూ వారికి మార్గం అన్వేషించేదే ఉపాధ్యాయుడని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం మణుగూరు విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఉపాధ్యాయుడికి జన్మనిచ్చిన తల్లితండ్రులు తర్వాత ఉపాధ్యాయుడే వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ దేశ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులే ప్రధాన భూమిక పోషిస్తారని ఆయన అన్నారు. మనుషులు లేని ఆలోచనలు మనసులో పుట్టించేదే ఉపాధ్యాయుడు, కర్త కర్మ క్రియగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. గురుబ్రహ్మ గురువిష్ణు గురువే దైవంగా భావించాల్సిన అవసరం ప్రతి విద్యార్థి పై ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు చెడు తోవ పట్టకుండా తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతగా చేపట్టాలని అని పిలుపునిచ్చారు. చిన్నతనం నుండే ఉపాధ్యాయులకు మనుషులేందు ప్రేమ అనురాగాలు దయ శ్రీలత గుణాలు విద్య పట్ల శ్రద్ధ కనపరచవలసిన బాధ్యత కూడా ఉపాధ్యాయులు లేనని ఆయన అన్నారు. ఈ దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి ఉపాధ్యాయులుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆయన అందించిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు తనవంతు కర్తవ్యం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు. విద్యార్థులలో మంచి మానవత్వం ప్రేమ అనురాగాలు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలు కనుగొనంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు తగ్గిపోకుండా ఉపాధ్యాయులు శక్తివంతులు లేకుండా కృషి చేయాలని అని పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను బోధించి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. సమ సమాజ స్థాపన కోసం దేశ భవిష్యత్తు దేశ అవసరాల కోసం విద్యార్థులు విద్యను బోధించే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలని ఆయన అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపిఓ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రహదారులకు.. మరమ్మతులు చేపట్టాలి



**వైరా సెప్టెంబర్ 5 (నినాదం):** వైరా మండలం తాటిపుడి గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కుటుంబరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారులు గ్రామీణ రహదారులు దెబ్బతిని గోతులు మయంగా మారాయని అన్నారు. ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురై దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారి పై గుంతలు పూడ్చి వాహనదారుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తాటిపూడి నుంచి చిన్న మునగాల వెళ్లే రహదారి వైరా మధిర జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గోతులు పడి ధ్వంసం కావడంతో వాహనం దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**వైరా సెప్టెంబర్ 5 (నినాదం):** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాలా పుల్లారావు అద్వర్యం లో, సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా 10మంది ఉపాధ్యాయులను ఘణంగా సన్మానించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకరరావు, విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, చింతోజు నాగేశ్వరావు,ఉంద్రు వరలక్ష్మీ, తోటకూర శ్రీకాంత్, సెక్రటరీ గంగవరపు కిషన్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మీ, ఖాన్, షై బై మాత్యు ఫరాన్, కళ్యాణి, జ్యోతి పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**కల్వకుర్తి, సెప్టెంబర్ 05 (నినాదం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ను శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవాలయం చైర్మన్, పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజూ పూజలు, సంస్కృతిక కార్యక్రమలు, భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ తొమ్మిది రోజులు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిలు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కూమార్, కోశాధికార్లు పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం, అనుబంధ సంఘాలు, వాసవి క్లబ్, ఆవోపా సంఘల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ తెలిపారు. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీని శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ మాట్లాడుతూ. కొత్తగా ఏర్పడిన జిల్లా కమిటీ, ఫార్మసీ అధికారుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, సభ్యత్వ విస్తరణలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క ఫార్మసీ అధికారుల సభ్యత్వ విస్తరణ పూర్తి చేసి, వివరాలను రాష్ట్ర కమిటీకి సమర్పించాలని సూచించారు. నూతన కమిటీ రెండేళ్లపాటు సేవలందించనున్నారని అన్నారు. సురేష్, సెక్రటరీ శ్రీనివాసులు, కోశాధికారి డి. కుమార్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎం. సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మార్గదర్శకాలను పాటిస్తూ, ప్రభుత్వ ఫార్మసీ అధికారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని. జిల్లా బాధ్యతనుశక్తివంచన లేకుండా పనిచేసే సంఘానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఫార్మసీ అధికారుల ఐక్యతను పెంపొందించేందుకు, వారి హక్కుల సాధన కోసం మా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు

**కొత్తగా నియమిత కమిటీ సభ్యులు**

అధ్యక్షుడు: ఎం. సురేష్ కుమార్, కార్యదర్శి: ఎస్. శ్రీనివాసులు, కోశాధికారి: డి. కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్: డి. బాలరాజు, ఎం. అనిత , అసోసియేట్ ప్రెసిడెంట్: జి. కె. వెంకటేష్, జాయింట్ సెక్రటరీలు– భగత్, రజినీ, దిలీప్, జోన్ కోఆర్డినేటర్– రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రఘు, చంద్రమౌళి, శ్రీకాంత్, రవీందర్, శ్రీనివాసులు , సంపత్ కుమార్, వినోద్ లతో పూర్తి స్థాయి ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ కమిటీగా బాధ్యతలు స్వీకరించారు.

## అక్కమ్మ గుడి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**పాలేరు, సెప్టెంబర్.5 (నినాదం):** చెరువు మాదారం అక్కమ్మ గుడి యూత్ ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవం సందర్భంగా, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో అక్కమ్మ గుడి యూత్ ఆధ్వర్యంలో 23. సంవత్సరాలుగా గణేష్ ప్రతిష్టపాత్రికంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.సందర్భంగా చెరువు మాదారం, గ్రామముతో పాటు పరిసరాల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.యూత్ సభ్యులతో పాటు ఇతర దాతలు అన్నదానానికి విరాళం అందించి ఈ కార్యక్రమాన్ని, విజయవంతం చేయటం పట్ల అక్కమ్మ గుడి యూత్ కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలలో,పరిమి రాంబాబు,దేశ బోయిన గోపి,యడవల్లి మహేష్, తోటపల్లి మేఘ చంద్ర, సత్యాల వీరబాబు,చౌవడం లక్ష్మీనారాయణ,మేరే గోపి, బత్తుల వెంకటేష్ కొండ, మంగపతి,ఎడవల్లి ఉదయ్, మురళి,ఎడవల్లి ధనమూర్తి, దేశ బోయిన వేణు కిట్టు ఎర్ర పూణచంద్రారావు,తదితరులతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా అయ్యేందుకు గత రెండు రోజులు స్వచ్ఛందంగా శ్రమించారు.

# శిల్పకళా వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** మాదాపూర్ శిల్పకళా వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార, పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా వ్యవహారాల సలహాదారులు కే కేశవ రావు, ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంగా సాగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఎంతో సమయం వెచ్చించి అందరితోనూ ఉల్లాసంగా గడిపారు. తొలుత తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రాంగణంలోకి వచ్చీ రాగానే విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించి, ప్రతి స్టాల్‌ను సందర్శించడమే కాకుండా ఆయా రంగాల్లో వారు ప్రదర్శించిన నైపుణ్యాల గురించి ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమ ప్రాంగణానికి వచ్చిన సందర్భంగా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, స్కూల్ బ్యాండ్ పిల్లలతో కరచాలనం చేస్తూ కలియదిరిగారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని, మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసే గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకీ కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు.


# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సెప్టెంబర్ 5(నినాదం):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవానికి నాంది పలుకుతూ గురువుల త్యాగాన్ని స్మరించుకున్నారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో (గురుపూజోత్సవ) ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఎంఈఓ కీసరి లక్ష్మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో త్వరలోనే పర్యటిస్తానని, త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, అన్ని పనులను దశల వారిగా చేపట్టి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కే. శివ కుమార్, అసోసియేషన్ సభ్యులు టీవీ రమణ, ప్రసాద్ రావు, డాక్టర్. మల్లేష్, శ్రీనివాస్, పుల్లయ్య, ఈశ్వరయ్య, రంగనాయకులు, రఫీ, రత్నరాజు, రంగారెడ్డి, ధనుంజయ, శ్రీరంగనాథ్, యూత్ సభ్యులు కార్తీక్ శ్రీనివాస్, వీరన్న, వెంకటేష్, శివ, నిఖిల్, యూత్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను కలుషితం చేయకుండా కాపాడుకుందాం

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** చెరువులను కలుషితం చేయకుండా కాపాడుకుందామని, వీలైనంత వరకు మట్టి వినాయకులను స్వగృహం ప్రాంగణంలోనే నిమజ్జనం చేసుకోవాల్సిందిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కోరారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్, తులసి నగర్ ఫేస్ 1, తులసి నగర్ ఫేస్ 2, ఆల్విన్ కాలనీ నల్లపోచమ్మ దేవాలయం, కాకతీయ నగర్, వెంకటపాపయ్య నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, చంద్రమ్మ కాలనీ, మరెమ్మ నగర్, మహాత్మా గాంధీ నగర్, జన్మభూమి కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, ఇంద్రహిల్స్, ఆశా నగర్, తులసివనం, విజయ నగర్ కాలనీలలో వినాయక మండపాలను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని గాంధీ ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని, అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారని అన్నారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్...

## గణేశుడు శోభాయాత్రలో భక్తులకు మంచినీటిని అందించిన ముస్లిం సోదరులు...



**కోదాడ,సెప్టెంబర్ 5(నినాదం):** హిందూ పండుగలలో కూడా ముస్లింలు హిందువులకు సహకారం అందిస్తూ ఉంటారు.వినాయకచవితి ఉత్సవాల్లో కుల, మతాలకు తావులేదని నిరూపించారు. కోదాడ పట్టణ ముస్లిం సోదరులు.. శుక్రవారం పట్టణంలోని గణేష్ శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోలాటాల నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో విఘ్నేశ్వరుడికి ఘనంగా పట్టణ ప్రజలు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శోభాయాత్రలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులకు పట్టణ ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ సందర్భంగా స్థానిక మసీద్ సమీపంలోని గాంధీ పార్కు వద్ద మంచినీటిని అందించి ఐక్యత భావాన్ని చాటుకున్నారు.

# భక్తిమార్గంతోనే... సేవాగుణం అలవడుతుంది

## మూడవసారి లడ్డు వేలంపాటలో హ్యాట్రిక్ సాధించిన బూడిద వెంకటేష్



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 5 (నినాదం):** భక్తిమార్గంతోనే సేవాగుణం అలబడుతుందని తద్వారా ప్రశాంతత కలుగుతుందని, వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బూడిద వెంకటేష్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ మదర్ తెరిసా కాలనీలో లడ్డు వేలంపాట నిర్వహించారు, లడ్డు వేలంపాటలో 57,116 యాభై ఏడు వేయిల నూట పదహారు రూపాయలకు బూడిద వెంకటేష్ ఫ్యామిలీ లడ్డు వేలం పాట దక్కించుకోవడం జరిగిందన్నారు. మూడవసారి లడ్డూ వేలంపాట దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు .అనంతరం గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిద వెంకటేష్ మాట్లాడుతూ పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.


## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081

**స్వాధీనత ప్రకటన - స్థిరాస్తి కొరకు (అనుబంధము-4) రూల్ 8(1))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన ఐకెఎఫ్‌గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని భౌతిక స్వాధీనత చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి **"ఐకెఎఫ్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం. LNSDD05123-230007738 1) శ్రీ సంపతి వెలెపుల తండ్రి మల్లయ్య వేల్పుల 2) శ్రీమతి వెలుపుల యశోద భర్త శ్రీ సంపతి వెలెపుల | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట, కొహెడ, గ్రామ పంచాయతీ పరిధిక్రింద, కొహెడ గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 617లో మొత్తం ఏరియా 246.36 చ॥గ॥లు లేదా 205.95 చ॥మీ॥ల విస్తీర్ణములో 270 చ॥అ॥ల గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 8-47/1 (అసెస్‌మెంట్ నెం. 998) యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** వేల్పుల లక్ష్మిరాజ్యం, వేల్పుల పోచయ్య ల యొక్క భూమి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** మొగురం శంకర్ ఇల్లు. | 27.06.2025 రూ. 14,68,216.92 (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల పదహారు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 05.09.2025 |

తేది: 05.09.2025
ప్రదేశం: సిద్దిపేట, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలోని కంపెనీ యొక్క బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) 24 బై 7 కార్పొరేట్ సర్వీసెస్ ఎఫ్.నెం. 303, 3వ అంతస్తు, ది కాన్కోర్స్ బిల్డింగ్, అమీర్‌పేట్ హైదరాబాద్- 500016 తెలంగాణ, 2.) ప్రతిమా సింగ్ జి1, ఇం.నెం. 6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్-500025. తెలంగాణ, 3) సతీష్ సింగ్ జి1, ఇం.నెం. 6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్-500025 తెలంగాణ., ఖాతా నెం. 1368524, మొత్తం బకాయి మొత్తం: 23.06.2023 నాటికి రూ.21,76,803.93/- (రూపాయిలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఆరువేల ఎనిమిది వందల మూడు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ/ అనుషంగిక ఖర్చులు/వ్యయాలతో

సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తెలిసిన తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటి వివరాలు: లేవు.

స్థిరాస్తుల వివరాలు: సెక్యూరిటీలు యొక్క షెడ్యూల్ ఐటం నెం.1: పద్మారావు నగర్ వద్ద ఉన్న 488.27 చ.గ.లలోని 49 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1450 చ.అ.ల (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 6-1-339/4 గల "ఇంపీరియల్ రెసిడెన్స్"గా పిలువబడే భవనములోని గ్రౌండ్ ఫ్లోర్లో ఎంసిహెచ్ నెం. 6-1-399/4/జి-1 గల ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: (ఉత్తరం: ఖాళీ ప్రదేశం), (దక్షిణం: ఖాళీ ప్రదేశం), (తూర్పు: పార్కింగ్ స్పేస్), (పడమర: ఫ్లాట్ నెం. జి-2).

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేదీ & సమయం | బయానాకు ఆఖరి తేదీ & సమయం |
|---|---|---|---|---|
| Rs.49,91,625/- | Rs.4,99,162/- | Rs.1,00,000/- | 23/09/2025న ఉ.11.00గం.ల నుండి మ.12.00గం.ల వరకు | 22/09/2025 న సా.5.00 గం.ల వరకు |

**టెండర్-సహిత-వేలం అమ్మకం నియమనిబంధనలు:**

1) 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న విధంగా ఆయా తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్‌లో వేలం అమ్మకం ఉంటుంది.
2) ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా https://www.bankeauctions.com తో పేరు నమోదు చేసుకోవడం ద్వారా పొందవచ్చును) తమ బయానాను లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా దాఖలు చేయవచ్చును. బయానాను హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసి రిజర్వు ధరలోని 10% బయానాను ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. వెబ్‌పోర్టల్‌లో బిడ్డరు రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత కాగోరు బిడ్డరు/కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరి తేదీ & సమయంలోగా వెబ్‌పోర్టల్ నందు దిగువ డాక్యుమెంట్ల యొక్క కాపీలను అప్‌లోడ్ చేయవల్సిందిగా కోరబడుతున్నారు. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) ధృవీకరణ రుజువు/ చిరునామా రుజువు (కెవైసీ) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలుగునవి. ఇవి లేని బిడ్డు తిరస్కరించబడును. అనుబంధం-2 & 3 యొక్క స్కాన్ చేసిన కాపీ అప్‌లోడింగ్ (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును). తగువిధముగా పూర్తి చేసిన తరువాత సంతకం చేయవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించడంలో, బిడ్ డాక్యుమెంట్ల దాఖలులో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/డిమాన్‌స్ట్రేషన్‌లో సహాయం అవసరం అయితే మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెం బిల్డింగ్ నెం. 301, గుర్‌గావ్, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/21/22/23, 7291981124 / 1125 / 1126, సేల్స్ ఎంక్వయిరీస్: sales@bankeauctions.com, 7291981129 వారిని సంప్రదించవచ్చును
4) వేలం కొరకు కాగోరు బిడ్డర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె కొరకు అతను/ఆమె వేసిన బిడ్డింగ్‌ను ప్రభావితం చేస్తూ వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు.
5) కాగోరు బిడ్డర్లు మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 నుండి టెండర్ ఫారమ్‌లను పొందవచ్చును. వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్. చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016.
6) కాగోరు బిడ్డర్లు ప్రకటించబడిన టెండరు సహిత వేలం అమ్మకం యొక్క 22.09.2025న సా.5.00 గం.ల వరకు లేదా అలోగా "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలోని 10% బయానాను పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, అధీకృత అధికారికి సీలు వేసిన ఎన్వలప్‌లో సూచించిన టెండర్ ఫారమ్‌లో మాత్రమే తమ బిడ్లను దాఖలు చేయవలెను.
7) ఆస్తి మరియు ఇతర వివరాల తనిఖీ కొరకు కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్‌ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 అధీకృత అధికారి ఎ.నర్సింగ్‌రావు (9703554646) & పి.కృష్ణప్రదీప్ (9059000515) వారిని సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన విక్రయించబడతాయి.
8) ప్రకటించబడిన టెండరు-సహిత-వేలం అమ్మకం యొక్క 23.09.2025న ఉదయం 10:30 గంటలలోగా కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్లు తెరవబడతాయి. సాధారణంగా ఇది సీలు వేసిన టెండర్ల ద్వారా జరిగినప్పటికీ, ముగిసిన టెండరు ప్రక్రియలో అత్యధిక బిడ్ కంటే ఎక్కువ కోట్ వేయాలనుకునే ఆసక్తి గల బిడ్డర్ల మధ్య అధీకృత అధికారి తన ఏకైక విచక్షణ మేరకు బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు ఇట్టి పరిస్థితులలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి అమ్మకం సంక్రమించబడును. అయినప్పటికీ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
9) విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో సహా) అమ్మకం పూర్తి అయిన మరుసటి పని దినము దాటకుండా లేదా అదే రోజున వెంటనే చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం నిర్ధారించబడిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించవలెను. విఫలమైతే మొదటి 25% డిపాజిట్‌ను జప్తు చేసుకోబడును. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ పైన తెలిపిన విధముగా పూర్తి బిడ్ మొత్తంలోని 25%ను చెల్లింపు చేయడంలో విఫలమైనట్లయితే, తరువాత విజయవంతమైన బిడ్డర్ అమ్మకమును పూర్తి చేయబడానికి పరిగణించబడతారు.
10) నిర్దేశించిన సమయంలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలము పొందిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారు పేరున అధీకృత అధికారి ద్వారా అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును.
11) విజయవంతమైన కొనుగోలుదారు చట్టం ప్రకారం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
12) విజయవంతమైన బిడ్డర్ ప్రభుత్వ రంగ సంస్థ మరియు స్థానిక సంస్థలు, ప్రభుత్వానికి చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే వాటిని కూడా చెల్లించవలెను.
13) ఎటువంటి ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకనే వేలమును నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు టెండరు లేదా ఏదేని బిడ్ లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 04.09.2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



IN THE COURT OF THE HON'BLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE, RR.DIST, AT: HAYAT NAGAR
O.S. No. 709 OF 2025

BETWEEN:
1. Mangipudi Anantha Satya Venkata Surya Narayana Murthy S/o.Late M.Venkata Ramayya Sarma,Aged about 24 years, Occ: Private employee, Plot No. 150, Venkata Ramana Colony, Road No.3.Nagole R.R.District-68
2. Mangipudi Anantha Raja Surya Subba Rao S/o. Late M. Venkata Ramayya Sarma, Aged about 21 years, Occ: Student.R/o. H.No.2-1-56. Plot No. 150.Venkata Ramana Colony, Road No.3.Nagole. R.R.District-68
3. Mangipudi Alivelu Mangathaayaru W/o.Late M. Venkata Ramayya Sarma, Aged about 42 years. Occ: House wife. R/o. H.No.2-1-56, Plot No. 150.Venkata Ramana Colony, Road No.3.Nagole. R.R.District-68...
... Plaintiffs

AND

1. The Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. All Concerned
......Defendants

Take notice that the plaintiffs Sri. Mangipudi Anantha Satya Venkata Surya Narayana Murthy and two others have filed the above suit for declaration of legal heirs of the deceased late Sri. M.Venkata Ramayya Sarma in respect of below scheduled property.

All that piece and parcel of land bearing PlotNo.80,admeasuring 133 Sq. Yards., or equivalent to 111.20 Sq.Mts in Survey No. 307, Situated at Revenue Mandal. Abdullapur Village & G.P., Abdullapurmet (Formerly Hayathnagar Revenue Mandal).. Abdullapurmet R..R. District and Under Registration Sub-District, S.R.O. Abdullapurmet and bounded by:NORTH: Part of Plot No.81, SOUTH: Plot No.79, EAST: 25' WIDE, WEST: Plot No.78 if there is any objections you are hereby called upon to appear before this Hon'ble Court on 18-09-2025 at 10.30. AM either in person or through Advocate, else appropriate orders will be passed in your absence.

(BY ORDER OF THE COURT)
A.RAVINDER ADVOCATE
P&T Colony, Dilsukhnagar
Hyderabad
Mob: 99593 60572



## రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్

RASI REFRACTORIES

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇం.నెం. 15-145/9, కోదండరాంనగర్, శారదా టాకీస్ దగ్గర, సరూర్‌నగర్, హైదరాబాద్-500060, ఇ-మెయిల్: marketing@raasi.in,
Website: www.raasi.in CIN : L26920TG1981PLC003339

**43వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు**

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల 43వ వార్షిక సాధారణ సమావేశం ('AGM') మంగళవారం, 30 సెప్టెంబర్ 2025న ఉదయం 10:30 గంటలకు (IST) వీడియో కాన్ఫరెన్స్ ("VC")/ఇతర ఆడియో విజువల్ సాధనాల ("OAVM") ద్వారా మాత్రమే నిర్వహించబడును. ఈ సమావేశంలో కేవలం ఇ-ఓటింగ్ సౌకర్యం ద్వారా నోటీసులో పొందుపరచబడిన వ్యాపార అంశాలను పరిష్కరించబడును.

ఈ AGM కంపెనీ చట్టం, 2013 నిబంధనలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సెబి జారీ చేసిన సర్క్యులర్ల ప్రకారం మాత్రమే VC/OAVM ద్వారా నిర్వహించబడును. సంబంధిత సర్క్యులర్లు: 5 మే 2020, 8 ఏప్రిల్ 2020, 13 ఏప్రిల్ 2020, 13 జనవరి 2021, 5 మే 2022, 28 డిసెంబర్ 2022, 25 సెప్టెంబర్ 2023, 19 సెప్టెంబర్ 2024 (ఎం.సి.ఏ.) మరియు 5 జనవరి 2021, 13 మే 2022, 5 జనవరి 2023, 6 అక్టోబర్ 2023, 3 అక్టోబర్ 2024. ఈ AGM కోసం ప్రాక్సీ నియామకానికి అవకాశం ఉండదు. AGMకు ఎలక్ట్రానిక్‌గా జాయిన్ అవ్వడానికి సూచనలు నోటీసులో ఇవ్వబడినవి.

43వ AGM నోటీసు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక కంపెనీ లేదా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) లేదా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (CDSL) ("డిపాజిటరీలు") వద్ద నమోదైన సభ్యుల ఇమెయిల్ చిరునామాలకు మాత్రమే ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడును. అదేవిధంగా కంపెనీ వెబ్‌సైట్ www.raasi.in, రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వెబ్‌సైట్ www.aarthiconsultants.com, మరియు BSE స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.comలో కూడా అందుబాటులో ఉంటాయి.

ఇ-ఓటింగ్ కాలం ప్రారంభం శనివారం, 27 సెప్టెంబర్ 2025, ఉదయం 10:00 గంటలకు మరియు ముగింపు సోమవారం, 29 సెప్టెంబర్ 2025, సాయంత్రం 5:00 గంటలకు భౌతిక షేర్లు కలిగి ఉన్న లేదా తమ ఇమెయిల్ చిరునామాలను కంపెనీతో నమోదు/నవీకరించని సభ్యులు, ఫోలియో నంబర్, పాన్ కార్డ్ (స్వీయ ధృవీకరణ కాపీ), చిరునామా రుజువు (డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ ఐడి/పాస్‌పోర్ట్ స్వీయ ధృవీకరణ కాపీ)తో కలిసి info@aarthiconsultants.com లేదా marketing@raasi.in కు రాయడం ద్వారా తమ ఇమెయిల్ చిరునామాను నమోదు/నవీకరించవలసి ఉంటుంది. డీమ్యాట్ మోడ్‌లో షేర్లు కలిగిన మరియు ఇమెయిల్ చిరునామా నమోదు చేయని సభ్యులు, తమ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద తమ ఇమెయిల్ చిరునామాలను నమోదు/నవీకరించవలసి ఉంటుంది.

'కట్-ఆఫ్ డేట్' 23 సెప్టెంబర్ 2025 నాటికి సభ్యుల పేర్లు మెంబర్స్ రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో ఉన్నవారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకొనగలరు.


కంపెనీ ఈ-నోటీసు పంపిన తర్వాత, 'కట్-ఆఫ్ డేట్' 23 సెప్టెంబర్ 2025 నాటికి షేర్లు సంపాదించిన వారు తమ ఫోలియో నంబర్/DP ID మరియు క్లయింట్ ఐడి వివరాలతో info@aarthiconsultants.com కు రాసి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చు.

ఇ-ఓటింగ్ సంబంధిత ప్రశ్నలు/సమస్యలు ఉంటే, సభ్యులు marketing@raasi.in కు ఇమెయిల్ చేయవచ్చు లేదా 040-2405 4462 నంబరుకు కాల్ చేయవచ్చు. మరిన్ని వివరాలకు www.raasi.in వెబ్‌సైట్ సందర్శించవచ్చు.

బోర్డు ఆదేశానుసారం
రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ తరఫున
సం/-
(వెంకన్న కొండ)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05119181

తేది: 05.09.2025
ప్రదేశం: హైదరాబాద్


# నేడు శంకర్‌పల్లికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న రాక



**చేవెళ్ళ సెప్టెంబర్ 05(నినాదం):** చేవెళ్ళ నియోజవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో రుద్ర వినాయక యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి నేడు శనివారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్సీ, కవి, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రానున్నారని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కమిటీ సభ్యుడు విక్రాంత్ సింగ్ కోరారు.


VEDAVAAG SYSTEMS LIMITED

రిజిస్టర్డ్ ఆఫీస్: 1-89/జి/113 ఎస్‌ఆర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500081. ఫోన్: 70324 95959. CIN: L72200TG1998PLC029240.
Website: www.vedavaag.com, E-mail: info@vedavaag.com

**ప్రకటన**

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, వేదవాగ్ సిస్టమ్స్ లిమిటెడ్ 27వ వార్షిక సర్వసభ్య సమావేశం ('AGM') సెప్టెంబర్ 29, 2025 సోమవారం ఉదయం 09:30 గంటలకు హైదరాబాద్ -500004, రెడ్ హిల్స్, (FTCCI), సురానా ఆడిటోరియంలో నిర్వహించబడుతుంది.

MCA సర్క్యులర్లు మరియు SEBI సర్క్యులర్లను అనుసరించి, AGM నోటీసు మరియు వివరణాత్మక ప్రకటన 2025 సెప్టెంబర్ 05న కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ వద్ద నమోదైన ఇమెయిల్ చిరునామా ఉన్న సభ్యులకు మాత్రమే ఇ-మెయిల్ ద్వారా పంపబడినది. ఈ నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ https://vedavaag.com/Disclosures మరియు BSE లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.comలో అందుబాటులో ఉన్నాయి.

కంపెనీస్ యాక్ట్ సెక్షన్ 108 మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 (తదనంతర సవరణలతో), సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు సెబి సర్క్యులర్ తేది 09 డిసెంబర్ 2020 ప్రకారం, కంపెనీ సభ్యులందరికి ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించుచున్నది. AGM నోటీసులో పేర్కొన్న వ్యాపార అంశాలపై సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంలో తమ ఓటు వేసుకోవచ్చు. ఇ-ఓటింగ్ విధానం/సూచనలు AGM నోటీసులో పొందుపరచబడ్డాయి. కంపెనీ ఇ-ఓటింగ్ సౌకర్యం కోసం నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("NSDL") సేవలను వినియోగిస్తోంది.

కంపెనీ షేర్లను నోటీసు పంపిన తరువాత కొనుగోలు చేసి, 2025 సెప్టెంబర్ 23 (కట్-ఆఫ్ తేదీ) నాటికి షేర్ హోల్డర్ అయిన వ్యక్తులు, evoting@nsdl.co.in కు అభ్యర్థన పంపి, తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చు.

2025 సెప్టెంబర్ 23 మంగళవారం నాటికి సభ్యుల రిజిస్టర్ లేదా డిపాజిటరీలు నిర్వహించే లాభదాయక యజమానుల రిజిస్టర్‌లో పేరు నమోదైన సభ్యులు మాత్రమే ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడానికి, AGMలో పాల్గొనడానికి అర్హులు.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు AGMకు హాజరు కావచ్చు గానీ, సమావేశంలో మళ్లీ ఓటు వేయడానికి అర్హులు కారు. AGMలో బ్యాలట్ పేపర్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ 2025 సెప్టెంబర్ 25 గురువారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమై, 2025 సెప్టెంబర్ 28 ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు ముగుస్తుంది. ఆ తరువాత NSDL ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేస్తుంది. ఇ-ఓటింగ్ మరియు AGMకు హాజరు కావడానికి సంబంధించిన యూజర్ ఐడి, పాస్‌వర్డ్, విధానం మరియు సూచనలు ఇమెయిల్ ద్వారా కంపెనీకి మరియు/లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ వద్ద తమ ఈమెయిల్ చిరునామా నమోదు చేసుకున్న సభ్యులకు పంపబడ్డాయి.

ఇ-ఓటింగ్ సంబంధిత ఏవైనా ఫిర్యాదులు/అభ్యర్థనలు క్రింది అధికారిని సంప్రదించవచ్చు. శ్రీ స్వప్నిల్ పుప్పాల, అసిస్టెంట్ మేనేజర్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, 301, 3వ అంతస్తు, నామన్ ఛాంబర్స్, జి బ్లాక్, ప్లాట్ నెం. సి-32, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర, ఇండియా- 400051 లేదా ఇమెయిల్: evoting@nsdl.co.in లేదా ఫోన్: 1800 1020 990/1800 22 44 30.

వేదవాగ్ సిస్టమ్స్ లిమిటెడ్ తరఫున
సం/-
జె. మురళీ కృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00016054

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05.09.2025



## కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్

కార్పొరేట్ గుర్తింపు నెం. (CIN) -L30007TG1991PLC013211
నమోదిత కార్యాలయం: ప్లాట్ నం. 38 (భాగం) - 41, సర్వే నం. 1/1, కంచా ఇమారత్, రావిర్యాల్ గ్రామం, మహేశ్వరం మండలం, రంగా రెడ్డి జిల్లా, హైదరాబాద్-501510 ఫోన్ నంబర్: 08414667600.
ఇ-మెయిల్: acs@kernex.in, వెబ్‌సైట్: www.kernex.in

**33వ వార్షిక సాధారణ సమావేశం రిమోట్ ఇ-ఓటింగ్ మరియు బుక్ క్లోజర్ నోటీసు**

కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ సభ్యుల 33వ వార్షిక సాధారణ సమావేశం (AGM) సోమవారం, 29 సెప్టెంబర్, 2025న ఉదయం 11:00 గంటలకు (IST) వీడియో కాన్ఫరెన్స్ ("VC")/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("OAVM") ద్వారా జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. కంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్ 2015 (లిస్టింగ్ రెగ్యులేషన్స్) MCA మరియు SEBI సర్క్యులర్‌లతో చదవబడిన వాటికి అనుగుణంగా AGM సమావేశ నోటీసు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక నివేదికను సెప్టెంబర్ 5, 2025న ఎలక్ట్రానిక్ విధానములో పంపారు. కంపెనీ/డిపాజిటరీ పాల్గొంటుంది మరియు కంపెనీల వెబ్‌సైట్: www.kernex.in, (NDSL) https://www.evoting.nsdl.com, BSE లిమిటెడ్ మరియు NSE లలో కూడా అందుబాటులో లభ్యమగును మరియు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 36 (1) (బి) నిబంధనల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయగల ఖచ్చితమైన మార్గంతో సహా వెబ్-లింక్‌ను అందించే లేఖను కంపెనీ//RTA/DPs/డిపాజిటరీలలో ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకోని వాటాదారులకు పంపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 33వ మరియు వార్షిక నివేదిక నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.kernex.in, (NDSL) https://www.evoting.nsdl.com, BSE లిమిటెడ్ మరియు NSEలలో కూడా లభ్యమగును.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108, కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు 2014లోని నియమం 20 మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్ 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం, సభ్యులకు NSDL అందించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ (ఇ-ఓటింగ్) ఉపయోగించి AGM నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఓటు వేసే సౌకర్యం కల్పించబడింది. సభ్యుల ఓటు హక్కు సోమవారం, 22 సెప్టెంబర్, 2025 (కట్-ఆఫ్ తేదీ) నాటికి కంపెనీ వారి వద్ద ఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉంటుంది.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం, కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు మంగళవారం, 23 సెప్టెంబర్, 2025 నుండి సోమవారం, 29 సెప్టెంబర్, 2025 వరకు (రెండు రోజులు కూడా) 33వ AGM ప్రయోజనం కోసం మూసివేయబడతాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025 (ఉదయం 9:00 IST) ప్రారంభమై ఆదివారం, 28 సెప్టెంబర్, 2025 (సాయంత్రం 5:00 IST) ముగుస్తుంది, ఈ కాలంలో, సభ్యులు ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయవచ్చును.

ఆ తర్వాత NSDL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేస్తుంది. VC/OAVM సౌకర్యం ద్వారా AGMలో హాజరై, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానంపై ఓటు వేయని సభ్యులు, AGMసమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు. AGMకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యుడు కూడా VC/OAVM ద్వారా AGMకి హాజరు కావచ్చు/పాల్గొనవచ్చును. కానీ మళ్ళీ ఓటు వేయడానికి అర్హత ఉండదు.

కంపెనీ ఎలక్ట్రానిక్‌గా నోటీసు పంపిన తర్వాత కంపెనీ వాటాను పొంది, కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న ఏ వ్యక్తి అయినాటీ 22 సెప్టెంబర్ 2025న evoting@nsdl.comకు అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు NSDL/CDSL లో ఇప్పటికే రిజిస్టర్ అయి ఉంటే, అతను/ఆమె ఓటు వేయడానికి తన ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి మీకు ఏవైనా ప్రశ్నలు లేదా సమస్యలు ఉంటే, మీరు https://www.evoting.nsdl.comలో అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQs") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను, help section లో చూడవచ్చును లేదా evoting@nsdl.com కు ఇమెయిల్ చేయవచ్చును లేదా 1800-1020-990 కు కాల్ చేయవచ్చును.

AGM వివరాలు కంపెనీ వెబ్‌సైట్ atwww.kernex.in, లో, NSDL https://www.evoting.nsdl.comలో మరియు కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి: BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com)

కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ తరఫున
సం/-
ప్రసాద రావు కె
కంపెనీ సెక్రటరీ

తేదీ : 05.09.2025
ప్రదేశం : హైదరాబాద్


# గురువుల స్థానం విలువైంది



**వికారాబాద్, సెప్టెంబర్ 5 (నినాదం):** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే తమ్మని రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యలు జ్యోతిని ప్రజ్వలనచేసి, వందేమాతరం గీతం, రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ హర్ష్ చౌదరీ గారు, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్ గారు, సుధీర్ గారు, డి ఈవో రేణుకా దేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

సంపాదకీయం

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండిరచినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు– కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు– ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ–పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండిరచగలను మన భూముల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండిరచగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు– ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు– తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30–40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# పుస్తక ప్రయాణం విశ్వ దర్శన భాగ్యం

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంథాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని వ్యతిరేకించిన వాడు నిక్కంగా అపర అజ్ఞాని అవుతాడు. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంథాలయంలో పుస్తక దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది, ప్రపంచం కళ్ల ముందు కదలాడుతుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 సెప్టెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక పఠన దినోత్సవం (నేషనల్ రీడ్ ఏ బుక్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. పుస్తకాలు చదవడం ఓ నిత్య అభిరుచిగా మారాలి. పుస్తకం చదవని రోజు మనసు కుదు రుగా ఉండకూడదు.



మనం చదువుకున్న రోజుల్లో పాఠ్య పుస్తకాలు చదువుతాం, ఉద్యోగ ఉపాధుల్లో మునిగినపుడు కూడా తీరిక సమయాల్లో పలు ఆసక్తికర పుస్తకాలను పఠించడం అనబడే అలవాటును కొనసాగించాలి. ఈ రోజున ప్రత్యేకంగా పిల్లలు లేదా సీనియర్ సిటిజన్స్ సమక్షంలో వారికి నచ్చిన కథలు లేదా ఆసక్తికర అంశాలకు సంబంధించిన పుస్తకాలను గట్టిగా చదివి వినిపించడం కూడా చేయవచ్చు. దీని వల్ల మనకే కాకుండా విన్న వారికి కూడా జ్ఞానం కొంత వరకైనా అబ్బుతుంది. పుస్తకాలు వెలకట్టలేని వినోదాలు, విజ్ఞానాన్ని అందించే ఉపకరణాలు, కాల యంత్రాలు కూడా. కామిక్ పుస్తకాలు, ఈ–పుస్తకాలు, ఆడియో పుస్తకాలు కూడా నేటి డిజిటల్ ప్రపంచంలో అందుబాటులోకి రావడం శుభపరిణామం. పిల్లలతో రోజు 10 నిమిషాలు కథల పుస్తకాలు చదవడంతో వారిలో ఆశావహ దృక్పథం క్రమంగా పెరుగుతుందని గమనించారు.

**లుక్ కల్చర్ వద్దు - బుక్ కల్చరే ముద్దు :** డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంథాలయాలు అనాథలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్తక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంథాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక పఠన దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా మనకు నచ్చిన ఒక కొత్త పుస్తకాన్ని చదవడం, పుస్తక పాఠక ప్రేమికులను సన్మానించుకోవడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు.

**పుస్తక పఠన ప్రయోజనాలు :** ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారం భిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్త కాలు, మ్యాగ జీన్సు, పత్రి కలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవా లి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకా గ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలిం చడం, మానసిక ఒత్తిడిని తగ్గడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురు కుగా మార్చు తుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షే మం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభం గా పెరుగుతాయి. నేటి ఆధునిక యువత గ్రంథాలయ దర్శనం చేస్తూనో లేదా నిదానంగా ఓ మూలన కూర్చొని అవసరం అనుకున్న పుస్తకాన్ని కొనుక్కొని పఠన ప్రపంచంలో మునిగిపోతూనో, జ్ఞాన సాగరం ఈదుతూ, ఎవరెస్టు శిఖరమంత ఎదుగుతూ, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన జ్ఞాన సంపన్నులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం, దానిలోని భావరసాన్ని మస్తిష్కంలో నింపుకుందాం.

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**



## వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

**బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు**

**పాట్నా:** సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. అసలేం జరిగిందంటే.. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటున్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది.

ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టుపై జేడీయూ నాయకుడు సంజయ్ కుమార్ స్పందిస్తూ.. 'బి అంటే బీడీ మాత్రమే కాదు.. బుద్ధి కూడా.. అది కాంగ్రెస్‌కు లేదు' అని తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ ఇప్పటివరకు స్పందించలేదు.

# పరమాణు సిద్ధాంత కర్త జాన్ డాల్టన్

ద్రవ్యం, పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశోధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత శాస్త్రవేత్త, జాన్ డాల్టన్. రసాయన శాస్త్రం అభివృద్ధికి, పదార్థాల న్నింటికీ విద్యుత్ ధర్మం ఉందనడానికి, అణుశక్తి వినియోగానికి డాల్టన్ పరమాణు సిద్ధాంతమే బాటలు పరిచింది. ఆయన వాతావరణ శాస్త్రం, వర్ణాంధత్వం మీద కూడా పరిశోధనలు చేశాడు. అణు సిద్ధాంతానికి ఆధునికతను సమకూర్చినవాడుగా చంద్రుడి మీద ఒక క్రేటర్ కు ఈయన పేరు పెట్టారు. ఇంగ్లండ్ లోని ఈగల్స్ ఫీల్డ్ గ్రామంలో ఓ పేద చేనేత కార్మికుడి అయిదుగురి సంతానంలో ఒకడుగా 1766 సెప్టెంబరు 6న పుట్టిన డాల్టన్ చిన్నతనంలోనే సైన్స్, గణితం, ఇంగ్లిషుల్లో పట్టు సాధించాడు. వాతావరణ శాస్త్రం (మెట్రియాలజీ)పై ఆసక్తి పెంచుకుని పరిశీలనకు కావలసిన పరికరాలను స్వయంగా రూపొందించు కున్నాడు. వాతావరణ పీడనం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ లాంటి విషయాలను రోజూ నమోదు చేసుకోవడాన్ని ప్రారంభించి జీవితాంతం కొనసాగించాడు. చనిపోయే చివరి రోజు వరకు ఆయన నమోదు చేసిన అంశాలు 2 లక్షల పైమాటే అంటే ఆయన నిర్విరామ కృషి అర్థం అవుతుంది. స్కూల్లో పిల్లలకు చదువు చెప్పడం, తండ్రికి సాయపడడంతో పాటు లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయుడుగా, వాతావరణ శాస్త్రవేత్తగా, రంగు అంధత్వంపై నిపుణుడుగా రూపుదిద్దుకున్నా, ఇరవై ఏడేళ్లకల్లా కళాశాల అధ్యాపకునిగా చేరినా పరిశోధనలు మానలేదు. మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీ, ఆయనకు ఉత్తేజపరిచే మేధో వాతావరణం మరియు ప్రయోగశాల సౌకర్యాలను అందించింది. ఇంగ్లండ్‌లోని కొండలు, లోయలు, పట్టణాలు తదితర ఎన్నో ప్రాంతాల్లో వాతావరణాన్ని పరిశీలించి, ఎక్కడైనా గాలి సమ్మేళనం ఒకేలా ఉందని తేల్చుకున్నాడు. అలా ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా 'పాక్షిక పీడన సిద్ధాంతం' చెప్పగలిగాడు. ఆపై రసాయన చర్యలపై దృష్టి సారించి పరమాణు సిద్ధాంతాన్ని అందించాడు. పరమాణువులు ఎలా సంపర్కం చెందుతాయో తెలిపేలా మూలకాలకు డాల్టన్ ఏర్పరిచిన సంకేతాలకు ఇప్పటికీ అదే ప్రాధాన్యత ఉంది. అలాగే మూలకాలు సమ్మేళనంగా ఏర్పడే అంశానికి సంబంధించి 'నిర్దుష్ట అనుపాత నియమం' బహుళ అనుపాత నియమం నిర్వచించాడు. వాతావరణ పీడనాన్ని సూచించే భారమితి , తేమని తెలిపే హైగ్రోమీటర్, మేఘాలు ఏర్పడే విధానాలు, వర్షపాతం, బాష్పీభవనం, తుషార స్థానం గురించిన పరిశోధనలు డాల్టన్ చేసినవే. తన పరిశోధనలకు ఎన్నో డాక్టరేట్లు, పురస్కారాలు పొందాడు.



లావోయిసియర్, అతని అనుచరులు భావించినట్లు గాలి ఒక విశాలమైన రసాయన ద్రావకం కాదని, ఒక మిశ్రమంలో ప్రతి వా యువు ద్వారా వచ్చే ఒత్తిడి స్వతం త్రంగా ఉండే ఒక యాంత్రిక వ్యవస్థ ఇతర వాయువుల ద్వారా ఒత్తిడి, మరియు మొత్తం పీడనం ప్రతి వా యువు పీడనాల మొత్తం అని వివరించాడు. ఏకపక్ష వ్యవస్థను ఉపయోగించి, సమ్మేళనాల శాతం కూర్పుల నుండి పరమాణు బరువులను లెక్కించడం కొన సాగించాడు. మిళితం చేయగల రెండు అంశాలు ఉంటే, వాటి కలయికలు ఒక నిర్దిష్ట క్రమంలో సంభవిస్తాయని పేర్కొన్నాడు. డాల్టన్ తన అణు సిద్ధాంతాన్ని 1808 లో ప్రతిపాదించాడు; సిద్ధాంతాన్ని శాస్త్రవేత్తలు విశ్వవ్యాప్తంగా ఆమోదించడానికి మరో శతాబ్దం గడిచింది. డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రకారం... అన్ని పదార్థాలను విడదీయరాని మరియు నాశనం చేయలేని అణువులను విభిన్న ద్రవ్యరాశి మరియు లక్షణాలతో కలిగి ఉంటుందని సూచించింది. దీని కలయిక వాటి మూలకాల యొక్క భౌతిక స్వభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక మూలకం యొక్క అన్ని పరమాణువులు ఒకేలా ఉంటాయి. వివిధ మూలకాల అణువులు పరిమాణం మరియు ద్రవ్యరాశిలో విభిన్నంగా ఉంటాయి. పరమాణువుల విభిన్న సంఖ్యా కలయికల ద్వారా సమ్మేళనాలు ఉత్పత్తి చేయబడతాయి. ఆంటోయిన్ లావోసియర్ మరియు జోసెఫ్ ప్రౌస్ట్ రచనలను అధ్యయనం చేయడం, విస్తరించడం ద్వారా డాల్టన్ బహుళ నిష్పత్తిలో నియమాన్ని అభివృద్ధి చేశారు (మొదటి సారిగా 1803 లో సమర్పించారు). వివిధ ఉష్ణోగ్రతలలో గాలి ద్వారా నీటి ఆవిరిని శోషించడం, బాష్పీభవనం, వాయువుల ఉష్ణ విస్తరణపై ఆయనచేసిన కృషి, డాల్టన్ యొక్క పాక్షిక ఒత్తిళ్ల నియమావళికి దారితీసింది. ఇది అణువు యొక్క ఆధునిక సిద్ధాంతం 1803 లో అతని ప్రతిపాదనకు తెలియ జేసింది. ప్రయోగాత్మకంగా, అనుభవ పూర్వక పద్ధతిలో ఫలితాలను పరీక్షించడం ద్వారా డాల్టన్ తన నిర్ధారణలకు చేరుకున్నందున, ఇది అణువు యొక్క మొదటి నిజమైన శాస్త్రీయ సిద్ధాంతాన్ని గుర్తించ బడింది. శాస్త్రవేత్తగా తన ప్రారంభ కెరీర్‌లో, డాల్టన్ రంగు అంధత్వాన్ని కూడా పరిశోధించాడు .ఈ విషయం అతనికి ప్రత్యక్ష అనుభవం ద్వారా సుపరిచితం. పుట్టినప్పటి నుండి ఈ పరిస్థితి అతని మరియు అతని సోదరుడిని ప్రభావితం చేసింది కాబట్టి, అది తప్పనిసరిగా వంశపారంపర్యంగా ఉండాలని డాల్టన్ సిద్ధాంతం చేశాడు. అతను తన సొంత కంటి కణజాలం యొక్క జన్యు విశ్లేషణలో ఆకుపచ్చ రంగును గ్రహించడం కోసం ఫోటోరిసెప్టర్‌ను కోల్పోతున్నట్లు వెల్లడించినప్పుడు తన సిద్ధాంతాన్ని నిజమని నిరూపించాడు. ఎరుపు – ఆకుపచ్చ రంగు అంధత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా, ఈ పరిస్థితిని ఇప్పటికీ "డాల్టోనిజం" అని పిలుస్తారు. డాల్టన్ నిరాడంబరమైన ఉనికిని కొనసాగించాడు. అనేక గౌరవాలను అందుకున్నాడు. డాల్టన్ 1844 లో మరణించే వరకు విస్తృత విషయాలపై తన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించాడు. అతను మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీలో క్రియాశీల సభ్యుడిగా,1822 నుండి, రాయల్ సొసైటీలో ఫెలోగా ఉన్నాడు. మాంచెస్టర్‌లో అతని అంత్యక్రియల ఊరేగింపులో 40,000 మందికి పైగా ప్రజలు ఊరేగారంటే ప్రజలకు ఆయనపై గల అభిమానం స్పష్టం అవుతుంది..

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# సకల శుభకరుడు.. అనంత పద్మనాభుడు

యుగాలుగా ఈ భువిపై ఆరాధనలు అందుకుంటున్న దైవం అనంత పద్మనాభుడు. ఆయన ధర్మార్థ కామ మోక్షాలను అనుగ్రహించే దేవుడు. స్థితికారుడు. వేదోద్ధారకుడు. భక్తితో కొలిచి నంతనే అనంత రూపంలో సాక్షాత్కరించే వాడు. భాద్రపద శుక్ల చతుర్దశిని 'అనంత పద్మనాభ చతుర్దశి' అంటారు. ఆ రోజున చేసే అనంత పద్మనాభ వ్రతం సకల శుభకరమని పెద్దలు చెబుతారు. 'అనంత' అనే పదం ఎంతో విశిష్ఠమైనదనీ, విశ్వ వ్యాప్తమైన శక్తికి అది సంకేతమనీ శ్రీ శంకరాచార్యులు తన భాష్యంలో విశ్లేషించారు. శక్తినీ, భక్తినీ అనుసంధానం చేసి, భక్తుడికి ప్రసన్నం అయ్యే రూపమే అనంతుడు. 'అనంత' శబ్దానికి ఆది శేషుడు అనే అర్థం కూడా ఉంది. శ్రీహరికి ఉన్న అనేక నామాల్లో అనంత ఒకటి. రోజూ పూజా సమయంలో చెప్పుకొనే సంకల్పంలో 'అనంత' శబ్దం ఉచ్చరించి నంత మాత్రాన శ్రీహరితో పాటు ఆయన నిత్యానుపాలిని అయిన మహాలక్ష్మి , ఆదిశేషుల అనుగ్రహం లభిస్తుందనీ, కొలిచిన వారికి అనంత ఫలాలు ప్రాప్తిస్తాయనీ నమ్మిక. భాద్రపద శుక్ల చతుర్దశి అనంతుని పూజకు ఉద్దిష్టమైనది కనుకనే దీనికి అనంత పద్మనాభ చతుర్దశి అనే పేరు ఏర్పడింది. అనంతుడు అనేది త్రి మూర్తులలో ఒకడైన విష్ణువు పేర్లలో ఒకటి. భాద్రపద శుక్ల చతుర్దశి నాడు జరుపుకొనే వ్రతం అనంత చతుర్దశి వ్రతం లేదా అనంత పద్మనాభ వ్రతం. ఇది హిం దూ సంప్రదాయంలో ఉన్న కామ్య వ్రతాలలో ప్రధానమైనదని వ్రత గ్రంథాలు పేర్కొంటున్నాయి. కష్టాలలో మునిగి ఉన్నప్పుడు బయట పడటానికి ఓ ఉత్తమ సాధనంగా ఈ వ్రతాన్ని భావించటం తరతరాలుగా వస్తోంది. ఎంతో పూర్వ కాలం నుంచి ఈ వ్రత ప్రస్తావన భారతావనిలో ఉండడం విశేషం. పాండవులు వనవాసం సమ యం లో కష్టాలను అనుభవిస్తున్న ధర్మరాజు శ్రీకృష్ణుడిని, వాటి నుంచి గట్టెక్కేందుకు ఏదైనా వ్రతం ఉంటే చెప్పమన్నాడు. అప్పుడు కృష్ణుడు అనంత పద్మనాభ వ్రతాన్ని భాద్రపద శుక్ల చతుర్దశి నాడు చేయమని చెప్పాడట. అనంతుడన్నా, అనంత పద్మనాభస్వామి అన్నా సాక్షాత్తూ కాలమే అన్నాడు. యుగ, సంవత్సర, మాస తదితర కాలం అంతా తన స్వరూప మన్నాడు. అనంత పద్మనాభుడంటే కాల స్వరూపుడైన వైకుంఠవాసుడి అవతారమే శ్రీకృష్ణుడు. పాల కడలిలో శేషశయ్య మీద పవళించి ఉండి బొడ్డు పద్మంలో బ్రహ్మ దేవుడు కూర్చొని లక్ష్మీదేవి పాదాలొత్తుతున్న ఆ దివ్య స్వరూపమే అనంత పద్మనాభుడు. ఈ వ్రత మహిమతో కృతయుగంలో సుశీల–కౌండిన్య దంపతుల సకల సంపదలు, సుఖ సంతోషాలతో జీవించినట్లు పురాణాలు చెబుతున్నాయి. స్మృతి దర్పణము ఈనాటి వ్రతాలలో అనంత చతుర్ధశీ వ్రతానికి ప్రాముఖ్యాన్ని ఇస్తుంది. చతుర్వర్గ చింతామణిలో ఈనాడు పాలీ చతుర్దశీ వ్రతము, కదలీ వ్రతము చేయాలని కలదు. ఉత్కళ దేశంలో దీనిని అహోర చతుర్దశి అంటారని ఆమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నది. త్రయోదశితో కూడిన చతుర్ధశి పనికిరాదు. పూర్ణిమతో కూడిన చతుర్దశి ఈ వ్రతానికి ముఖ్యము. అనంత వ్రత విషయమై భవిష్యోత్తర పురాణముల లోనూ, తిథి విషయమై హేమాద్రిలోనూ కలదు. భారతీయులు ఆచరించు కామ్య వ్రతాల్లో ఇది ఒకటి. ఈ వ్రతాచరణకు ఉదయ వ్యాపిని అయిన చతుర్దిశి ముఖ్యము. పూర్ణిమ ఘడియలు ఏ కొంచెం ఉన్నా ఈ వ్రతానికి శ్రేష్టమై ఉంటుంది. అనంతుని వ్రతానికి ముఖ్యమైన అంగాలు మూడు అవి వరుసగా... యమునా జల పూజనము, అనంతుని పూజ, ప్రతిసర పూజ. ఈనాడు యమునా నదికి ప్రత్యేక పూజ అందడానికి కారణంగా క్రింది కథ చెబుతారు. యమునా నదీ తీరాన ముత్రా అనే ఊరు. ఆ ఊరులో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన వద్ద బహుళ అనే మిక్కిలి సాధువైన ఒక ఆవు ఉండేది. అది ఒకానొక భాద్రపద శుక్ల చతుర్ధశిని యమునా నదీ తీరాన పచ్చిక బయలులో మేస్తూ ఉండగా, హఠాత్తుగా అక్కడికి ఒక పెద్దపులి వచ్చి, ఆవును అమాంతం మింగివేయడానికి సిద్దపడింది. ఆవు పెద్దపులితో ప్రార్థనాపూర్వకంగా 'నాకు ఇంటి వద్ద ఒక చిన్న దూడ ఉంది. ఒకసారి పోయి ఆ లేగను చూచి నేను పెద్దపులికి ఆహార మవుతున్న విషయం తెలియచేసి కొన్ని బుద్దులు చెప్పి తిరిగి వస్తాను. ఇందుకు అనుమతించ వలసిందని వేడుకొంది. పెద్దపులి అందుకు సమ్మతించింది. ఆవు ఇంటికి వెళ్లి లేగకు పాలు కుడిపి, బుద్దులు చెప్పి పెద్దపులికి ఆహారం అయ్యే ఉద్దేశంతో తిరిగి వచ్చింది. ఈలోగా హఠాత్తుగా ఏదో ప్రమాదం జరిగి పెద్దపులి చని పోయింది. పెద్దపులి శవం అక్కడ పడి వుంది. దానిని వదలి పోయిన ఆత్మ పూర్వ జన్మలలో పరిపక్వం కావడం వల్ల బాగా జ్ఞానవంతం అయింది. అది తిరిగి వచ్చిన గోవుతో... నీవు తిరిగి నీ లేగ వద్దకు వెళ్లిపో. ఈనాడు భాద్రపద శుక్ల చతుర్దశి. ఈనాడు పూజమిచ్చిన వారికి, పుణ్యాత్ములకు గోసంపద బాగా వృద్ధి పొందుతుంది. ఆ పుణ్యాత్ముల గోవులకు ఎప్పుడు క్రూర మృగముల పీడ ఉండదు. దీనికి యమునా నది సాక్షిగా ఉండ గలదు. భాద్రపద శుక్ల చతుర్ధశి నాడు సంఘటితమైన వర ప్రదానానికి సాక్ష్యం కావడం వల్ల యమునా నది తోయాలకు ఈనాడు ప్రత్యేక పూజనం ఏర్పాటైంది. ఈ పూజకు సంబంధించిన మంత్రాలలో 'విష్ణురూపి, సర్వకామ ప్రదాయిని, సర్వపాప ప్రణాశిని" మున్నగు విశేషణాలు యమునకు వాడబడ్డాయి. తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, భవనాశని, గంగ, గోదావరి మున్నగు నదులు పేర్కొన బడ్డాయి. అనంత పద్మనాభ చతుర్ధశి వ్రతమే కాని ఉత్సవం కాదు. హిందూదేశమంతటా ఆచరణలో ఉంది. రాజపుటానాలో దీనిని సర్వే సర్వత్రా అందరూ ఆచరిస్తారు. వంగదేశంలో కూడా దీని ఆచరణ విస్తారమే. దక్షిణాదిని వైష్ణవులలో ఎక్కువ. ఆంధ్రదేశంలో బ్రాహ్మణ కుటంబాలలో కొన్నిటియందు దీనిని అతి దీక్షతో జరుపుతారు. యమునా తీరస్తులు కాని వారు తాము వాడుకునే నీటిని కలశం లోనికి గ్రహించి అందు యమునను ఆహ్వానిస్తారు.

# తెలుగు గీత కవితకు జీవశైలి ఇచ్చిన వడ్డేపల్లి

తెలుగు భాషా సాహిత్యంలో గేయ సాహిత్యానికి విలక్షణ శైలి, హృదయాన్ని తాకే భావ వృద్ధి, సంగీతానికి తగిన పద సౌందర్యాన్ని అందించిన అరుదైన రచయిత వడ్డేపల్లి కృష్ణ (ఆగస్టు 5, 1948 సెప్టెంబర్ 6, 2024). లలిత గీతాల నుంచి భక్తి గీతాల వరకు, జానపద గేయాల నుంచి చలనచిత్ర పాటల దాకా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేసిన వారు. ఆయన రచనలు వినిపించడమే కాదు, హృదయాన్ని పరవశింప జేసే శక్తిని కలిగి ఉన్నాయి. 1948 ఆగస్టు 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఒక చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి కృష్ణ గారికి చిన్ననాటి నుంచి సాహిత్యం, సంగీతంపై మక్కువ ఉండేది. తల్లిదండ్రులు లక్ష్మమ్మ, లింగయ్యల అనుసంధానంలో పెరిగిన ఆయన చిన్న నాటి నుంచే కవిత్వానికి ఆకర్షితులయ్యారు. సినారె ప్రభావం స్పష్టంగా కనిపించే ఆయన పదబంధాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం కాలక్రమేణా గేయసాహిత్యానికి సజీవ ముద్రగా మారాయి. 1968లో "స్రవంతి", "కృష్ణా పత్రిక"లలో పద్యాలు, గేయాలు ప్రచురితమవడం ద్వారా ఆయన రచనా జీవితం మొదలైంది. 'కవికల్యాణం', 'గడ్డిపువ్వు', 'గాంధీ', 'మూడుపూలు ఆరు కాయలు', 'సంక్రాంతి లక్ష్మి ', 'స్వదేశీయం', 'వివేకానంద విజ యం', 'ఆమ్రపాలి', 'బతుకమ్మ', 'జయజయహే తెలంగాణ', 'రమణీయ రామప్ప' వంటి అనేక సంగీత నృత్యరూపకాలు వ్రాసిన ఆయన, జాతీయ, ప్రాంతీయ నేపథ్యాలను భావప్రధానంగా మలచగల గుణాన్ని కలిగి ఉన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రసారమైన ఆయన లలిత గీతాలు సామాన్య శ్రోతల నుండి సాహిత్య ప్రియుల దాకా విశేష ఆదరణ పొం దాయి. "ఎందుకో ఈ కళ్లలో", "వచ్చే సాయంకాలం మౌనమే పలుకేలా", "తల్లి నీ చూపే దేవుడయ్యేను" వంటి పాటలు శ్రోతల మధుర జ్ఞాపకాల్లో నిలిచి పోయాయి. 'చిత్రాలకు గీతాలు రచించిన ఆయన, చలన చిత్ర గేయ సాహిత్యంలో సాహిత్య విలువను నిలబెట్ట గలిగిన అరుదైన రచయితగా గుర్తింపు పొందారు. ఆయన టెలివిజన్ సీరియల్స్ కూడా రూపొందించారు, వాటిలో "భక్త కవి పోతన", "భారతీయ సంస్కృతీ శిఖరాలు" ముఖ్యమైనవి. "గోభాగ్యం" లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో స్పెషల్ జ్యూరీ అవార్డు కూడా అందుకున్నారు. అవగాహనతో కూడిన పద విని యోగం, శ్రావ్యమైన పద బలంతో కూడిన రచనలు ఆయన శైలికి ప్రధా నంగా నిలిచాయి. ఆయన భక్తి గీతాలు ఆలయాల్లో, భజనల్లో ప్రతిరోజూ వినిపించేవే. ఆయన రచనలు కేవలం వినోదం గానీ, ఆధ్యాత్మిక అనుభూతికే పరిమితం కాకుండా, భావ వ్యక్తీకరణకు, తాత్వికతకు ఆవిష్కారంగా నిలిచాయి. సంగీతం, పద సౌందర్యం రెండింటికీ సమాన ప్రాముఖ్యత ఇస్తూ రచించగల శక్తి ఆయనకు ప్రత్యేకత నిచ్చింది. సాహిత్య సేవలకు గుర్తింపుగా ఆయనకు 'నంది అవార్డు', 'తెలుగు యూనివర్శిటీ గౌరవ సత్కారం', సినారె అవార్డు, మల్లాది' స్మారక పురస్కారం, దాశరథి మెమోరియల్ అవార్డు, ఆత్రేయ అవార్డు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం, రవీంద్రభారతి' లో గవర్నర్ సమక్షంలో అక్కినేని నాగేశ్వర రావుచే కవి సత్కారం వంటి అనేక పురస్కారాలు లభించాయి. ఆయనకు "గేయ కిరీటి", "లలితశ్రీ", "కవన ప్రజ్ఞ" వంటి బిరుదులు లభించాయి. నంది అవార్డ్స్ కమిటీ చైర్మ న్‌గా, ఇంటర్నేషనల్ చిల్డ్రెన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యునిగా, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమాల జడ్జిగా కూ డా ఆయన సేవలు అందిం చారు. వెయ్యికి పైగా లలిత గీతాలను రచిం చిన ఆయన, "కరీంనగర్ క్షేత్రాలు" అనే ఆడియో సీడీ ద్వారా భక్తి పరం గా ప్రాంతీయ క్షేత్రాలకు విశిష్టతను చాటారు. "వెలుగచ్చింది" అనే నాట కంలో తెలంగాణ భాష, యాస పట్ల ఆయనకు ఉన్న మక్కువను చాటి చెప్పారు. తెలంగాణ భూమికి సంగీతార్పణంగా "జయజయహే తెలం గాణ" అనే నృత్యరూపకం ద్వారా తన చారిత్రక భావనను ప్రతిబింబించారు. ఆఖరి దశలో అనారోగ్యంతో బాధ పడుతున్న కృష్ణ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబరు 6న మరణించారు. ఆయన మరణం తెలుగు గేయ సాహిత్య ప్రపంచానికి తీరని లోటు. కానీ ఆయన రచనలు, గీతాలు, పదాల సుగంధం పుస్తకాలుగా, ఆల్బములుగా, జ్ఞాపకాలుగా జీవించి ఉంటాయి. వడ్డేపల్లి కృష్ణ ఒక గేయ రచయితగా మాత్రమే కాక, భావ వేధనకు నిలయమైన కవిగా, సమాజ స్పందనలకు ప్రతిరూపమైన సృజన కర్తగా, సంగీతానికి సాహిత్య గంభీరతను నూరిన ప్రకాశమయమైన ప్రతిభావంతుడిగా నిలిచి పోతారు. ఆయన రచనలన్నీ భావితరాలకు శ్రావ్యమైన ఆదర్శంగా నిలవడం ఖాయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల - 9440595494**

ఖాళీ కడుపుతో యాలకులు

# వాడుతున్నారా..?

## ఎలా తిన్నాసరే.. శరీరంలో జరిగేది ఇదే..!



పచ్చి యాలకులను సుగంధ ద్రవ్యాలలో రాణిగా పిలుస్తారు. యాలకుల సువాసన వంటకాలకు మంచి సువాసనను అందిస్తుంది. యాలకులు అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాలలో ఒకటి. కానీ ఆహారం, పానీయాల రుచిని పెంచడమే కాకుండా, ఆయుర్వేదంలో కూడా యాలకులను ఉపయోగిస్తారని మీకు తెలుసా.? యాలకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 2 యాలకులు తింటే లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. యాలకులు పరగడుపున తీసుకుంటే జీర్ణక్రియ మెరుగ్గా ఉం టుంది. ఇదీ కడుపులో గ్యాస్ అజీర్తిని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు కూడా మంచి రెమిడీ. యాలకులు నోటి దుర్వాసనను కూడా పోగొడతాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు గుండెను కాపాడతాయి. దీంతో నోట్లు ఉన్న చెడు బ్యాక్టీరియాను కూడా చంపేస్తుంది. యాలకులు రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. గోరువెచ్చని నీటిలో యాలకుల పొడి వేసి పరగడుపున తాగాలి. ఏలకుల నీరు కడుపుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం, చికాకు వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో యాలకుల నీరు తాగడం వల్ల కడుపు శుభ్రంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని హానికరమైన మూలకాల నుండి విముక్తి చేస్తుంది. జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. యాలకుల నీరు కడుపులో వాపును కూడా తగ్గిస్తుంది. కడుపు తేలికగా, సౌకర్యవం తంగా ఉంటుంది. నిపుణుల అభిప్రా యం ప్రకారం, ఉదయం ఖాళీ కడుపుతో యాలకుల నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కేలరీలను బర్న్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడు తుంది. యాలకుల నీటిని తాగడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోయి శరీరం శుభ్రంగా, తాజాగా అనిపిస్తుంది. ఏలకుల నీరు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. యాలకులలో పొటాషియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

## ప్రతిరోజూ నాలుగు

# వేప ఆకుల్ని తింటే..



వేప చెట్టులోని ప్రతిభాగం ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే పూర్వ కాలం నుండి ఆయుర్వేదంలో వేప ఆకులను వివిధ చికిత్సలో భాగంగా ఉపయోగిస్తుంటారు. వే ఆకులు, కాండం, వేర్లు అన్ని కూడా ఆరోగ్యానికి, అందానికి పుష్కలమైన మేలు చేస్తాయి. ప్రతి రోజూ నాలుగు వేప ఆకుల్ని తినే వారిలో శరీరంలో ఉన్న అనేక రోగాల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

వేప ఆకు రుచిలో చేదుగా ఉంటుంది. కానీ ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుంది. వేప ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. దీని వినియోగం అనేక రకాల వ్యాధులను నివారిస్తుంది. చైత్ర మాసం అంతటా తాజా వేప ఆకులను తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తం శుభ్రపడుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శరీరం సామర్థ్యం పెరుగుతుంది. ఇందులో అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, వేప ఆకులను సరైన మొత్తంలో తినాలని తెలుసుకోవడం కూడా ముఖ్యం. చైత్ర మాసంలో కృష్ణ పక్షం, శుక్ల పక్షం ఉంటాయి. శుక్ల పక్షంలో వేప ఆకుల వినియోగం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. శుక్ల పక్షంలో చంద్రుని కాంతి పెరుగుతుంది. అందువల్ల శుక్ల పక్షంలో ప్రతిరోజూ నాలుగు తాజా ఎర్రటి వేప ఆకులను నమిలి తినాలి. పూర్తిగా ఆకుపచ్చ వేప ఆకుల కంటే తాజా ఎర్రటి వేప ఆకులు చాలా రెట్లు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు తినడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే, వేప ఆకులు తినడం వల్ల శరీరంలోని పిత్త సంబంధిత రుగ్మతలన్నీ పూర్తిగా తొలగిపోతాయి. చైత్ర శుక్ల పక్షంలో ప్రతిరోజూ నాలుగు వేప ఆకులు తినడం వల్ల అన్ని రకాల చర్మ సంబంధిత సమస్యలలో గొప్ప ఉపశమనం లభిస్తుంది. దీనితో పాటు, మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి కూడా నియంత్రించబడుతుంది. వేప ఆకులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పైల్స్ వంటి వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. బెల్లీ ఫ్యాట్ సమస్యల్ని వేప ఆకుల్లోని గుణాలు దూరం చేస్తాయి. ప్రెగ్నెంట్ మహిళలకు ఒక నేచురల్ శక్తిని ఇవ్వడంలో వేప ఎంతగానే ఉపయోగ పడుతుంది. ఒత్తిడి, మానసిక కుంగు బాటు సమస్యల్ని వేప ఆకులు పూర్తిగా నయం చేస్తుంది. జుట్టు రాలిపోవడం, తెల్ల జుట్టు సమస్యల్నికూడా వేప దూరంచేస్తుంది. పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి, బ్లీడింగ్ సమస్యల్ని వేపలోని గుణాలు దూరం చేస్తాయి. చుండ్రు సమస్యలు వేప ఆకుల్ని తినేవారిలో శాశ్వతంగా దూరమౌతుంది. అందుకే సీజన్‌తో పనిలేకుండా ప్రతి రోజూ నాలుగు వేప ఆకులు పరగడుపున తింటే ఈ లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

## పగటిపూట కాసేపు

# నిద్రపోవడం వల్ల ..



నేడు చాలా మంది రోజూ పగటి కనీసం 20 నుండి 30 నిమిషాలు నిద్రపోతారు. కానీ దీని వల్ల మీరు పొందే ప్రయోజనాలు ఉన్నాయని చాలా మందికి తెలియకపోవ చ్చు. పగటి పూట కాసేపు నిద్రపోవడం వల్ల ఆరోగ్యంతో పాటు, అందానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 20-30 నిమిషాలు నిద్రపోతే అది మీ శరీరం నుండి అలసటను తొలగి స్తుంది. మానసిక శక్తిని తిరిగి తెస్తుంది. మన ఆరోగ్యానికి ఇది ఒక చిన్న రీఛార్జ్ లాగా పనిచేస్తుంది. దీని కారణంగా మీరు మిగిలిన సమయంలో మరింత చురుకుగా, చేస్తున్న పని మీద దృష్టి కేంద్రీకరించినట్లు భావిస్తారు. పగటిపూట కొద్దిసేపు నిద్రపోవ డం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుప డుతుంది. దీనివల్ల మీ అవయవాలకు ఆక్సిజన్, పోషకాలు సజావుగా సరఫరా అవుతాయి. ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి..**


నిద్ర సమయంలో శరీరం కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. ఇది మీ మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఒత్తిడి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం పగటిపూట ఒక చిన్న నిద్ర తీసుకోవడం వల్ల శరీర కణాలు తమను తాము రిపేర్ చేసుకుంటాయి. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది. ఒక చిన్న నిద్ర తీసుకోవడం వల్ల చర్మంలో రక్త ప్రసరణ మెరుగుపడు తుంది. ఇది మీకు సహజమైన మెరుపును ఇస్తుంది. మీ వయస్సు కంటే చిన్నగా కనిపించడానికి సహాయపడుతుంది. శరీరా నికి రోజువారీ విశ్రాంతి లభించినప్పుడు, వృద్ధాప్య సంకేతాలు నెమ్మదిస్తాయి. మధ్యాహ్నం నిద్ర శరీరం వైద్యం ప్రక్రియను సక్రియం చేస్తుంది. ఇది మీరు ఎక్కువ కాలం యవ్వనంగా, తాజాగా కనిపించడానికి సహాయపడుతుంది.

## మహిళలు ఈ పదార్థాలకు

# దూరంగా ఉండాలి..

## లేకుంటే వ్యాధులకు నిలయం!

వయసు పెరిగే కొద్దీ ఆహారం, జీవనశైలి పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన తర్వాత మహిళలు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వేయించిన, తీపి, ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలతో పాటు కెఫిన్, శీతల పానీయాలను నివారించాలి. ఎందుకంటే అధిక కొవ్వు, కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం హార్మోన్ల మార్పులు, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, రక్తహీనత, థైరాయిడ్ వంటి అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ వయస్సులో సరైన ఆహారం తీసుకోవడం వల్ల మహిళలను వ్యాధుల నుండి రక్షించడమే కాకుండా ఆరోగ్యంతో పాటు శరీరాన్ని శక్తివంతం చేస్తుంది. పోషకాహార నిపుణురాలు రుజుత దివేకర్ ప్రకారం.. 30 సంవత్సరాల వయస్సు తరచుగా జీవితంలో ఒక మలుపుగా పరిగణించవచ్చు. ఈ వయస్సు వచ్చే సమయానికి శరీరంలోని జీవక్రియ, హార్మోన్లు, శక్తి స్థాయిలలో మార్పులు ప్రారంభమవుతాయి. ఈ వయస్సు మహిళలకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఈ సమయంలో పీరియడ్స్‌కు సంబంధించిన అసమానతలు, హార్మోన్ల అసమతుల్యత, ఎముకల బలహీనత, బరువు పెరగడం సాధారణం కావచ్చు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, 30 సంవత్సరాల తర్వాత, మహిళలు తమ ఆహారంలో కొన్ని విషయాలకు దూరంగా ఉండాలి.



ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు:
30 ఏళ్లు పైబడిన మహిళలు ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అనవసరమైన అదనపు చక్కెరలు, జీర్ణం కావడానికి కష్టతరమైన హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇదీ హార్మోన్ల సమస్యలు, ప్రేగు ఆరోగ్యం, ఎముకలు, నాడీ వ్యవస్థకు దారితీస్తుంది. చిప్స్, నూడుల్స్, ఫ్రోజెన్ ఫుడ్, ప్యాక్ చేసిన స్నాక్స్‌లో అధిక మొత్తంలో ప్రిజర్వేటివ్‌లు, ఉప్పు, హానికరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తాయి. ఊబకాయానికి కూడా కారణమవుతాయి.

అధిక కెఫిన్:
30 ఏళ్లు పైబడిన మహిళలు బరువు పెరగకుండా ఉండటానికి అధిక చక్కెర పదార్థాలు కలిగిన కార్బోనేటేడ్ పానీయాలకు దూరంగా ఉండాలి. అదేవిధంగా చక్కెర పాలు, టీ, కాఫీని వీలైనంత వరకు నివారించడం మంచిది. మీరు చక్కెర టీ, కాఫీని కూడా తాగవచ్చు. దీనితో పాటు మీరు హెర్బల్ టీ, పానీయాలను కూడా తాగవచ్చు. కాఫీ, టీలను పరిమితంగా తీసుకోవడం మంచిది. కానీ 30 సంవత్సరాల తర్వాత అధిక కెఫిన్ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది నిద్ర లేమి సమస్యలను కూడా పెంచుతుంది. ఇది ఒత్తిడి, అలసటను పెంచుతుంది. మహిళల్లో కాల్షియం లోపం ఉంటే ఎముక సంబంధిత సమస్యలు మరింత వేగంగా పెరుగుతాయి.

వేయించిన పదార్థాలు:
నూనె, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన వేయించిన ఆహారం రుచికరంగా ఉంటుంది. కానీ 30 ఏళ్ల తర్వాత అది గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయానికి కారణమవుతుంది. ఇలాంటివి పదే పదే తినడం వల్ల ధమనులలో మూసుకుపోతుంది. అలాగే రక్తపోటును కూడా ప్రభావితం చేస్తుంది .

పాప్‌కార్న్:

30 ఏళ్లు పైబడిన మహిళలు అధిక ఉప్పు, వెన్నతో చేసిన పాప్‌కార్న్‌ను తినకూడదు. ఎందుకంటే పాప్‌కార్న్ తయారీలో కృత్రిమ పదార్థాలు ఉపయోగిస్తారు. అందువల్ల ఇది మీ ఆరోగ్యానికి చాలా హానికరం.

మయోన్నైస్:

మయోనైస్‌లో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. దీనివల్ల కీళ్ల నొప్పులు, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలు రావడమే కాకుండా, బరువు పెరగడానికి కూడా దారితీస్తుంది. మయోనైస్ తో తయారు చేసిన స్ప్రెడ్‌లను నివారించండి.

## ఏ కంపెనీ షేర్లు కొంటే లాభం? రెండు కంపెనీల అమ్మకాలు, ఫ్యూచర్ ప్లాన్స్ ఇవే

భారతదేశ ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది. కేవలం FY25లోనే 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (E2W) కూడా దానిలో తమను తాము స్థాపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.ప్రస్తుతం ఈ విభాగం ప్రారంభ దశలో ఉంది. కానీ దాని వేగం విపరీతంగా పెరుగుతోంది. EV రేసులో ముందుకు సాగడానికి OLA, ATHER వంటి ప్రముఖ ఈవీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. మరి ఈ కంపెనీల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆలోచిస్తుంటే.. ఇద్దరిలో ఎవరి వృద్ధి ప్రణాళిక బలంగా ఉంది, ఎవరు మంచి రాబడిని ఇవ్వగలరు అనే విషయాలను తెలుసుకోండి..

ఓఎల్ఏ
ఓలా ఎలక్ట్రిక్ 2017లో ప్రారంభమైంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ సెల్ ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను తయారు చేస్తుంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యం. అందువల్ల కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల కోసం పూర్తి పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. కంపెనీ నిలువు ఏకీకరణ వ్యూహాన్ని అవలంభించింది, అంటే ఇది తయారీ నుండి కస్టమర్ డెలివరీ వరకు ప్రతిదీ నియంత్రిస్తుంది.

కంపెనీ ప్రత్యేకత
ఓలా 4,000 కంటే ఎక్కువ టచ్‌పాయింట్లు, 3,200 కంపెనీ స్టోర్‌లతో డైరెక్ట్-టు-కస్టమర్ మోడల్‌ను అనుసరిస్తోంది. దీని ప్రధాన ఆదాయ వనరు ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాలు, కానీ కంపెనీ MoveOS+ సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌లు (70 శాతం వ్యాప్తి, త్వరలో 80-85 శాతం ఉంటుందని అంచనా), విడిభాగాలు, ఉపకరణాలు, సేవలు, PLI పథకం కింద ప్రభుత్వ ప్రోత్సాహకాల నుండి కూడా సంపాదిస్తోంది.

వృద్ధి ప్రణాళిక
ఈక్విటీ మాస్టర్స్ నివేదిక ప్రకారం.. ఓలా FY26 లో 3.25-3.75 లక్షల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో కొత్త రోడ్‌స్టర్ మోటార్‌సైకిల్ సిరీస్ 15-20 శాతం దోహదపడుతుంది. కంపెనీ స్కూటర్లను దాటి ముందుకు సాగుతోంది, గిగ్, గిగ్ం, Z, త్రీ-వీలర్ ప్లాట్‌ఫామ్‌లపై పనిచేస్తోంది. సర్వీస్ టర్నరౌండ్ సమయాన్ని 1 రోజుకు తీసుకురావడం, ఆటో విభాగంలో సానుకూల EBITDAని సాధించడం లక్ష్యం. కంపెనీ టైర్-2, టైర్-3 నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తోంది.

అథర్ ఎనర్జీ లిమిటెడ్
ఇక ఏథర్ ఎనర్జీ గురించి మాట్లాడుకుంటే.. 2013లో ఈ కంపెనీని స్థాపించారు. ఇది స్మార్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, బ్యాటరీ ప్యాక్‌లు, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఏథర్ గ్రిడ్), సాఫ్ట్‌వేర్‌లను డిజైన్ చేస్తుంది. అభివృద్ధి చేస్తుంది, ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ బ్యాటరీ ప్యాక్‌లు, ఏథర్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌లను స్వయంగా డిజైన్ చేస్తుంది, కానీ తయారీని అవుట్‌సోర్సింగ్ చేయడం ద్వారా మూలధన ఖర్చులను తక్కువగా ఉంచుతుంది.

కంపెనీ బలం
ఏథర్ ఎనర్జీ ఆదాయంలో 90 శాతం ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాల నుండి (ప్రీమియం 450 సిరీస్, కుటుంబ-ఆధారిత రిజ్టా) వస్తుంది, అయితే 10 శాతం అధిక-మార్జిన్ ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌ల నుండి వస్తుంది. ఏప్రిల్ 2024లో ప్రారంభించబడిన రిజ్టా, నెలవారీ అమ్మకాలలో 60 శాతం వాటాను కలిగి ఉంది, దీనితో ఏథర్ జాతీయంగా నాల్గవ స్థానంలో, దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇది సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌లలో ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లు, రియల్-టైమ్ డయాగ్నస్టిక్స్, మొబైల్ ఇంటిగ్రేషన్‌ను అందించే AtherStack సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంది. ఇది మూలధన-సమర్థవంతమైన నమూనాపై పనిచేస్తుంది, ఇది అవుట్‌సోర్సింగ్ కారణంగా ఖర్చులను తగ్గిస్తుంది.

వృద్ధి ప్రణాళిక
ATHER మార్చి 2027 నాటికి ఛత్రపతి శంభాజీనగర్‌లోని దాని తయారీ యూనిట్‌ను సంవత్సరానికి 5 లక్షల యూనిట్లకు (1 మిలియన్‌కు విస్తరించవచ్చు) విస్తరిస్తుంది. ఇది IPO నిధుల నుండి రూ.750 కోట్లను R&Dలో పెట్టుబడి పెడుతుంది, దీనిలో 731 మంది ఉద్యోగులు (కార్మిక శక్తిలో 46 శాతం) పని చేస్తారు.

## భారత్‌లో తొలి టెస్లా కారు డెలివరీ.. కస్టమర్ ఎవరంటే..

నినాదం మార్కెట్

భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను టెస్లా జులైలో ప్రారంభించింది టెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు.




మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజలో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు తెలిపారు

## రైల్వే శాఖ కీలక నిర్ణయం..

# ఇక ఆ సమస్యలకు చెక్..



రైలు ప్రయాణికుల భద్రత, భద్రతా చర్యలను బలోపేతం చేసేందుకు నార్త్ సెంట్రల్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాగ్‌రాజ్, ఝాన్సీ, ఆగ్రా డివిజన్‌ల పరిధిలోని అన్ని ప్యాసింజర్ కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 1,782 కోచ్‌లు, ఇందులో 895 లింకే హాఫ్‌మన్ బుష్, 887 ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ కోచ్‌లు ఉన్నాయి. లక్షలాది మంది ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో ఈ భారీ ప్రాజెక్టును చేపట్టారు.

దశలవారీగా సీసీటీవీల ఏర్పాటు సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను దశలవారీగా అమలు చేయనున్నారు. మొదటి దశలో కొన్ని ముఖ్యమైన రైళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రయాగ్‌రాజ్-డాక్టర్ అంబేద్కర్ నగర్ ఎక్స్‌ప్రెస్, కాళింది ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్‌రాజ్-లాల్‌గఢ్ ఎక్స్‌ప్రెస్, సుబేదార్‌గంజ్-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్, సుబేదార్‌గంజ్-మీరట్ సిటీ సంగం ఎక్స్‌ప్రెస్, సుబేదార్‌గంజ్-శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైళ్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రీమియం రైళ్లు అయిన ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్, శ్రమశక్తి ఎక్స్‌ప్రెస్‌లలో మరింత అధునాతనమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కెమెరాలను అమర్చనున్నారు. ఈ సాంకేతికత అనుమానాస్పద కార్యకలాపాలను త్వరగా గుర్తించి అధికారులను వెంటనే అప్రమత్తం చేస్తుంది. దీంతో అవాంఛనీయ సంఘటనలను నివారించవచ్చు.

ప్రతి కోచ్‌లోనూ నిఘా నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి కోచ్‌లోనూ కెమెరాలను అమర్చనున్నారు. ప్రతి ఏసీ కోచ్‌లో నాలుగు అధిక నాణ్యత గల కెమెరాలను ఏర్పాటు చేస్తారు. జనరల్ కోచ్‌లు, ఎస్-ఎల్ఆర్ కోచ్‌లు, ప్యాంట్రీ కార్లు మొదలైన వాటిలో ఒక్కో దానిలో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఈ కెమెరాలు గంటకు 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వెళ్తున్నప్పుడు కూడా స్పష్టమైన వీడియోలను రికార్డు చేయగలవు. అంతేకాకుండా తక్కువ లైటింగ్‌లో కూడా బాగా పనిచేస్తాయి. కోచ్‌ల ప్రవేశ ద్వారాలు, కారిడార్‌లలో ఈ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. తద్వారా ప్రయాణికుల కదలికలను పూర్తిగా పర్యవేక్షించవచ్చు.

నిరంతర పర్యవేక్షణ ఈ కెమెరాల ఫుటేజ్‌ను రియల్ టైమ్‌లో ఆగ్రా, ఝాన్సీ, ప్రయాగ్‌రాజ్‌లోని ఎన్‌సీఆర్ ప్రధాన కార్యాలయం, డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయాలలో నిరంతరం పర్యవేక్షించనున్నారు. తద్వారా ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించే అవకాశం ఉంటుంది. "ఈ చర్య రైల్వేలు సురక్షిత ప్రయాణం పట్ల ఎంత అంకితభావంతో ఉన్నాయో తెలియజేస్తుంది. ఇది అక్రమ కార్యకలాపాలను నిరోధించడంలో, సత్వర దర్యాప్తులో సహాయపడుతుంది" అని ఎన్‌సీఆర్ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శశికాంత్ త్రిపాఠి తెలిపారు.

భారతీయ రైల్వేలలో పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య, మారుతున్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సీసీటీవీల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రయాణికుల విశ్వాసాన్ని పెంచుతుంది. ఈ చర్య రైల్వేల డిజిటల్ పరివర్తన ప్రణాళికకు అనుగుణంగా ఉందని, ఇది ఆధునిక, సురక్షితమైన రైలు నెట్‌వర్క్‌ను నిర్మించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అధికారులు చెబుతున్నారు.

## గర్భిణీలు మునగ పువ్వు తింటే

# పొందే అద్భుత ప్రయోజనాలు..!

గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలని పెద్దలు, వైద్యులు తరచూ చెబుతూనే ఉంటారు. గర్భధారణ సమయంలో ఆ స్త్రీ ఎక్కువగా తినాలని కోరుకుంటుంది.వాటిలో కొన్ని అనారోగ్యకరమైనవి వైద్యులు నిషేధించారు. ఈ సమయంలో కొంత మంది మునగకాయను తీసుకుంటారు. ఎందుకంటే ఇందులో చాలా మంచి మొత్తంలో ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయని నమ్ముతారు. చాలా మంది మునగకాయను కూరగా లేదా సూప్, సాంబార్ మొదలైన వాటి రూపంలో తీసుకుంటారు. కానీ గర్భిణీ స్త్రీకి మునగకాయ పువ్వులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో మీకు తెలుసా? లేకపోతే, గర్భధారణ సమయంలో మునగకాయ పువ్వులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది: మునగ పువ్వులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, సి వంటి ముఖ్యమైన పోషకాలు మంచి పరిమాణంలో లభిస్తాయి. ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ చాలా ముఖ్యమైనవి.

హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది: మునగ పువ్వులలో మంచి మొత్తంలో ఇనుము ఉంటుంది. ఇది గర్భధారణ సమయంలో రక్తహీనతను నివారించడానికి, హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది: మునగ పువ్వులో కాల్షియం, భాస్వరం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి చాలా సహాయపడతాయి. ఇది గర్భధారణ సమయంలో చాలా ముఖ్యమైనది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. కాబట్టి, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు ఖచ్చితంగా మునగ పువ్వులను తినాలని నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియను



మెరుగుపరుస్తుంది: మునగ పువ్వులో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి, ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

నినాదం

శనివారం, తెలంగాణ
06 సెప్టెంబర్ 2025
ninadam.in

## ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాల్లు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**అల్వాల్, సెప్టెంబర్ 5 (నినాదం):** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం నిమజ్జన ఘాటును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజ్ కుమార్,సాయి వంశీ, మోహన్ కుమార్,నితిన్, ప్రవీణ్ సింగ్,తేజ, వైభవ్, నాయకులు కన్నామైనంపల్లిసంతోష్ ముదిరాజ్,వినోద్ యాదవ్,వెంకటేశ్వర రావు,రఘు యాదవ్, సందీప్ గౌడ్,అమర్,శంబు, సత్యనారాయణ, వైనాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రోత్సవాలు



**అల్వాల్, సెప్టెంబర్ 5 (నినాదం):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేకపూజలు హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. శుక్రవారం ధూమ్ర వర్ణుడు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే వ్యక్తి ఉపాధ్యాయుడు

### సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పిఆర్ సంస్థల ఫౌండర్, చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ శిష్యుల ఎదుగుదలనే గురుదక్షిణగా అతి ముఖ్యమైన గురుదక్షిణగా భావించే ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు అని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి మన దేశ రాష్ట్రపతి కావడానికి ముందు ఆయన ఉపాధ్యాయులుగా పనిచేశారని ఈ సందర్భం గా గుర్తు చేశారు. క్రమశిక్షణ లేని విద్యార్థులు దేశాభివృద్ధికి తీరని నష్టం అని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి (ప్రతినిధి,సెప్టెంబర్5,(నినాదం):** యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం అలంకృత రిసార్ట్ లో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బోధి స్కూల్ ఆఫ్ యోగ జాతీయస్థాయి అవార్డుల పంపిణీ లో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు చెందిన 200 మంది యోగ ప్రతిభావంతులకు అవార్డులు పంపిణీ చేశారు. మిస్ ఇండియా రష్మిక, ఆధ్యాత్మిక వేత్త గౌరీ రొక్కం, సత్యవాణి, బోధి యోగ స్కూల్ ఫౌండర్ అశోక్, సహోదరుడు ధనుంజయ పాల్గొన్నారు.అనునిత్యం బిజీగా ఉండే జీవితంలో ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం కోసం యోగ ఎంతో అవసరం. విద్యార్థులు, యువత మొదలుకొని ఉద్యోగస్తులు, ఐఎఎస్, ఐపిఎస్ స్థాయి వరకు యోగ కొనసాగిస్తూ ఉన్నతులు అవుతున్నారు. యోగ ప్రాచీన భారత సంస్కృతి, సంప్రదాయంలో ఒక భాగం అని వారు పేర్కొన్నారు. ఐటీవల భారతదేశ ప్రధాని మోదీ యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి చాటారు. అవార్డు గ్రహీతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శిక్షకులు యోగాను మరింత విస్తృతంగా కులమతాలకు, ప్రాంతాలకు, అతీతంగా ప్రచారం చేసే మానవాళికి మేలు చేయాలని మహేందర్ రెడ్డి మాట్లాడారు.

## విఘ్నేశ్వరుడికి 56 రకాల మహా నైవేద్యాలు

**అల్వాల్, సెప్టెంబర్ 5 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిసాయిబాబా నగర్ లో గణపతి నవరాత్రి ఆఖరి రోజు ఉత్సవాలలో భాగంగా కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో 56 రకాలు మహా నైవేద్యం సమర్పించడం జరిగినది ఇట్టి పూజలో దాదాపు 40 నుండి 50 మందివరకు చిన్నపిల్లలతో మహా గణపతి పూజ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడుకె శాలివాహన్, ప్రధాన కార్యదర్శి వరుణ్, కమిటీ సభ్యులుఏం వరుణ్ కుమార్, బి.సత్యనారాయణ, సుభాష్ రావు, ప్రనితా రెడ్డి, పి పద్మాజా రెడ్డ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్ సుదర్శన్ రావు,పి రవీందర్ రెడ్డి, జి.అమరేందర్ రావు, జె.మాధురి రెడ్డి పాల్గొన్నారు.



# విజ్ఞానాన్ని వెలికితీయడమే ఉపాధ్యాయుల పని

### జెఎంసి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 5 (నినాదం) :** విజ్ఞానం అనే ఖనిని వెలికి తీయడమే ఉపాధ్యాయుల పని అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించే వారే ఉపాధ్యాయులురెడ్డిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పునఃస్కరించుకొని జవహర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మన వికాసానికి నిచ్చెన వేసిన అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకులు ఉపాధ్యాయులు అని ఆయన తెలిపారు. కనిపించిన తల్లిదండ్రుల రుణమైనా తీర్చుకోవచ్చు కానీ విద్యాబుద్ధులు నేర్పిన గురువుల రుణం మాత్రం ఏం చేసినా తీర్చుకోలేమని అన్నారు. ఎందుకంటే గురువు అంత గొప్పవాడు కాబట్టి "గు" అనే అక్షరం చీకటిని సూచిస్తుందని" రు" అనే అక్షరం వెలుగును సూచిస్తుందని అన్నారు. అంటే విద్యార్థుల్లో ఉండే చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి వెలుగు అనే జ్ఞానాన్ని ప్రసాదించే వారే గురువు అని తెలిపారు. బుడిబుడి నడకలతో పాలబుగ్గల చిన్నారులుగా అమ్మ ప్రేమకు కొద్దిగా దూరం అవుతూ బడిబాట పట్టి అక్షరాలు దిద్దేందుకు మీ వద్దకు బడికి వచ్చిన మమ్మల్ని విద్యావేత్తలుగా పలు రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దిన అక్షర దేవుళ్ళు మీరు అని కన్న తల్లిదండ్రుల ప్రేమను పంచుతూ ఆటపాటల ద్వారా విద్యాబుద్ధులు నేర్పిన అమ్మలాంటి మా టీచర్ అమ్మల రుణం ఎన్నటికీ తీర్చుకోలేమని తెలిపారు. గుండెల నిండా మా సరస్వతి తల్లులపై అభిమానం రుణపడి ఉన్న జీవితాలతో మా జవహర్ నగర్ అక్షర దేవుళ్ళకు నమస్సుమాంజలు అని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అజమ్ మొద్దీన్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలను ఎప్పుడు రెడ్డి శెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లినా వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేవాడని ఆయన తెలిపారు. ఎప్పుడు మా వెన్నంటే ఉండి విద్యార్థుల చదువు కోసం ఎలాంటి సహాయమడిగిన కాదనకుండా సహాయం చేసే మంచి మనసున్న మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు మా ఉపాధ్యాయుల తరపున విద్యార్థుల తరపున వారి తల్లిదండ్రుల తరపున కూడా ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి శెట్టి మహేష్, ఎండి నహీం, గడ్డమీది విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్

### నీలం మధు ముదిరాజ్

### చిట్కుల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**జిన్నారం/పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (నినాదం):** ఎదుటి వారికి విద్య అందించడం ద్వారా తమ విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని నమ్మి నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా విద్యను బోధించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లితో పాటు సావిత్రి బాయి పూలే, జ్యోతి బాపులే చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... భావితరాల భవిష్యత్తుకు విద్యనే పునాది అని నమ్మి ఆచరించిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు. ఒక ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థిని ఎంత ఎత్తుకు తీసుకెళ్ళగలరో తెలుసుకుని ఆచరించిన ఆ మహాపురుషుడు జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. నాలుగు దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించి తత్వ శాస్త్రవేత్తగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా భారత రాష్ట్రపతిగా సేవలందించిన ఘనత ఆయన సొంతమన్నారు. మహనీయులు సర్వేపల్లి, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్, బాపునగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 128 డివిజన్ ప్రెసిడెంట్ పండరి, రామిరెడ్డి,131 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య ముదిరాజ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బంటు నరేష్, రాము, మనోహర్, ప్రతాపరెడ్డి, మాణిక్య రెడ్డి, యాదగిరి, మధుసూదన్, నరేందర్ రెడ్డి, సాయి ప్రతాప్, వినయ్, విష్ణు ఆది, రామకృష్ణ, హర్ష, నూతన్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఏసీపీ కిషన్ గౌడ్

### విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే : మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి



**చేవెళ్ల,సెప్టెంబర్ 05 (నినాదం):** విద్యార్థులకు నైతిక విలువలు నేర్పి భవిష్యత్తులో అత్యున్నతంగా తీర్చిదిద్దడంలో గురువులదే ముఖ్య పాత్ర అని ఏసిపి కిషన్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు నోట్‌బుక్స్, పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ కిషన్ గౌడ్ హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఉపాధ్యాయుల పాత్రపై ప్రసంగించారు. తల్లిదండ్రుల వెంటనే గురువుల స్థానమే అత్యంత ముఖ్యమని, వారు జ్ఞానం మాత్రమే కాక విలువలను కూడా నేర్పిస్తారని ఆయనపేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని సర్వేపల్లి రాధాకృష్ణన్ సందేశాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలు మంచినీటి కొరత, ఆట స్థలం లేమి వంటి అంశాలను పరిష్కరించే చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. అలాగే త్వరలోనే చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో కాణిపాకం శోభ

### భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న వినాయక మండపం

### కనులపండువగా కాణిపాకం గణపతి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్5( నినాదం):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా జరుగుతున్నాయి. న్యూ కుందానపల్లి ఆరవ వార్డ్‌లోని సాయిరత్న ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన కాణిపాకం వరసిద్ధి వినాయకుడి మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలోని గణ నాథుడిని కనులారా దర్శించుకున్న అనుభూతిని కలిగించేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దడం ఇక్కడి ప్రత్యేకత శిల్పి కె. రాంప్రసాద్ అద్భుత సృష్టికి, దాత ఆర్. మాధవరావు సహకారం తోడవడంతో, జీవకళ ఉట్టిపడే కాణిపాకం గణనాథుడి ప్రతిమ ఇక్కడ కొలువుదీరింది. ఈ విగ్రహం కాలనీ వాసులకే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు నయనానందాన్ని కలిగిస్తోంది. సాయి రత్న ఎన్‌క్లేవ్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజున కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు, పాల్గొని సామూహికంగా గణపతి వ్రతాన్ని ఆచరించారు. అర్చకులు శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నాటి నుంచి ప్రతిరోజూ నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, సామాజిక చైతన్యానికి, సాంస్కృతిక వికాసానికి వేదికగా నిలుస్తున్నాయి. చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు చిత్రలేఖనం, శ్లోకపఠనం, క్విజ్ వంటి పోటీలను నిర్వహించారు. మహిళలు హారతులు, భజనలతో భక్తిభావాన్ని పెంపొందించగా, రాత్రివేళల్లో భక్తి సంగీత కచేరీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ వాతావరణానికి మరింత శోభను చేకూర్చాయి. సాయి రత్న ఎన్‌క్లేవ్ వాసులంతా ఒకే కుటుంబంలా కలిసికట్టుగా నవరాత్రులు జరుపుకోవడం అదృష్టంగా బావిస్తున్నారు. ఈ ఉత్సవాల ద్వార సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందించడమే ప్రధాన లక్ష్యం మన్నారు. ఉత్సవాల ముగింపు రోజైన చివరి రోజున మహాపూజ, అన్నదానం కార్యక్రమాలను భారీఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, అనంతరం శోభాయాత్రతో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతామని నిర్వాహకులు తెలిపారు. సాయిరత్న ఎన్‌క్లేవ్‌లోని ఈ కాణిపాకం గణనాథుడి మండపం దమ్మాయిగూడ ప్రాంతంలోనే ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, భక్తి, ఐక్యత, సాంస్కృతిక సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం స్ఫూర్తిదాయకం

### టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి

### టివిఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్లోని టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఎస్ఆర్ నాయక్ నగర్ నిత్యాసంస్థలలో టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్, కరెస్పాండెంట్ టి అరుణ కుమారి పాల్గొని ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వము నిర్వహించే వేడుకలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ప్రత్యేకత ఉన్నదని పేర్కొన్నారు. నేటి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో లో భాగంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ 137 సంవత్సరాలు గడిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఒక సామాన్య ఉపాధ్యాయుడు తన సామర్థ్యంతో ఒక గొప్ప ఉన్నత శిఖరాన్ని చేరుకున్న సర్వేపల్లి ఉపాధ్యాయ వర్గానికి భావితరానికి చక్కని ఉదాహరణ అని తెలిపారు. భావి భారత పౌరులను దేశ భవిష్యత్తుకు పునాదిగా తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయుడికి అమ్మ, నాన్న తరువాత జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయుడు మాత్రమే అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మానసిక ఒత్తిడికి గురి చేయకుండా నూతన విద్యా బోధన పద్ధతితో విద్యార్థులను ఉన్నత లక్ష్యాలు కలిగిన విద్యావంతులు, చైతన్యవంతులుగా చేసి వారి జీవిత భవితవ్యానికి పునాదులు వేసే బాధ్యత గురువులదేనని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క టీచర్ ఒక మార్గదర్శకం కావాలని కోరారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో పనిచేస్తున్న ప్రతి టీచర్ ఉన్నతమైన, ఉత్తమమైన విద్యాబోధనలను అందించాలని సూచిస్తూ యావత్ ఉపాధ్యాయులకు నేటి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ విద్యాసంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ క్రీడలు, పాటల పోటీలు నిర్వహించి ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## లంబాడి రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం):** అచ్చంపేట డివిజన్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్ మాట్లాడుతూ, లంబాడి రిజర్వేషన్ విషయంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తమ స్పష్టమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరే కోయ, గోండు, లంబాడి తెగల మధ్య ఉద్రిక్త వాతావరణానికి కారణమని ఆయన ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన రాజకీయ పార్టీలు ప్రయోజనాల కోసం తెగల మధ్య ఘర్షణలు రగదీశ్తున్నాయి అని ధర్మానాయక్ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తాము అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోకపోతే, గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పాలకవర్గాలు సృష్టించే కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, గిరిజన తెగలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శంకర్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి జర్పుల శివనాయక్, ఆర్‌కె నాయక్, హరీష్ నాయక్, వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



**నాచారం, సెప్టెంబర్ 5 (నినాదం) :** వినాయక చవితి సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొమ్మగాళ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నాచారం అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంకి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌడెల్లి రామకృష్ణ, గౌడెల్లి శ్రీనివాస్, ఏర్పుల నర్సింగ్ రావు, ఏర్పుల నాగరాజు, రవి, విశాల్, అరుణ్, సాయి, మరియు బిజెపి నాయకులు అనిత పద్మారెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష , కాటేపల్లి రవీందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, వెంకట్ నాయక్, సాయి గౌడ్, దయానంద్ గౌడ్, నవీన్ గౌడ్, అమర్నాథ్, బాలకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపతికి ప్రత్యేకపూజలు



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని స్వామినీ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు సినిమా హీరో భరత్ చౌదరి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ హీరో మాట్లాడుతూ యువ నాయకులు మహేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ఈ ఊరికి రావడం జరిగిందని.. ఊరు చాలా అందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య నరేష్ గౌడ్ వెంకీ నవీన్ రెడ్డి అర్జున్ బన్నీ గౌడు వంశీ చిన్న ఉదయ్ పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ



**వికారాబాద్, సెప్టెంబర్ 5(నినాదం):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన్నాన్ని ముస్లింలు మిలాద్ ఉన్ నబీ గా జరుపుకుంటారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ముస్లిం లు ఈ పార్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మూడో నెల రబీ అల్ అవ్వల్‌లో పౌర్ణమి ముందురోజు మహ్మద్ ప్రవక్త జన్మించినట్టు భావిస్తారు. అల్లాహ్ సర్వమానవాళి శ్రేయస్సు, శాంతి నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్తగా మహమ్మద్‌ను ఎన్నుకున్నట్లు అంతిమ దైవ గ్రంథం పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో తెలిపారు. విశ్వ ప్రవక్త మహమ్మద్ కేవలం ముస్లింల కోసమే కాదని.. సర్వ కోటి జీవరాశులకు, ఈ విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని అందులో పేర్కొన్నారు. విశ్వ ప్రవక్త తాను స్వతహాగా ఏదీ తెలియజేయరని, అల్లాహ్ ద్వారా ఏది వినేవారే అదే తెలిపేవారని నమ్ముతారు. అనేక దైవ గ్రంథాల్లో ఈ విషయాన్ని ముందుగానే వివరించారు. అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని, ఈ పర్వదినాన్ని జరుపున్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు గురుబ్రహ్మ అవార్డు



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్ కి ప్రతిష్టాత్మకమైన గురుబ్రహ్మ అవార్డు లభించింది. ఎస్ఆర్ఎస్ నిర్వహించిన ఒలంపియాడ్ టెస్ట్‌లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన గురుబ్రహ్మ అవార్డు మహోత్సవంలో ప్రముఖ సామాజిక కవేత్త డా. జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకర్ మొహరిర్ విద్యా రంగంలో తన కృషి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు పొందిన ప్రిన్సిపాల్ శ్రీకర్ ను పారమిత విద్యాసంస్థల చైర్మెన్ డా.ఈ ప్రసాద్ రావు డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు, వి య యం ప్రసాద్,రష్మిత,టి. యస్సి రమణ, రాకేష్ , హన్మంతరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా వొడితల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం) :** పార్లమెంటు మాజీ సభ్యులు సింగాపురం గ్రామ నివాసి స్వర్గీయ ఒడితల రాజేశ్వరరావు కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు తండ్రి ఒడితల శ్రీనివాస్ రావు 63వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమంలో గల మానసిక దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు ,స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, స్వర్గీయ వొడితల రాజేశ్వరరావు ఆశ్రమానికి ఎంతో చేయూత అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణస్వామి , డాక్టర్ బెల్లాపు బుచ్చిబాబు , మాజీ జెడ్పిటిసి బెదరకోట రవీందర్ , కొత్తపల్లి రాజ కొమురయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లక్కీ డీప్‌లో లడ్డు వేలంపాటలో

## కలశం దక్కించుకున్న భక్తులు



**జమ్మికుంట, సెప్టెంబర్5 (నినాదం) :** ఇల్లంత కుంట మండల కేంద్రంలో గల శ్రీ అన్న పూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను లక్కీ డిప్ ద్వారా కంభంపాటి పరమేశ్వరి శివశంకర్ దంపతులు దక్కించుకున్నారు. తొమ్మిది రోజులపాటు భక్తులు భక్తిశ్ర ద్ధలతో ఇక్కడ ఏర్పాటు చేసిన కలశాన్ని పూజించగా ఆ కలశాన్ని నిర్వాహకులు వేలంపాట నిర్వహిం చగా 6516 రూపాయలకు గౌరీశెట్టి రూపా దేవి రమేష్ దంపతులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సంస్థ అధ్యక్షుడు కాసం నాగేష్ మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆ స్వామివారి కృపలో భక్తులందరూ తరించారని వేలంపాటలో కలశాన్ని దక్కించుకున్న భక్తులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. లక్కీ డీప్ ద్వారా లడ్డును దక్కించుకున్న దంపతులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సంస్థ నిర్వాహకులు కండెం వేణు గుండా కేదారి గుండా శ్రీనివాస్ గుడివాడ వెంకట సతీష్ కొమురవెల్లి శివకుమార్ చందా శ్రీనివాస్ మాడిశెట్టి రాంబాబు కాసం శ్రావణ్ సూర్య సత్యనారా యణ తాటిపల్లి సునీల్ గుండా అన్వేష్ గుండా సునీల్ గోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు చౌక ధరకు నాణ్యమైన డ్రెస్‌లు

**పంకి జోన్ 2, డ్రేసెస్ ప్రారంభించిన**

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి,మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 5 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణం లోని మల్లే చెట్టు చౌరస్తా మేన్ రోడ్డులో పోదిల కుమారస్వామి కుమారుడు శివ ఏర్పాటు చేసిన పంకి జోన్ 2, డ్రేసెస్ ను శుక్రవారం నాడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ప్రారంభించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఉద్యోగం రాలేదని ఉపాధి లేదని నిరాశ చెందకుండా పోదిల శివ స్వయంకృషితో నేటి యువతకు కావాల్సిన దుస్తులు చౌక ధరలకు నాణ్యమైన డ్రేస్ లు అందించడం చాల అభినందనీయమని పొదిల శివతో పాటు స్నేహితులైన బానోత్ చరణ్ ,వేముగంటి శివాజీ,లావుడ్య శ్రీకాంత్,బోడ చోటు,నద్దునూరి రెవంత్ లను గడిపె మల్లేశ్ అభినందించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు వివిధ బ్యాంకుల అధికారులను ఒప్పించి ఎలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయిలో రుణాలు మంజూరు చేయించి యువతి యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఉన్నాతాధికారులు కృషి చేయాలని గడిపె మల్లేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎనగందుల రాజమల్లు, జోన్నగడ్డల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో కొలువుల జాతర

**26 మందికి గ్రామ పాలన అధికారులుగా నియామక పత్రాలు**

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జిపిఓలు**





**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతి యువకుల్లో ఉద్యోగాలు వస్తాయని ఆత్మవిశ్వాసం నెలకొంది. ప్రజా పాలనలో కొలువుల జాతరకు కొదువ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ శాఖకు ఎంత మంది అవసరమో దృష్టిలో పెట్టుకొని ఆ శాఖలో ఉన్న ఖాళీలను నింపుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి కృషి చేస్తున్నాడు. అందులో భాగంగానే గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దుచేసి వారిని వివిధ శాఖలకు కేటాయించడం జరిగింది. వీఆర్వో వ్యవస్థ ఉన్నప్పుడు గ్రామాలలో సమస్యల పరిష్కారం సులభంగా ఉండేది. వీఆర్వో వ్యవస్థ రద్దు అయిన తర్వాత రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందికి పని భారం ఎక్కువగా ఉండటమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలు పరిష్కారం కాకుండా పోతున్నా యి. రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడ్డ తర్వాత అప్పటి వీఆర్వో వ్యవస్థను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించు కొని గతంలో వీఆర్ఏ లు గా పనిచేసిన వారిని తిరిగి గ్రామ పాలన అధికారులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి హైదరాబాదులో వారికి నియామక పత్రాలు అందించారు. జమ్మికుంట మండల కేంద్రంలో అప్పుడు సుమారు 26 మంది వీఆర్ఏలుగా విధులు నిర్వహిస్తున్న వారు గత ప్రభుత్వంలో వారిని వివిధ శాఖలకు కేటాయించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వారందరికీ ప్రజా పాలన అధికా రులుగా నియామక పత్రాలు అందించి తిరిగి రెవిన్యూ శాఖకు కేటాయించడం జరిగింది. దీని ద్వారా రాబోయే రోజుల్లో గ్రామాలలో ప్రతి సమస్యకు అక్కడే పరిష్కారం లభించే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకోనుంది. తమను తమ సొంత శాఖకు సీఎం రేవంత్ రెడ్డి పంపించడం సంతో షంగా ఉందని మాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తామని గ్రామ పాలన అధికారులుగా నియామక పత్రాలు పొందిన ఉద్యోగు లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ దర్గా వద్ద మీలాదున్ నబీ పండుగ వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం) :** మహ్మద్ ప్రవక్త రబీ ఉల్ అవ్వల్ మాసం 12వ తేదీ (క్రీ.శ.571) మక్కాలో జన్మించారు. మీలాద్ అంటే జన్మదినం. నబి అంటే ప్రవక్త. మీలాద్-ఉన్-నబి అంటే ప్రవక్త జన్మదినం. ముస్లీములు సంప్రాదాయబద్ధంగా మిలాదున్ నబిని వేడుకలను బిజిగిర్ షరీఫ్ దర్గా వద్ద శుక్రవారం రోజున జరుపుకున్నారు. ముస్లిం మత గురువు మౌలానా యాసీన్ గారు ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.దర్గా భక్తుడు న్యామతుల్లా నిజమీ దర్గా భక్తులకు మీఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మానవాళిని వక్రమార్గం నుండి సన్మార్గం వైపు నడిపించడానికి అల్లాహ్ ఆయా కాలాలలో ఆయా ప్రాంతాలలో లక్షకు పైగా ప్రవక్తలను అవతరింపచేశాడన్నది ఇమాన్ (విశ్వాసం) గల ప్రతి ముసల్మాన్



విశ్వాసం. కాని ప్రళయాంతం వరకు మానవాళికి సన్మా ర్గం చూపడానికి అల్లాహ్ అనుజ్ఞను శిరసావహించి విధేయులుగా జీవించే మార్గాన్ని భోదించడానికి అల్లాహ్ పంపిన అంతిమ ప్రవక్త మహ్మద్ ప్రవక్త(సల్లల్లాహ్ అలైహివసల్లం). ఇస్లాం బోధనలు ఆచరణీయం, సర్వదా ఆమోదయోగ్యం, మానవాళి మనుగడకు మహోన్నత జీవనవిధానం బోధించిన మహ్మద్ ప్రవక్త(సల్లల్లాహ్ అలైహివసల్లం) జన్మదిన వేడుకలే మిలాదున్ నబి సంబరాలు అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అబ్బాస్,సర్వర్,తాజ్ తదితరులు పాల్గొన్నారు

## బై బై గణేశా..

**ఘనంగా గణేశుని నిమజ్జన కార్యక్రమం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం) :** గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనప్పటినుండి తొమ్మిది రోజుల పాటు భక్తులు భక్తిశ్రద్ధలతో గణపతి పూజ నిర్వహించి శుక్రవారం స్వామివారిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. జమ్మికుంట పట్టణంలో 24 వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవి ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలించారు. 24వ వార్డులో రాజేష్ ఠాకూర్ రాకేష్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని శుక్రవారం పట్టణంలోని నాయిని చెరువులో నిమజ్జనం చేయడానికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు రాజేష్ ఠాకూర్, సాయిని రవి, రాజ్ కుమార్ మోత స్వామి ఇటుకల స్వరూప, రాకేష్ ఠాగూర్, ఠాకూర్ దేవా, కొండ్లే నాగేష్, రవి తిరుపతి సమ్మయ్య పాల్గొన్నారు.

### హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## బేసిక్ కంప్యూటర్ స్కిల్స్

**సర్టిఫికెట్ కోర్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం**






**హుస్నాబాద్ సెప్టెంబర్ 5 (నినాదం) :** హుస్నాబాద్ ప్రభు త్వ డిగ్రీ కళాశాల లో నూతనంగా "కంప్యూటర్ లో బేసిక్స్ పైన సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రస్తుతం చదువుతున్న పూర్తి చేసిన వారు, అలాగే హుస్నాబాద్ పట్టణమునకు చెందిన ఆసక్తి గల ఇతర విద్యార్థులు కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు. డిగ్రీ కళాశాలలో కల ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణనిస్తామని తెలిపారు. ఈ కోర్సు లో చేరడా నికి కేవలం 300 రూపాయలు ఫీజు చెల్లించి, రెండు నెలలు పాటు శిక్షణ పొందవచ్చని తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్ అందజేస్తామని తెలియజేశారు. ఆసక్తి కలవారు ఆఖరుతేది సెప్టెంబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగప డుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. వివరాలకు కోర్సు కన్వీనర్ డాక్టర్ వడ్లాల చంద్రమౌళి 8897402310 ఫోన్ చేసి కానీ, కాలేజీకి వచ్చి స్వయంగా కానీ సంప్రదించాలని సూచించారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వినాయకుని నిమజ్జన ఉత్సవ సంబురాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** తొమ్మిది రోజులపాటు శ్రీ విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలను అందించడం స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను వేదబ్రహ్మణుల సమక్షంలో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, స్వామివారి పూజలు ఎన్నో లాభాలు కల్పిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి వివిధ గణపతి మండపాల్లో నిర్వహించినటువంటి నిమజ్జన మహోత్సవ పూజ కార్యక్రమానికి ప్రధాన కర్తగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆ గణనాధుని కొల్చడం ద్వారా మన జీవితంలో ఎదురైనటువంటి సమస్యలతో పాటు విజయానికి అడ్డుగా ఉన్నటువంటి అడ్డంకులను చాలా సులభంగా తొలగించవచ్చని చెప్పారు. గణనాథుని తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూజలతో స్వామివారిని వైభవంగా పూజించడం జరిగినది అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ గణపతి వలె తల్లిదండ్రుల పట్ల విధేయతతో ఉండాలని గురువుల పట్ల మర్యాదగా వివరించాలని ఈ రెండు పనులు చేసిన వారికి విజయం తప్పనిసరిగా వరుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని గుర్తు చేస్తూ విద్యార్థులు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను విధిగా నిలబెట్టుకోవాలని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి సమాజానికి గొప్ప సూచికగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల కాలంలో స్వామివారి మండపంలో లింగార్చన గణపతి హోమం కార్యక్రమాలు చాలా వైభవంగా జరిగాయని అన్నారు.నిమజ్జన మహోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా, జై జై గణేష బై బై గణేశా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల సంబంధిత ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడికి పూజలు నిర్వహించిన మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** కరీంనగర్ లోని 33, 53 డివిజన్ లలో మాజీ మేయర్- బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు పలు గణేష్ మండపాలను సందర్శించారు. వినాయకులకు చివరి పూజలు చేసి విగ్రహాలను కదిలించి నిమజ్జనానికి తరలించారు. స్వామీవారికి ప్రత్యేక పూజలు చేసి తొమ్మిది రోజులు పూజలందుకున్న కలశాలను స్వీకరించారు. మొదటగా 33వ డివిజన్ భగత్ నగర్ లో క్యాంపు కార్యాలయం వద్ద భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి పూజలు చేసి హుండీ వేలంలో పాల్గొన్నారు. మరోవైపు చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి చివరిగా ప్రత్యేక పూజలు చేసి స్వామీ వారిని కదిలించి నిమజ్జనంకు తరలించారు. అర్చకులు వై.సునీల్ రావుకు ఆశీర్వచనం అందించారు. భగత్ నగర్ అయ్యప్పటెంపుల్ సమీపంలో ఆదర్శయూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని, 53వ డివిజన్ కాశ్మీర్ గడ్డ పరిదిలోని మైసమ్మ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని కదిలించారు. ఇందులో మండపాల నిర్వాహకులు, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం

**పాతబజార్ నెంబర్ 1 గణనాథుడికి**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి**

**టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనానికి**

**తరలుతున్న గణనాథులు**

**ప్రశాంత వాతావరణంలో గణనాథులను**

**నిమజ్జనం చేయాలని కోరిన కేంద్ర మంత్రి**

**బండి సంజయ్**

**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** కరీంనగర్ లో శుక్రవారం రోజున సాయంత్రం ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. 1946లో ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు



స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహిం చిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు, చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినా యకుడు శుక్రవారం రోజున కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్మెంట్లలోనూ గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందాం. దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి. పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నాను అన్నారు.

## బోధనలో వినూత్నం.. వరించిన పురస్కారం

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా**

**నల్ల పురుషోత్తం**

**మల్లాపూర్, సెప్టెంబర్ 05 (నినాదం) :** నిబద్ధత, వినూత్న పని విధానం ఉంటే ఏ వృత్తిలో అయినా రాణించవచ్చు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా లో బోధనల వినూత్న విధానం అవలంబించే ఉపాధ్యాయులకు ఏటా పురస్కారాలు అందిస్తారు. అందులో భాగంగా జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబి తాను ప్రకటించింది. జిల్లా ఎస్ ఏ ఇంగ్లీష్ ఉత్తమ ఉపాధ్యా యుడిగా నల్ల పురుషోత్తం ని ఎంపిక చేశారు. ప్రస్తుతం మల్లాపూర్ మండలంలోని రాఘవపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎస్ ఏ ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. పాఠశాల విద్యార్థులకు వినూత్న రీతిలో బోధనను, అందిస్తూ మండలం లో అందరి మన్ననలు పొందుతున్నాడు. ఎస్ఏ ఇంగ్లీషు ఉపాధ్యా యుడు నల్ల పురుషోత్తం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం పట్ల మండల ఉపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు, రాఘవ పేట గ్రామస్తులు ,విద్యార్థులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

**అందరి దేవుడు ఒక్కడే అని నినదించారు**

**మానవులంతా ఒక్కటే అని చాటిచెప్పారు**

**హుస్నాబాద్ సెప్టెంబర్ 5 (నినాదం) :** మనిషి పుట్టుకరీత్యా, వంశం, ఆస్తి దృష్ట్యా గొప్పవాడు కాలేరని దైవభీతి పరాయణ దృష్ట్యానే గొప్పవాడని చెప్పారుబానిసత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు మూఢనమ్మకాలను పారద్రోలారు. తల్లి పాదాల కింద స్వర్గ ముందని చెప్పి మాతృమూర్తి ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటారు కూలీవాని చెమట బిందువులు ఆరకముందేకూలీ చెల్లించాలని కష్ట జీవులకు అండగా నిలిచారు నలభై ఏళ్ల వయస్సులో హిరా గుహలో దైవవాణి పొంది ప్రపంచానికి వెలుగులు పంచారు. ఆయనే ఆ మహనీయుడే ముహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన చేసిన త్యాగాలు అనుపమానమైనవి. బలహీనుల ఆశాజ్యోతిగా మహిళలకు అండగా, గొప్ప సామాజిక సంస్కర్తగా ప్రవక్త ముహమ్మద్ జీవితం ప్రపంచ ముస్లిములకే కాదు మానవకోటికి మార్గదర్శకం. నేడు మానవాళి ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు ముహమ్మద్ ప్రవక్త (సఅసం) ప్రబోధనలు పరిష్కారం చూపిస్తాయి. ఆనాడు మక్కా ప్రజల్లో అలుముకున్న అసమానతలను దేవుని ఏకత్వ నినాదంతో అందరినీ పక్కపక్కనే నిల్చోబెట్టి. ఒక నల్లజాతికి చెందిన నీగ్రో బానిసను కాబా దైవగృహ కాబా గోడలు ఎక్కించి మొట్టమొదటి అజాన్ ఇప్పించి మనుషులంతా సమానమేనని చాటిచెప్పిన ఘనత ముహమ్మద్ (సఅసం)కే దక్కుతుంది. కుటుంబ నిర్వహణ అయినా, పిల్లల పెంపకమైనా, పరిపాలనా వ్యవహారాలైనా, యుద్ధరంగమైనా, సామాజిక వ్యవహారాలైనా, ఆరాధనలైనా అన్నింటిలోనూ సమతూకం పాటించి చూపించారు. సకల రంగాల్లోనూ ప్రవక్త మహనీయులు చూపిన అడుగుజాడలు



మనందరికీ శిరోధార్యాలు. ఆయన జీవితాన్ని చదివితే బోధపడుతుంది. ఉపాధ్యాయుడిగా తమ శిష్యబృందానికి బోధించినా, మంచి భర్తగా, ఉత్తమ వైద్యుడిగా, సంఘ సంస్కర్తగా, ప్రవక్తగా, స్నేహితుడిగా, గొప్ప తండ్రిగా, మంచి వ్యాపారిగా, కాపరిగా ఆయన వ్యవహారశైలి, వ్యక్తిత్వం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారు వనరుల వినియోగమైనా, దానగుణమైనా, దాంపత్య జీవితమైనా, అతిథి మర్యాదలైనా, శుచి శుభ్రత విషయంలోనైనా, బంధుత్వ సంబంధాలైనా, పరిపాలనా వ్యవహారాలైనా అన్నింటిలోనూ ప్రవక్త చూపిన బాట బంగారు బాట. కత్తితో సాధించలేనిది కరుణతో సాధించి చూపారు. 23ఏళ్ల కాలంలో అరబ్బు సామ్రాజ్యంలో ఆదర్శ సమాజాన్ని సుస్థాపించారు.1500 వందల సంవత్సరాల నుంచి నేటి వరకూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిములు ముహమ్మద్ ప్రవక్త (సఅసం)ను హృదయపూర్వకంగా ప్రేమిస్తూనే ఉన్నారు. ప్రపంచంలో ఏ నాయకుడికీ దక్కని గౌరవం ముహమ్మద్ ప్రవక్త మహనీయులకే దక్కిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి కాదేమో. ఏ నాయకుడైనా ఒక రాష్ట్రానికో, దేశానికో, జాతికో పరిమితమవుతాడు. కానీ ప్రవక్త ముహమ్మద్ విశ్వనాయకుడు.ఆయనే ఆదర్శం.. ఆయనే మార్గదర్శి.భార్యతో ఎలా మసలుకోవాలో, దాంపత్యజీవితాన్ని ఎలా గడపాలో ఎలా . పిల్లల్ని క్రమశిక్షణగా ఎలా పెంచాలి? వాళ్లకు సరైన విద్యాబుద్ధులు నేర్పాలంటే ప్రవక్త (సఅసం)ను మినహాయించి ఈ ప్రపంచంలో ఎవ్వరిని ఆదర్శంగా తీసుకున్నా ఒకే ఒక్క రంగంలోనే వారు రాణించారు. కానీ ప్రవక్త (సఅసం) జీవితాన్ని అధ్యయనం చేస్తే జీవితంలోని అన్ని రంగాల్లోనూ మనకు ఆదర్శాలు కనపడతాయి. కుమారుడిగా, భర్తగా, వ్యాపారిగా, పరిపాలకుడిగా, ఉపాధ్యాయుడిగా, బోధకుడిగా, వక్తగా, యజమానిగా, ప్లానర్ గా, నాయకుడిగా ఇలా ఏ బాధ్యతలో ఉన్నవారైనా ప్రవక్త (సఅసం) జీవితంలో మనకు చక్కని మార్గం లభిస్తుంది. ప్రవక్త (సఅసం) జీవితాన్ని ఏ పార్శ్వంలో చదివినా మనకు వెలకట్టలేని ఆచరణాత్మక సందేశం లభిస్తుంది. దైనందిన జీవితంలో ఏ సమస్య ఎదురైనా, ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రవక్త (సఅసం) జీవితాచరణలో చక్కని పరిష్కారం వెతుక్కోవచ్చు.ఆయన మాత్రమే చరిత్రలో ధార్మికంగాను, ప్రాపంచికంగానూ, రెండు విధాలా సఫలుడయిన ఏకైక వ్యక్తి.ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం చరిత్రలో మనకు ఎక్కడా కానరారు. ప్రవక్త (సఅసం) పుట్టిన రోజు( మిలాద్-ఉన్-నబీ )ను పురస్కరించుకొని జామా మసీదులో "ఫాతేహా" నిర్వహించి 600 ల మందికి "దావత్"అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి భాషుమియా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎండి హసన్ , వర్కింగ్ కార్యదర్శి, ఎండి అయూబ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): కార్మికుల సంక్షేమ పథకాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ బీవీఎస్ఆర్ కెవిఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధా న కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రం నేతృత్వంలో అన్ని జిల్లాలలో నిర్వహించిన సభలు సమావేశాలు ర్యాలీలు రాస్తారోకులు వృధా కాలేదని పోరాటాల ఫలితంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కీలకమైన నాలుగు పథకాలను రెండింతలు చేసినట్లు తెలిపారు. ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు సాధారణ మరణ పరిహారం ఒక లక్ష 30 వేల నుండి రెండు లక్షల 30 వేల రూపాయలకు శాశ్వత అంగవైకల్యం పరిహారం 2 లక్షల నుండి 5 లక్షలకు పార్శిక అంగవైకల్యం పరిహారం రెండు లక్షల నుండి 3 లక్షలకు పెంపు చేసిన విషయాన్ని ఆయన వివరించారు. కార్మికులకు శాశ్వత కార్డులు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఒక లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా భూపాలపల్లి రాష్ట్ర నాయకులు కొండపర్తి ఇస్తారు, జయశంకర్ జిల్లా ఇన్చార్జి ఇటుకలు రమేష్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు ఎంజాల రమేష్ కూనారపు కుమార్ కుంచాల సుబ్బారావు బుర్కుల శంకర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# దేశాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్( నినాదం):** దేశాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో పాధ్యాయ దినోత్సవం దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీతలను ఘనంగా సన్మానించారు. అందరం ఆయన మాట్లాడుతూ అమ్మా, నాన్నల తర్వాత స్థానం గురువుకి ఇచ్చారని ,గురువు గొప్ప తనాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి బాగా చాటి చెప్పారని, ఆయన చేసిన సేవలు మరువలేని వని అన్నారు. అంధకారాన్ని తొలగించి అజ్ఞానం స్థానంలో జ్ఞానాన్ని బోధించే గొప్ప వ్యక్తి గురువని అన్నారు. ప్రభుత్వం ముందుందని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలోనే పోటీపడే విధంగా ఒక్కొక్కటి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, మొట్టమొదటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు నల్గొండ లోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. డి ఎస్ సి ద్వారా ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టి విద్యా వ్యవస్థను పటిష్టం చేశామని, పాఠశాలలు, విద్యాసంస్థలలో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయులకు శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహించి మెరుగైన బోధన అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత గురువులపై ఉందని, అలాంటి గురువులు సమాజంలో గొప్పవారని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదని, ప్రభుత్వం విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని ,ప్రత్యేకించి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కార్పొరేట్ తరహాలో సొంత నిధులు వెచ్చించి నిర్మిస్తుండడం పట్ల ఆయన మంత్రిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ ఎస్పీ రమేష్ ,నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, డిఈఓ బిక్షపతి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పందిరి సాగు
# విధానాలను ప్రోత్సహిస్తాం

**ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునీల్‌కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పందిరి సాగు విధానాలను ప్రోత్సహిస్తూ ఉద్యాన శాఖ నుండి సబ్సిడీ, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంటుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునిల్ కుమార్ తెలిపారు. గురువారం టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన బి. మొగిలి అనే రైతు కూరగాయల పందిరిలో బోడ కాకర సాగు చేపట్టాగా పందిరి సాగును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిరి విధానంలో సాగు చేయడం వలన పంటకు ఎండ, వర్షం, గాలి వంటి వాతావరణ మార్పుల ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. కీటకాలు, వ్యాధులు తక్కువగా రావడం వలన పురుగుమందుల ఖర్చు తగ్గుతుందని, సాధారణ సాగుతో పోలిస్తే 25%-%30శాతం అధిక దిగుబడి వస్తుందని, పందిరిలో పండిన బోడ కాకర నాణ్యతతో ఉండి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సన్న చిన్న కారు రైతులు పందిరి కూరగాయల నిర్మాణం చేపడితే, ఒక యూనిట్ (20 గుంటలు)కు రూ. 50,000 వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఒక రైతు గరిష్టంగా 5 యూనిట్ల వరకు ఈ రాయితీ పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ




**నర్సంపేట, సెప్టెంబర్ 5 (నినాదం):** రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఎంసి పిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన స్థానిక వరంగల్ లోని ఓంకార్ భవన్ లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 18 సంవత్సరాల నిండిన భారత పౌరుల ఓటు హక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రమే లిస్టుల్లో ఉంచి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను తొలగించిందని ఆరోపించారు. అడ్డదారిన తమ అధికార ప్రాబల్యాన్ని నియంతృత్వాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ సైతం తమకు అనుకూ లంగా మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారన్నారు. బీహార్లో 65 లక్షల ఓట్ల తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మార్చి వేసే విధంగా చట్ట సవరణలకు పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే రాజ్యాంగంలోని 130 ఆర్టికల్ సవరణకు పూనుకున్నారని, మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తే అంతే స్థాయిలో ఉవ్వెత్తున ఉద్యమాలు లేస్తాయని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని 2014 లో హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మద్దతు ధర చట్టం చేయకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు విదేశీ పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని ఎత్తివేయడం పత్తి రైతులపై పిడుగులు వేసినట్లు అయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు గత పది ఏళ్ల కాలంలో మూడంతలు పెరిగిన శ్రమజీవుల వేతనం మాత్రం పెరగటం లేదన్నారు.కానీ పెట్టుబడుదారుల ఆస్తులు మాత్రం అనేక రెట్టింపులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను 420 హామీలను అమలు చేస్తామని ఆశ కల్పించి కేవలం కొన్ని హామీలను మాత్రమే అరాకొర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ అధికార పబ్బం గడుపుతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రజల సమ స్యలను విస్మరించకుండా, నమన్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని, అధిక వర్షాలతో నష్టపోయిన బాధిత ప్రజానీ కాన్ని తక్షణమే ఆదుకోవాలని రవి డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర నాయకులు వంగల రాగసుధ, కుసుంభ బాబూరావు, నగర కార్యదర్శి మలోతూ సాగర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నర్సంపేట, సెప్టెంబర్ 5(నినాదం):** చెన్నారావుపేట మండలం 16 చింతల్ తండా కు చెందిన మాజీ ఉప సర్పంచ్ గూగుల్ నంద నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 10 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి గౌరవ ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ చేరిన వారు జి నర్స్,బోండాస్వామి,జి.శీను,జి.బద్రు, మాలోత్ కిషన్, మాలోత్ నరసింహ, మాలోత్ విజేందర్,గుగులోతు మణి,గుగ్గులోతు పవన్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ ల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటానని ఎమ్మెల్యే మాదవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్రెడ్డి, మాజీ ఎంపీపీ.కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మంద యాకయ్య గౌడ్,మండల కార్యదర్శి భూక్య మోహన్,మాజీ ఎంపిటిసి రమాబాయి మైబు సింగ్, భూక్య సుక్క నాయక్,ధన్సింగ్,శీను,శంకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు ప్రభాకర్‌కు సన్మానం




**నర్సంపేట, సెప్టెంబర్ 5(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన సమాజసేవకుడు బెజ్జంకి ప్రభాకర్ ను విజడమ్, మదర్స్ ల్యాండ్ పాఠశాలల యాజమాన్యాలు శుక్రవారం ఘనంగా సన్మానం చేసింది. గతంలో కాకతీయ స్కూల్ , చైల్డ్ లైన్, స్వయం కృషి నిర్వాహకులుగా పనిచేయడం, బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేసినందుకు ప్రభాకర్ ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానం చేసినట్లు పాఠశాలల నిర్వాహకులు జావీద్, జహంగీర్, పాశికంటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం) :** మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా జరుపుకునే మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మిలాద్ ఉన్ నబీ ప్రత్యేకతను వివరించారు. మహమ్మద్ ప్రవక్త 1500 వ జయంతిని గొప్పగా జరుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర పుట్టు పంచే వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం) :** ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో బాదం సరోజా దేవి ఫంక్షన్ హాల్ లో పోలిశెట్టి ప్రతాప్ బావ బయని మోహన్ కుమార్తెల పుట్టు చీర, కమాలుద్దీన్పూర్ గ్రామస్తుడు చెన్నయ్య కుమార్తె పుట్టు చీర, కుమారుడి పుట్టు పంచల వేడుకల్లో శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కే. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు సామ్య నాయక్, పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**డీలర్లకు గౌరవ వేతనం అందించాలి**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 05 (నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో మరిపెడ రేషన్ డీలర్లు తెలంగాణ రాష్ట్రం డీలర్ సంక్షేమ సంఘం ఆదేశానుసారం శాంతియుతంగా ఒక్కరోజు షాపులను బంద్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవ వేతనం ఐదువేల రూపాయలు, 300 రూపాయల కమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వచ్చిన కమిషన్ తో కుటుంబాన్ని పోషించడం కష్టతరంగా ఉందని, ఆ కమిషన్ కూడా సరైన సమయంలో రాకపోవడం ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల డీలర్ల అధ్యక్షులు అనంతగిరి వెంకన్న, భద్రయ్య,గౌరవధ్యక్షులు నరసింహారావు,రాము,ఉల్లెపల్లి డీలర్ దాసు,మరిపెడ మండల డీలర్లు అందరూ పాల్గొన్నారు..


# ఘోర రోడ్డు ప్రమాదం : ఇద్దరు మృతి





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ వద్ద శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టాటా ఏస్ వాహనం టూ వీలర్ ని అతివేగంగా ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో చిట్యాల మండలం బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన కొడపాక నర్సయ్య (50), కాల్వల సంజీవ్ (35)లు మృతి చెందారు. ప్రమాద ఘటన స్థలంలో తీవ్రంగా గాయపడి కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాధితులను జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాల్లో విషాదఛాయలు అల్లుకున్నాయి. నరసయ్యకు భార్య ఎల్లమ్మ, కుమారుడు నరేష్, సంజీవ్ కు భార్య సంధ్య, ఇద్దరు కుమార్తెలు, అమ్ములు జానులున్నారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం) :** పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బుచన్న తల్లి అబ్బులమ్మ ఆకస్మికంగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకి మనో ధైర్యాన్ని కల్పించారు. మాజీ మంత్రి వెంట సింగల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ అనంతమ్మ మద్దిలెట్టి, కృపానందం గౌడ్, మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, బాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గట్టు నాయుడు, రాజు, దయానంద గౌడ్, వెంకట్ స్వామి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5(నినాదం)** పెబ్బేరు మండలం సుచి రెస్టారెంట్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి మండలం నాచహల్లి గ్రామానికి చెందిన శివశం కర్, సాయి అక్కడికక్కడే మృతిచెం దారు. ఎనిమిది మందికి గాయాలయ్యాయి. శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన సం దర్భంగా నాచహల్లి గ్రామ యువకులు వినాయకుడిని బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేసి వస్తున్న సందర్భం లో పెబ్బేరు మండలం సుచిదాబ వద్ద వేగంగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొన డంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడ మృతి చెందగా మరో ఎనిమిది మంది గాయపడ్డారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, నియోజకవర్గ సమన్వ యకర్త లక్కాకుల సతీష్, ప్రముఖ వైద్యు డు పగిడాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, రాములు ఉన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి, ఎమ్మెల్సీ




**నర్సంపేట, సెప్టెంబర్ 5(నినాదం):** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా 52 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు , 14 మంది ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేస్తుందని, ఇటీవలే ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులు చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,డీఆర్ఓ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## పత్తిపై దిగుమతి సుంకం తగ్గింపు
# నోటిఫికేషన్ రద్దు చేయాలి

**- టిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుపతి సుం కాన్ని 11శాతం తగ్గిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మద్దతు ధర కంటే తక్కువ ధరకు రైతులు అమ్ముతున్నారని, దిగుమతి సుంకం తగ్గిస్తే మరింత ధర తగ్గి పత్తి రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పీఎం చెప్పిన మాట బూటకమని ఆయన విమర్శించారు. అమెరికా పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి మన దేశ దిగుమతి సుంకం 11శాతం తగ్గించడం వల్ల పత్తి రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చేపలు పాలు కోళ్ల రైతులపై తీవ్ర ప్రభావం పడి నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన వాపోయారు. దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందన్నారు. పత్తి రైతులకు గుడిబండగా మారే విదేశీ పత్తిపై 11శాతం సుంకం ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## బీఆర్ఎస్ మెప్పు కోసమే
# బీజేపీ నాయకుల ఆరాటం



**మహాముత్తారం, సెప్టెంబర్ 05(నినాదం):** బీఆర్ఎస్ నాయకుల మెప్పు కోసమే బీజేపీ నాయకులు ఆరాటపడుతూ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని మండల యూత్ జనరల్ సెక్రటరీ బౌతు రాజేందర్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహామహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి రూపాయి పని చేయని నాయకులు ఈనాడు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని బీజేపీ నాయకులకు సత్తా ఉంటే మండలానికి రెండు పాఠశాలలు తీసుకురావాలని వారు సవాల్ విసిరారు. మండలంలో విద్యాభివృద్ధికి చేసిన అభివృద్ధిని చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు హోట్కర్ రాకేశ్. గావిడి నరేష్, మేడిపల్లి సాంబరాజ్, రుబ్బిన్ రాజబాబు, దుర్గం రమేష్ ,రామచందర్, గోగు. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జై బోలో గణేష్ మహరాజ్‌కి జై

**శోభాయమానంగా గణేష్ యాత్ర**



**మహాదేవపూర్, సెప్టెంబర్ 5,(నినాదం):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో మహాగణేష్ మండపాలల్లో కొలువుదీరిన మహా గణపతులకు ఈ పది రోజులు నియమ నిష్టలతో అభిషేకాలు, ఏక్కాము, భజనలు, కుంకుమ పూజలు, దిపోత్సవాలు.ప్రత్యేక పూజలు అందుకున్నారు. నిత్యం మహా అన్నదానం, నిర్వహించారు. శుక్రవారం ఆర్య వైశ్య సంఘం, దుబ్బగూడెం విజేత యూత్ క్లబ్, చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహా గణపతి, తస్సార్ కాలనీ లోని శ్రీ సిద్దేశ్వరం ఆలయం లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆయా మండపాల్లో గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమర్జనానికి ఏర్పాటు చేసిన రథముల ద్వారా జై బోలో గణేష్ మహారాజ్ కీ జై.. అంటూ భక్తులు భజనలు నృత్యాలు చేసుకొంటూ శోభాయమానంగా గణేష్ నిమర్జన యాత్ర కొనసాగించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని గోదావరి నది వద్దకు చేరుకొని గణనాధలకు పూజలు చేసిన అనంతరం నిమజ్జనం చేశారు.గణేష్ నిమర్జనం సందర్భంగా అంతర్ రాష్ట్ర వంతెన, పుష్కర ఘాట్ వద్ద వివిధ ప్రాంతాల నుండిగణేష్ నిమర్జనాలకు తరలి రానున్న నేపథ్యంలో ఏలాంటి సంఘటనలు జరుగకుండా కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఆధ్వర్యంలో సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవన్ కుమార్, తమాషా రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు



**నల్లబెల్లి సెప్టెంబర్ 5(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో అన్ని గ్రామాలలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. స్థానిక కమిటీల సభ్యులతో సమావేశమై ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. అధిక భక్తులు, ఊరేగింపులు పాల్గొనే అవకాశం ఉన్నందున అపశ్రుతులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు.

# సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం






మిర్యాలగూడ సెప్టెంబర్5 (నినాదం): సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉన్నదని సామాజికవేత్త డాక్టర్ రాజు,బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ లు అన్నారు.శుక్రవారం స్థానిక బీసీ భవన్ ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డు అధ్యాపకులను,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు.సన్మాన గ్రహీతలు కేవలం విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా సామాజిక చైతన్యానికి ఉపయోగపడని అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు.రాజ్యాంగ రోజులతో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య వంతులను చేయాలని కోరారు.అనంతరం మాజీ డైట్ అధ్యాపకులు సైదులు,ఉపాధ్యాయులు చంద్రయ్య, చంద్, అంజయ్యలను సన్మానించారు.కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరోజు జయరాజు, చేగొండి మురళి యాదవ్,గోపి నాయక్,నీలరాజు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కోటా సైదులు,బాసనిగిరి, నాగభూషణం, దుర్గయ్య, సుధాకర్, మహేష్గౌడ్, ఎల్లయ్య, ఎర్రయ్య, మధుసూదన్, నాగరాజు, యాదగిరి, రాజశేఖర్ తదితరులుపాల్గొన్నారు.

**సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేషులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదరించి చూపిన ఆదర్శాల నుండి స్ఫూర్తి పొందుతూ ఎంతోమంది ఉపాధ్యాయులు ఆదర్శ వ్యక్తికి పునరంకితమవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ఎన్ఆర్ శాస్త్రి, కోఆర్డినేటర్ శ్రీమతి కవిత, నళిని, రజిత ,మాధవి, సుకేష్, రవి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** ఉపాధ్యాయ దినోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో పెట్రోల్ శీలక తల్లి ఉమాదేవి జ్ఞాపకార్థం పాఠశాలకు అందజేసిన ఆర్థిక సహకారంతో మునగాల నియోజకవర్గం నాంపల్లి మండలం దామెర ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు గుర్తించి వారిని తగిన విధంగా గౌరవించాలని, విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కష్టపడడి చదివి ఎదిగి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు పేరుతీసుకరావాలన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



పెద్దపల్లి రూరల్,సెప్టెంబర్ 05(నినాదం): సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్ కూడలిలో సర్వేపల్లి విగ్రహానికి ఉపాధ్యాయులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి మరియు ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావును ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం సభ్యులు,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి ఒకరు మృతి

**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 05(నినాదం):** పెద్దపల్లి మండలంలోని చీకురాయి గ్రామానికి చెందిన మొండెద్దుల అంజనేయులు గత నెల 29న రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. గత కొద్ది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో స్థానికంగా ప్రైవేట్ వైద్యం చేయించుకున్నాడు.అయితే ఆర్ఎంపీ వైద్యుడు వేసిన ఇంజక్షన్ వికటించి తన భర్త మృతిచెందాడని ఆరోపిస్తూ మృతుని భార్య, కుటుంబ సభ్యులు శుక్రవారం ఆర్ఎంపీ ఇంటి ముందు ఆందోళన చేప ట్టారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడుతున్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భరత్ రెడ్డి




**మంథని సెప్టెంబర్ 5( నినాదం):** రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యునిగా నిలిచిన మంథనీ పట్టణా నికి చెందిన భరత్ రెడ్డిని ఎడ్యుకే షనల్ డిపార్ట్మెంట్ కమిషనర్ శ్రీ దేవసేన శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో అవార్డు ప్రశం సా పత్రాన్ని అందజేశారు. మంథని బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ గా పనిచేస్తున్న భరత్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల పాఠశాల సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, భరత్ రెడ్డిని విద్యార్థిని, విద్యార్థులు, మంథని ప్రజానికం హర్షం వ్యక్తం చేశారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

### -టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు



**మంథని సెప్టెంబర్ 5 (నినాదం):** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని అనేకులకు ఉపాధి కల్పించాలని ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు అన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణంలో నూతనంగా ఆదిత్య హాస్పిటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని, ఆసుపత్రి మేనేజ్మెంట్, వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి యాజమాన్యానికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను బాబు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవ కన్నా.. మిన్న ఏది లేదని చాటిన మదర్ థెరిస్సా



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్5( నినాదం):** మానవ సేవ కన్నా.. మిన్న ఏది లేదని చాటిన మహోన్నత మహిళామణి మదర్ థెరిస్సా అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్ లో మదర్ థెరిస్సా చిత్ర పటానికి మంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేదలకు, నిస్సహాయులకు సేవలు అందించారని కొనియాడారు. సేవలకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకున్నారని తెలిపారు. మానవతా సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 5న అంతర్జాతీయ దాతృత్వ(చారిటీ) దినోత్సవంగా పాటిస్తామ గుర్తు చేశారు. వెంట నివాళులు అర్పించిన వారిలో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు,అధికారులు ఉన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో మండపాలు దర్శించే భాగ్యం కలిగింది



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 05(నినాదం):** గణనాథుని ఆశీస్సులతో మండలంలోని గణేష్ మండపాలను దర్శించుకోవడం గర్వంగా ఉందని మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల ను పురస్కరించుకొని శుక్రవారం సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి,గాం ధీనగర్, బొంతకుంట పల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయకమండపాలను ఆయన సందర్శిం చారు. గణేష్ మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమి టీ సభ్యులు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ప్రముఖులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడి దీవెనలు పొందారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉ త్సవాలలో భాగంగా తొలి పూజ నుంచి వినాయక నిమజ్జనం వరకు స్వామి వారి కృపతో సుల్తానాబాద్ మండల పరిధిలోని 27 గ్రామాలలో కొలువై న వినాయక మండపాలను దర్శించే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు. గణనా థుడి దీవె నలు మండల ప్రజలందరి పైన ఉండా లని మనస్ఫూర్తిగా కోరానన్నాడు. భక్తి, శ్రద్ధలతో ఆ గణనాథుడి కి వీడ్కోలు చెప్పాలని ఆయన చెప్పా రు.ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు జూ పల్లి తిరుమల్ రావు,మాజీ సర్పంచ్ లు రాజేశ్వర్ రావు, తిరుపతి, కవ్వంపల్లి తిరుపతి,వెలుమ సం ఘం డైరెక్టర్ మాధవ రావు, శ్రీధర్ రావు, డీసీఎం ఎస్ మాజీ డైరెక్టర్ జానీ, చక్రధర్,మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మ హిళా భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**మంథని టౌన్ సెప్టెంబర్ 05 (నినాదం):** మంథని పట్టణం లోని పెంజేరుకట్ట హను మాన్ దేవాలయంలో ఉపాధ్యాయుల దినో త్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉపాధ్యాయులను రిటైర్డ్ ఇంజనీర్, సామాజిక కార్యకర్త దహగం లింగన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న చిలప్పగారి సునీల్, రామడుగు శ్యామల, దహగం లక్ష్మి, పనకంటి శ్రీకాంత్ లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడకంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, దేశ ప్రగతిలో విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు దిశా మార్గదర్శకత్వం ప్రబోధిస్తారన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం మన సంప్రదాయమని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు అవధాని మోహన్ శర్మ, సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శశి భూషణ్ కాచే, లోకే మనోహర్, లోకి రమాకాంత్, దహగం శ్రీపాద్, చిలప్పగారి గణేష్, కొంతం మోహన్, పాల్గొన్నారు.

## వైభవంగా గణనాథుడి నిమజ్జన వేడుకలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 05 (నినాదం):** వినాయక నవరాత్రి ఉత్సవాల లో భాగంగా భక్తులతో ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన వేడుకలను శుక్రవారం మంథని పట్టణంలోని రాజీవ్ నగర్ లో వైభవంగా చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన హంసవాహనంలో ఆది దేవుడి విగ్రహాన్ని ఉంచి శోభాయాత్ర చేపట్టారు. ఆట పాటలు ,కోలాటాలు ,డిజె సౌండ్ల మధ్య గణనాథుడు కి ఘనంగా వీడ్కోలు పలికారు. చిన్నారుల కేరింతలు, మహిళల ఆట పాటలు కోలాటాలతో ఊరేగింపుగా గణనాథుడి శోభయాత్ర నిర్వహించి పట్టణంలోని తమ్మిచెరువులో గణనాథునికి వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నన్నేగారి రాము, ఎల్లంకి వంశీ, ఎల్లంకి వాసుదేవ్, బోగోజ్ శ్రీనివాస్, మహిళలు , యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమర్జనం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

### -అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్



**కాగజ్ నగర్, నినాదం :** కాగజ్ నగర్ పట్టణంలోని వివిధ గణపతి మండపాలను దర్శించుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుఖ్ దేవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఉన్నత అధికారులకు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ ప్రజలందరూ గణేష్ నిమర్జనం శోభాయాత్రలో శాంతియుతంగా పాల్గొనాలని ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనం చేయాలని పట్టణ ప్రజలను కోరారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జై చందర్ గణేష్ మండలి కమిటీ సభ్యుల కాలనీవాసులు పాల్గొన్నారు

## గురువు లేని విద్య గుడ్డిది... గురువు లేకపోతే అంతా చీకటే

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు

### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం








**సుల్తానాబాద్, సెప్టెంబర్ 05(నినాదం):** గురువు లేని విద్య గుడ్డిదని, గురువు లేకపోతే జగమంత చీకటేనని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు స్పష్టం చేశారు. లయన్స్ క్లబ్ అధ్య క్షుడు జూపల్లి తిరుమల రావు ఆధ్వర్యంలో జాతీయఉపాధ్యాయదినోత్సవంను పురస్కరించుకొని సుల్తానాబాద్ మండలం నర్సాయ పల్లె ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా భూపతి పూర్, యుపిఎస్ ఐతరాజు పల్లి, యుపిఎస్ భూపతిపూర్, జడ్.పి. హెచ్.ఎస్ సుల్తానాబాద్ పాఠశాలల ఉపాధ్యాయులను లైన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి శాలు వాతో ఘనంగా సత్కరించారు. అలాగే రాబోయే బతుకమ్మ పండగను పురస్కరించుకొని కోలాటం కోలాలను కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థినిలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి తండ్రి పాత్రలో గురువు పోషిస్తాడని అన్నారు. జీవితంలో సరైన మార్గం లో నడిపించడానికి గురువుల బోధనఉపయోగపడతాయని, గురువు లేకపోతే అజ్ఞానం అనే చీకటిలో కూరుకు పోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, దీకొండ భూమేష్ కుమార్, తమ్మి నవేని సతీష్, పూసాల సాంబమూర్తి, కన్న రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశుని నిమజ్జనం

### నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 05 (నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ,గుండమ్మ చెరువు వద్ద గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని హాజరైన ఎమ్మెల్యే కు మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది వేద పండితులచే మంత్రోత్సవలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విజయ రమణారావు గణనాథునికి మొదటి పూజ అనంతరం విఘ్నేశ్వ రుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది రోజు లుగా దీప,ధూప, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని నేడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరినీ సుఖసంతోషాలతో పాడి పంటలతో చల్లగా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు. అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సాయంకాలం వేల ఆహ్లాద కరమైన వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలని అలాగే మున్సిపల్ మరియు పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పై మున్సిపల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## స్వామివారి రూపాయల దండను దక్కించుకున్న సలీం పాషా



కార్యక్రమంలో ఆయా వినాయక విగ్రహ మండపాల సభ్యులు పాల్గొన్నారు.

**చింతపల్లి ,సెప్టెంబర్ 5 ( నినాదం):** మండల కేంద్రంలోని వర్తక సంఘం, సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ విగ్రహ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డు వేలంపాటలో భాగంగా స్వామివారి రూపాయల దండలను మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎండి. సలీం పాషా 1 లక్ష రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. స్వామివారి పెద్ద లడ్డును సముద్రాల నగేష్ 2,22, 222 రూపాయలకు వేలంపాటలో దక్కించుకోగా, చిన్న లడ్డును డాక్టర్ మంచన సాయికిరణ్ ఒక లక్ష 27 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో శ్రీ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ మండపం వద్ద శుక్రవారం జరిగిన స్వామివారి లడ్డు వేలంపాటలో స్వామివారి పెద్ద లడ్డును ఆగిరు రవీందర్ రెండు లక్షల 25 వేల రూపాయలకు, చిన్న లడ్డును గునుగుల హరీష్ 71,000 కు, స్వామివారి రూపాయల దండలను 37 వేల రూపాయలకు రేణికుంట్ల వెంకటయ్య, వేలంపట్లో దక్కించుకున్నారు. ఈ

## అవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

### -పెద్దపల్లి ఆవోపా జిల్లా సెక్రెటరీ పల్లా సురేష్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 05(నినాదం):** పెద్దపల్లి ఆవోపా జిల్లా సెక్రెటరీ పల్లా సురేష్ ఆధ్వ ర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తన ని వాసంలో ఉపాధ్యాయు లను ఘనంగాసన్మానించా రు.ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించు కొ ని శుక్రవారం గట్టు విద్య కిరణ్ కుమార్ దంపతు లు, మాడిశెట్టి ఆశాలత శ్రీనివాస్ దంపతులతో పా టు సముద్రాల ప్రవీణ్ కుమార్ లను ఘనంగా స న్మానించారు.ఈ కార్యక్రమంలో ఆవోప పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు కొమురవెల్లి కాశీపతి , రా ష్ట్ర నాయకులు అల్లెంకి లింగమూర్తి , అవోపా సెక్ర టరీ రామిడి రవీందర్ , క్యాషియర్ కొముర వెల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొము ర వెల్లి భాస్కర్ , పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ మాజీ అధ్యక్షురాలు అపర్ణ పలువురు పా ల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ శోభాయాత్ర వేడుకలు జరుపుకోవాలి

### -అడిషనల్ ఎస్పీ రామానుజమ్



**కాగజ్ నగర్ నినాదం :** కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో వినాయక కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అడీషనల్ ఎస్పీ రామానుజం మాట్లాడాతు గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని గణనాథుని నవరాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజనం చేయుటకు శనివారం మధ్యాహ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధలతో సాగనంపుటకు భక్తులు పోలీసులకు సహకరించాలని గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనానికి పోలీసు బందోబస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు, గణేష్ మండల్ నిర్వాహకులు ప్రజలు సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తి ప్రతిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ కుమారస్వామి, ఎస్ఐ సుధాకర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలని ఎమ్మెల్సీకి వినతి



**కాగజ్ నగర్ నినాదం:** కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికలు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా కార్మికులకు జీతాలు 3 నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయ్ అని తమ జీవనం కష్టతరం అవుతున్నాయి అని వాపోయారు.గతం లో పెండింగ్ లో ఉన్న తమ జీతాలను మీ వల్లే వచ్చాయి అని ఈసారి కూడా జీతాలు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ కి మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చెయ్యగా ఎమ్మెల్సీ దండే విఠల్ సానుకూలంగా స్పందించి త్వరలోనే జీతాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు

## గాయపడిన కార్మికునికి నష్టపరిహారం చెల్లించాలి




**కాగజ్ నగర్ నినాదం :** గాయపడిన పేపర్ మిల్ కార్మి కునికి నష్ట పరిహారం చెల్లిం చాలి కుటుంబంలో ఒకరికి పేపర్ మిల్లులో ఉద్యోగం కల్పించాలని సిర్పూర్ బి ఆర్ ఎస్ కో ఆర్డినేటర్ ఏం ఎ సలీమ్ డిమాండ్ చేశారు పేపర్ మిల్లులో ప్రమాదాలు జరిగిన కుటుంబ సభ్యులకు సమాచారం లే ఇవ్వకుండా తరచుగా మిల్లులో ప్రమాదాల జరుగుతున్న బయటకి రానీయకుండా పేపర్ మిల్ యాజమాన్యం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని కార్మికులు విధులు నిర్వహి స్తున్న వారికి సేఫ్టీ కల్పించడంలో పేపర్ మిల్ యాజమాన్యం విఫలమైందన్నారు గాయపడిన భాస్కర్ కార్మికునికి జె కే పేపర్ మిల్ యాజమాన్యం 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియ చెల్లించాలని కార్మికుల పక్షాన ఏం ఎ సలీం డిమాండ్ చేశారు.

## భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ



**కాగజ్ నగర్, (నినాదం):** రాష్ట్రంలోని అన్ని కులాల సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు కాగజ్ నగర్ మున్నూరు కాపు సంఘ భవన అభివృద్ధి కోసం 25 లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాలతో పండగలు జరుపుకోవాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్5(నినాదం) :** సంస్కృతి సాంప్రదాయాలతో పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారంవినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత పట్టణం లోని హనుమాన్ పురాలో ఏర్పాటు చేసిన ఒకటవ నంబర్ వినాయక విగ్రహానికి పూజాధిక్యాలు నిర్వహించి గణేష్ శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గడచిన 30 సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ సంవత్సరం కూడా అలాగే శాంతియుత వాతావరణం లో వినాయక శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించాలని యువతకు సూచించారు. ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. నల్గొండ పట్టణంలో మతసామరస్యంతో పాటు ,అన్ని మతాలను గౌరవిస్తూనే అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని మొదలుపెట్టామని, లతీఫ్ సాహెబ్ దర్గా గుట్ట ,బ్రహ్మంగారి గుట్టలకు 150 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్లు నిర్మిస్తున్నామని, 30% పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వం ఈ సంవత్సరం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అన్ని శాఖల సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్ శోభాయాత్ర తో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని ఆమె కోరారు. సంకల్ప దీక్షతో అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ శోభయాత్ర, నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 2000 వేల మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు .నల్గొండ పట్టణంలో వెయ్యి మంది పోలీసులను నియమించామని ,టీఎస్ ఎస్పి స్పెషల్ పోలీస్ బెటాలియన్ కూడా జిల్లాకు వచ్చిందని దీనికి తొడు క్రైమ్ టీములను ఏర్పాటు చేశామని ,భద్రతపరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, హైదరాబాద్ తర్వాత నల్గొండ జిల్లాలోనే పెద్ద ఎత్తున వినాయక శోభాయాత్ర నిర్వహిస్తారని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించేందుకు గణేష్ ఉత్సవ కమిటీలు, అన్ని మతాలవారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోనల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్నాటి యాదగిరి, వక్త వెంకట్ నివాస్ ,చింతల సాంబమూర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ ,మాజీ జెడ్పిటిసి, లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు.



**వార్త కథనానికి స్పందన**






# స్పందించిన అధికారులు

## మిషన్ భగీరథ మంచినీళ్లలో ఫ్లోరైడ్..

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్5 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 15. 16. 17. వార్డులలో మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ వస్తుందని నినాదం దినపత్రికలో ప్రచురించిన వార్త కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ మంచినీటి శాంపిల్స్ సేకరించారు. ఆ నీటి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించామని ల్యాబ్ రిపోర్టు అనంతరం మిషన్ భగీరథ కార్యాలయానికి ఆ రిపోర్టు పంపుతామని నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ బి నాగిరెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ మంచినీటి పైపులు లీకేజీ ట్యాంకులో ఎక్కడైనా బోర్ వాటర్ కలుస్తుందా అన్న అంశాలన్నిటిని సరి చేసుకుని మిషన్ భగీరథ మంచినీటిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ నీరు ఎక్కడ కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ సిబ్బంది కొరత ఉన్నదని 25 మంది కొత్త సిబ్బందిని తీసుకుంటున్నట్లు తెలిపారు.

# జర్నలిస్టుల భవనం నిర్మాణానికి పూర్తి సహకారం

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్5 (నినాదం) :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరం శివారులో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అన్ని వసతులతో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా భవనం నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు)వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో మార్కెట్ విలువ ప్రకారం సర్వేనెంబర్ 92/1లో 0.10 గుంటల భూమిని యూనియన్ భవనం కోసం కేటాయించగా మార్కెట్ విలువ డబ్బు రూ.లక్ష ట్రెజరీలో జమ చేయడం జరిగిందన్నారు. స్థలాన్ని ప్రభుత్వం యూనియన్ కు స్వాధీనం కూడా చేసిందని, సంబంధిత పత్రాలను జర్నలిస్టులు ఆయనకు సమర్పించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ భవనం నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని, అందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి సహకారం కూడా తీసుకుంటామని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులను మంజూరు చేయిస్తామన్నారు. భవన నిర్మాణం కోసం అవసరమైన డిజైన్ ను జర్నలిస్టులు రూపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులు యూనియన్ పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రాజు, యూనియన్ సీనియర్ నాయకులు ఉషన్న, మల్యాల బాలస్వామి, ప్రశాంత్, జిల్లా కోశాధికారి మన్యం, ఉపాధ్యక్షులు కమాల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నరసింహారాజు, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, రవికాంత్, వేముల తిరుపతయ్య, యాకూబ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, సిలుమర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# మహాశక్తి ఆలయంలో గణనాధునికి కేంద్ర మంత్రి సంజయ్ ప్రత్యేక పూజలు

**ట్రాక్టర్ నడిపిన కేంద్ర మంత్రి సంజయ్**

**సాయంత్రం టవర్ సర్కిల్ వద్దకు రానున్న కేంద్ర మంత్రి**

**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ట్రాక్టర్ నడిపారు. కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బండి సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి సంజయ్ స్వయంగా గణేశ్ విగ్రహాన్ని ట్రాక్టర్ లో ప్రతిష్టించారు. బండి సంజయ్ ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం డ్రైవింగ్ చేశారు. మరోవైపు కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగా సాయంత్రం బండి సంజయ్ టవర్ సర్కిల్ వద్దకు రానున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

## నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం కోసం దాదాపు 867 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్సీసీ క్యాడెట్‌లు, వాలంటీర్లను విధుల్లో నియమించినట్లు ఆయన చెప్పారు.ఈ బందోబస్తులో ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది ఇన్‌స్పెక్టర్లు, 40 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, 100 మంది హెూంగార్డులు, 150 మంది ఎన్సీసీ క్యాడెట్‌లు, 200 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు.పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అస్త్ర కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులకు నిర్వహించిన బ్రీఫింగ్‌లో పలు సూచనలు చేశారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నగరంలోని సున్నితమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రతతో పాటు, రూఫ్‌టాప్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు. నిఘా కోసం ఇప్పటికే మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750 కెమెరాలతో పాటు, పోలీస్ శాఖ అదనంగా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాల దృశ్యాలను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్, మొబైల్ బైకలతో సిద్ధంగా ఉంది. వైద్య అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా మార్గమధ్యంలో అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు.అన్ని శాఖల అధికారులు విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మున్సిపల్ సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. అదనపు క్రేన్ డ్రైవర్లు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులను కూడా అవసరమైన చోట అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకాంక్షించారు.

NINADAM CINEMA

# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు




## తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.

# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్




ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ-, ఎన్ఐటీ- అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.

# కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు




కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటులతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

## అనుష్క నటించి మెప్పించిన ఘాటి


**సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్ల మూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్త యిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి.**




వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు- తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపి స్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకం తకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది.తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతని పైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామ ర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు.

# డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు- సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం,




ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు- చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహ, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787